మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 209 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 30-10-2026 పేజీలు 15 వేల 5/-

నాది భరోసా!

ప్రతి రూపాయి పెట్టుబడికీ భద్రత నా బాధ్యత

మీ పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటాను

వ్యాపార వృద్ధి, లాభాల అంచనాలను రెట్టింపు చేసుకోవడానికి పెట్టుబడినీ రెట్టింపు చేయండి

తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి

విధానపరమైన మార్పులు సహా పెట్టుబడిదారులకు కావాల్సినవన్నీ అందిస్తాం

మీరూ మేము కలిస్తే చరిత్ర సృష్టించగలం

అభివృద్ధిలో కేంద్రం మాకు సహకరిస్తోంది

'ఇన్వెస్ట్ తెలంగాణ' సన్నాహక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్టోబరు 29 మీడియా టుడే

"తెలంగాణలో పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడికీ పూర్తి భద్రత కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది. రాష్ట్రంలో పెట్టే ప్రతి పెట్టుబడికీ నాది భరోసా" అని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మీ పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఫ్యూచర్‌సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' సన్నాహక కార్యక్రమాన్ని గురువారం ఢిల్లీలో నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "మీ ఎదుట సుదీర్ఘ ప్రసంగం చేయడానికి నేను రాలేదు.

మీ అభిప్రాయాలు తెలుసుకోవడానికి వచ్చాను. వ్యాపార, వాణిజ్య రంగంలో పారిశ్రామికవేత్తలకు మాకంటే ఎక్కువ అనుభవం ఉంది. వారి నుంచి నేర్చుకుని, సూచనలను అర్థం చేసుకుని అమలు చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలో ఎంత పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్నారో తుది నిర్ణయం తీసుకోండి. వ్యాపార వృద్ధి, లాభాల అంచనాలను రెట్టింపు చేసుకోవడానికి మీ పెట్టుబడులను కూడా రెట్టింపు చేయండి" అని వ్యాఖ్యానించారు. పారిశ్రామికవేత్తలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం నుంచి ఏం కావాలో చెప్పాలని, విధానపరమైన మార్పుల నుంచి అవసరమైన సహకారం వరకు అన్నింటినీ అందించేందుకు వ్యక్తిగతంగా తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు విజయాలు సాధించే మార్గంలో ఉన్న అడ్డంకులను తొలగించడమే తన బాధ్యతని తెలిపారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలతో హైదరాబాద్ పోటీ పడడం లేదని, న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతోనే పోటీ పడుతోందని చెప్పారు. ప్రపంచస్థాయి ఆలోచనలు, మెరుగైన విధానపరమైన సూచనలను పారిశ్రామికవేత్తలు అందించాలని కోరారు. వారి సూచనలను ప్రభుత్వ విధానాల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. "ప్రగతి పథంలో తెలంగాణ ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో ప్రపంచ పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలి. అంతా కలిసి ముందుకు సాగితే చరిత్ర సృష్టించగలం" అని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై పెట్టుబడిదారులకు సందేహాలు ఉండొచ్చని, అయితే, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరుకావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించగా, వాటిలో హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణెకు మూడు కారిడార్లు రాష్ట్రానికి కేటాయించారని, వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు కూడా కేంద్రం సహకరిస్తోందని వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, నేవీ లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్‌తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం నుంచి సహకారం అందుతోందని సీఎం తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజాసేవ విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి విషయంలో ప్రభుత్వ అతి జోక్యానికి బదులు సమర్థ పాలన అవసరమని అభిప్రాయపడ్డారు.



కరువు సమయంలో గోబెల్స్ సమ్మిట్లెందుకు!?

మూసీ సుందరీకరణ పేరిట లక్షన్నర కోట్ల దోపిడీకి స్కెచ్: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 29 :మీడియా టుడే



"రాష్ట్రం కరువు, కరెంట్ కోతలతో తల్లడిల్లుతుంటే గ్లోబల్ సమ్మిట్ పేరుతో సీఎం గోబెల్స్ సమ్మిట్ నిర్వహణకు సిద్ధమవుతున్నారు. గ్లోబల్ సమ్మిట్ పేరుతో వేల కోట్ల రూపాయలను తమ ప్రచారం కోసం వృథా చేస్తున్నారు. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌తో ఒక్క పెట్టుబడి, ఒక్క ఉద్యోగం రాలేదు. అందుకే అది 'గోబెల్స్ సమ్మిట్'" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒకవైపు, పొదుపు మంత్రం పాటించాలని చెబుతూ, వందల కోట్లు ప్రచారం, ఫ్లెక్సీలు, ప్రకటనలకు దుబారా చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కరెంటు, నీళ్లు లేవని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడిదారులకు చెబుతారా? అని ప్రశ్నించారు. మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన విదేశీ పర్యటనలు, ప్రకటించిన ఎంఓయూలు, వచ్చిన పెట్టుబడులు, కొత్తగా ఇచ్చిన ఉద్యోగాలెన్నో వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగు నీరు లేక, కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతుంటే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కమీషన్ల కోసం మూసీ సుందరీకరణ పేరిట లక్షన్నర కోట్ల దోపిడీకి స్కెచ్ వేశారని ఆరోపించారు. ఆ ప్రాజెక్టును వెంటనే నిలిపేసి లక్షన్నర కోట్లను కరువు నివారణ చర్యలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. అసలు ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు ఎలాంటి డీపీఆర్ లేదని, దమ్ముంటే.. దాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని సవాల్ విసిరారు.

చంద్రబాబు తీరును అభినందిస్తున్నా

తెలంగాణ కన్నా తక్కువ వర్షపాతం ఉన్నా.. ఏపీలో కరువు లేదని, అక్కడి సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో నీళ్లు ఎత్తిపోసుకున్నారని, అందుకే కరువు, క్రాప్ హాలిడేలు లేవని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో చంద్రబాబు తీరును అభినందిస్తున్నానని చెప్పారు. తెలంగాణలో లోటు వర్షపాతం 17-20 శాతం మాత్రమే ఉందని, అయినా, సీఎం రేవంత్ వల్లే కరువు వచ్చిందని ఆరోపించారు. రైతులకు సాగు నీటికి, ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతుండగా, పరిశ్రమలకూ విద్యుత్ కోతలు విధించే పరిస్థితి రావడం ప్రభుత్వ పాలన వైఫల్యమని విమర్శించారు. పవర్ హాలిడే ప్రకటించడంతో పారిశ్రామిక రం గానికి తీవ్రనష్టం జరుగుతోందని, ఇండస్ట్రీలు మూతపడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పథకాలకు, అన్ని రంగాలకు హాలిడే ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికే ప్రజలు హాలిడే ఇస్తే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు.

క్షమాపణలు చెప్పేవారు ఇంకా ఉన్నారు

నిజం నిలకడ మీద తేలుతుందని పెద్దలు ఎప్పుడో చెప్పారని, కొండా సురేఖ మాదిరిగా తనకు క్షమాపణలు చెప్పేవారు ఇంకా చాలామంది ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై తన లీగల్ టీమ్‌తో చర్చిస్తానన్నారు.

నేడు పీఎం కిసాన్ నిధులు

విడుదల చేయనున్న మోదీ

9.34 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,690 కోట్లు జమ



న్యూఢిల్లీ, అక్టోబరు 29: మీడియా టుడే

పీఎం-కిసాన్ పథకం కింద దేశంలోని 9.34 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి శుక్రవారం ప్రధాని మోదీ నిధులను జమ చేయనున్నారు. 24వ విడత కింద రూ.18,690 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ కానున్నాయి. గుజరాత్‌లోని బనస్కాంతలో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ నిధులను బదిలీ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసన్ నుంచి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్-ఐఏఐఎఫ్) కింద నెలకొల్పిన 521 యూనిట్లను ఈ సందర్భంగా ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు.

కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నా!

నాటి రాజకీయ పరిస్థితుల వల్లే మాట్లాడా

ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదు

ఆ మాటల్ని ఉపసంహరించుకుంటున్నా

'ఎక్స్'లో మాజీ మంత్రి కొండా సురేఖ పోస్ట్



వరంగల్, అక్టోబరు 29 మీడియా టుడే

మాజీ మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలో అలా మాట్లాడానే తప్ప ఉద్దేశపూర్వకంగా కాదని తెలిపారు. నాడు తాను అలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందన్నారు. కేటీఆర్, వారి కుటుంబం సభ్యులను బాధపెట్టాలని గానీ, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలానే దురుద్దేశం గానీ తనకు లేవని తెలిపారు. తన వ్యాఖ్యలు కేటీఆర్‌ను, వారి కుటుంబాన్ని నొప్పించి ఉంటే అందుకు చింతిస్తూ, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు సురేఖ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సినీ నటులు నాగచైతన్య, సమంతల విడాకులకు కేటీఆర్ బాధ్యుడంటూ 2024అక్టోబరు 2న ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. దీనిపై నాగార్జున కోర్టులో కేసు వేయగా.. సురేఖ తనవ్యాఖ్యలనుఉపసంహరించుకోవడంతోపాటు విచారం వ్యక్తం చేశారు. దీంతో నాగార్జున కేసు వెనక్కి తీసుకున్నారు. ఇదే అంశంపై మాజీ మంత్రి కేటీఆర్ కూడా కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కేసు నడుస్తున్న క్రమంలో సురేఖ వెనక్కి తగ్గడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కేసుల నుంచి ఉపశమనం కోసమే సురేఖ వెనక్కి తగ్గారని, గులాబీ గూటికి చేరేందుకు లైన్‌క్లియర్ చేసుకుంటున్నారనే చర్చ కూడా జరుగుతోంది.

హింసాత్మక నిరసనల్లో పాల్గొంటే ప్రభుత్వోద్యోగాలకు అనర్హులు

యూపీ ప్రభుత్వం కొత్త నిబంధనలు

లఖ్‌నవూ, అక్టోబరు 29: ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న నిరుద్యోగ యువకులు అత్యంత జాగ్రత్తగా మసలుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది! ఉద్యోగ నియామకాలకు సంబంధించి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వ్యక్తిగత ప్రవర్తన (క్యారెక్టర్ వెరిఫికేషన్) నిబంధనలను అత్యంత కఠినతరం చేస్తూ కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర పాలనలో మార్పు కోసం చోటుచేసుకునే ఆందోళనలు, నిరసనల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడితే సదరు యువతీయువకులకు సర్కారు కొలువు తలుపులు శాశ్వతంగా మూసుకుపోతాయని హెచ్చరించింది.

తారాలోకంతో కరువుపై చైతన్యం!

ఎల్‌నినో ప్రభావంపై సినీనటులతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యాచరణ

మరోవైపు కళాజాతాలతో పల్లెల్లో ప్రదర్శనలు

హైదరాబాద్, అక్టోబరు 29మీడియా టుడే

ఎల్‌నినో రక్కసి తెచ్చిన కరువు పరిస్థితులు.. నీటికి, విద్యుత్‌కు కటకట.. దేనికైనా పొదుపు మంత్రమే పరిష్కారం.. ప్రభుత్వం, ప్రకటనలు చేసినా, నేతలు పిలుపు ఇచ్చినా చూపే ప్రభావం ఓ మోస్తరు మాత్రమే.. అదే జనంలో ఆకర్షణ ఉండే సినీతారలతో చెప్పిస్తే.. వారితో సందేశాలతో ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి.. చైతన్యం కలిగించగలిగే అవకాశం ఉంటుంది. రాష్ట్ర సర్కారు ఇప్పుడా దిశగానే అడుగులు వేస్తోంది. ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు టాలీవుడ్‌ను రంగంలోకి తెస్తోంది. నీరు, విద్యుత్ పొదుపు, భూగర్భ జలాల సంరక్షణ, వనరుల సమర్థ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా.. సినీహీరోలు, హీరోయిన్‌లు, ప్రముఖులతో సందేశాలను రూపొందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ సందేశాలను సినిమాహాళ్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటి సోషల్‌మీడియా వేదికల ద్వారా ప్రచారం చేయనుంది. ఇప్పటికే నటుడు నాగార్జున ఒక అంశంపై తన సందేశాన్ని ఇచ్చారు. ప్రస్తుతం అది ఎడిటింగ్ దశలో ఉందని, త్వరలోనే విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇక నటుడు విజయ్ దేవరకొండ తన సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమం సందర్భంగా కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎలా వ్యవహరించాలన్న దానిపై సందేశం ఇచ్చారు. మరికొందరు సినీహీరోలు, హీరోయిన్లతోనూ సందేశాలు ఇప్పించేలా టాలీవుడ్‌కు చెందిన ఒక ప్రముఖ డైరెక్టర్ బాధ్యతను తీసుకున్నారు. ఆ సందేశాలకు స్క్రిప్ట్, ఏయే వి?భాగాల్లో సందేశాలు కావాలనే వివరాలను ఆ డైరెక్టర్‌కు చలనచిత్ర అభివృద్ధి మండలి అందించినట్టు తెలిసింది. కొందరు నటీనటులతో సంప్రదింపులు జరుగుతున్నాయని, త్వరలోనే సందేశాలు విడుదలవుతాయని అధికారులు చెబుతున్నారు. మరోవైపు సాంస్కృతిక సారథి నేతృత్వంలోనూ పల్లెల్లో కళాజాతాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎల్‌నినో పరిస్థితి, వర్షాభావం, పంట నష్టాలు, కరెంటు ఆదా, నీటి పొదుపు, పంటల మార్పిడి అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ఇటీవల నిర్వహించిన సమీక్షల్లో అధికారులకు సీఎం రేవంత్ ప్రత్యేకంగా సూచనలు చేసిన విషయం తెలిసిందే.



అర్నబ్ నష్టం 4563 కోట్లు

- కేంద్రానికి రాష్ట్రం ప్రాథమిక నివేదిక - అమిత్ షాకు ఫోన్‌లో వివరించాను

- ఆయన వెంటనే స్పందించారు - నేడు రాష్ట్రానికి కేంద్ర బృందం రాక

- తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే - ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్తు కేబుల్స్

- క్యాబినెట్ భేటీలో వెల్లడించిన సీఎం

అమరావతి, అక్టోబరు 29: మీడియా టుడే

అర్నబ్ తుఫాన్ కారణంగా రూ.4563 కోట్ల మేర నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశామని సీఎం చంద్రబాబు అన్నారు. కేంద్రానికి ఈ మేరకు నివేదిక పంపామని క్యాబినెట్ భేటీలో మంత్రులకు తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో అర్నబ్ తుఫాన్ ప్రభావం, సహాయక చర్యలు, బాధితులకు ప్రభుత్వ సాయంపై చర్చ జరిగింది. ఉండవల్లి క్యాంప్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో జరిగిన భేటీలో మంత్రులు వర్చువల్‌గా పాల్గొన్నారు. సంబంధిత అధికారులు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అజెండాను ఆమోదించిన తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో మాట్లాడారు. అర్నబ్ వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు శుక్రవారం ఐదుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రాష్ట్రానికి వస్తుందని తెలిపారు. వీరు తుఫాన్ నష్టాన్ని పరిశీలించి పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి ఇస్తారని వెల్లడించారు. తుఫాన్ వల్ల కలిగిన నష్టాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఫోన్‌లో వివరించానని చెప్పారు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్రానికి కేంద్ర బృందాన్ని పంపుతున్నారని సీఎం తెలిపారు. తుఫాన్ కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేశామని అన్నారు. రాష్ట్రానికి వారసత్వంగా రెండు సమస్యలు వచ్చాయని అన్నారు. ఒకటి రాయలసీమలో ఫ్యాక్షనిజం కాగా, రెండోది కోస్తా జిల్లాల్లో తుఫాన్ ముప్పు అని పేర్కొన్నారు. ఫ్యాక్షనిజాన్ని తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా అణచివేసిందని అన్నారు. కోస్తాలో తుఫాన్లను ఆపలేకపోయినప్పటికి వాటి వల్ల జరిగే ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తుఫాన్ కారణంగా సముద్రపు అలలు ఎగసిపడడం, ప్రచండ గాలుల వీయడంతో తీరంలో లంగర్ వేసి ఉన్న బోటులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మంత్రి అచ్చెన్నాయుడు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కేంద్రం ఇచ్చే నిధులతోపాటు రాష్ట్రం నుంచి కూడా దెబ్బతిన్న పడవలకు కొంత సాయం చేద్దామని సీఎం అన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే కోస్తా జిల్లాల్లోని పట్టణాలు, నగరాల్లో భూగర్భ విద్యుత్తు కేబుల్స్ వేసే ఆలోచన ఉందని, దీన్ని దశలవారీగా కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం తెలిపారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ



మీడియా టుడే ఖమ్మం (అర్బన్) ఖమ్మం:
గురువారం రంగనాథపాలెం మండలంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ, రంగనాథపాలెం మండలంలోని డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు జాబితాలో తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని కోరారు. అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై సమాచారం అందించి, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై కాంగ్రెస్ ప్రత్యేక సమన్వయ సమావేశం

అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరును నమోదు చేయించాలి: కాంగ్రెస్ నేతల పిలుపు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 29

న్యూస్ :రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కో-ఆర్డినేటర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ.. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరును గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవ ర్గంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, పార్టీ నాయ కులు, కార్యకర్తలు సమన్వయంతో



పనిచేయాలని సూచించారు.ప్రతి 25 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఒకరు లేదా ఇద్దరు ఇన్‌చార్జిలను నియమించి, ఓటరు నమోదు నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించేలా కార్యాచరణ రూపొం దిం చాలని నాయకులు పేర్కొన్నారు. సమష్టి కృషి, పటిష్టమైన సమన్వయంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.

బాచుపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి 50 మంది చేరిక

సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన దొడ్డ పావని కీర్తి కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 29

న్యూస్: మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ముందుకు వస్తున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన దొడ్డ పావని కీర్తి కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు ఎర్ర మానస శ్రీనివాస్, ఎర్ర ప్రమీల ప్రభుతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు సబితా ఇంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థుల విజయాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని అన్నారు.



రైతుల సంక్షేమాన్ని విస్మరించొద్దు

కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచిందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, వ్యవసాయ రంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనుల బిల్లులపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యేలు

రాష్ట్రంలో అభివృద్ధి పనులకు నిధుల విడుదల, పూర్తయిన పనుల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని ఆమె ఆరోపించారు. జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తన నియోజకవర్గంలో సుమారు రూ. 40 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలే బిల్లుల చెల్లింపుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి

తెలంగాణ అభివృద్ధి, రైతులు, పేదల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, నేదునూరు సర్పంచ్ కాసుల రామకృష్ణ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి, కొత్తూరు సర్పంచ్ కృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, బాచుపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సురేష్, ఉపసర్పంచ్ కుమ్మరి నరేష్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

మాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూ, బెల్టులు, ఆట వస్తువుల పంపిణీ

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు.. సర్పంచ్ వెన్న స్వర్ణలత

అల్పాహార కార్యక్రమంతో పెరిగిన విద్యార్థుల హాజరు శాతం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న షూ, బెల్టులను గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు పాఠశాలకు ఆట వస్తువులను సైతం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార కార్యక్రమంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటం సంతోషకరమన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడ తాయని, ఆట వస్తువులను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్న రాజు,



పాలకవర్గ సభ్యులు సొల్లు రజినీకాంత్, గుండాల ప్రశాంత్, బత్తుల వీరస్వామి, వెన్న శారద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్, ఉపాధ్యాయురాలు సరస్వతీ దేవి, ఇన్‌స్పెక్టర్ టీచర్ వెన్న ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్ సరోజన, ఆయాలు అనూష, అశ్విని, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

58వ డివిజన్‌లో బీజేపీ మోర్చా కమిటీల నియామకం



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 29

న్యూస్: జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని 58వ ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మోర్చా కమిటీల అధ్యక్షులను ప్రకటించి, నియామక పత్రాలను అందజేశారు.రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ నేత అందెల శ్రీరాములు యాదవ్ సూచనల మేరకు డివిజన్ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శులు ధ్యాసని తిరుపతిరెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు చేపట్టారు.నూతనంగా నియమితులైన మోర్చా అధ్యక్షులు, కన్వీనర్ వివరాలు:బీజేవైఎం అధ్యక్షుడు: మన్యం రవీందర్ రెడ్డిఓబీసీ మోర్చా అధ్యక్షుడు: పోలోజు రవీంద్ర చారిమహిళా మోర్చా అధ్యక్షురాలు: ఉమాదేవికిసాన్ మోర్చా అధ్యక్షుడు: క్కి కృష్ణారెడ్డిఎస్టీ మోర్చా అధ్యక్షుడు: వి. బాలు నాయక్ఎస్సీ మోర్చా అధ్యక్షుడు: బొల్లు శ్రీనివాస్ దాస్‌మజ్దూర్ మోర్చా అధ్యక్షుడు: తలకంటి శ్రీనివాస్ రెడ్డిసోషల్ మీడియా కన్వీనర్: కొండ్రు దేవాఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు కీసర హరినాథ్ రెడ్డి, మురళి చారి, రఘు, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, 58వ డివిజన్‌లో బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నూతనంగా నియమితులైన మోర్చా అధ్యక్షులకు సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

నవంబర్ 6 చివరి తేదీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు.ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగులు, పట్టభద్రులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఓటర్ నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీ చివరి గడువు ఉన్నందున, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.గతంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో సుమారు 28,500 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 20 వేల మంది ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకున్నట్లు సమాచారం ఉందని రవీందర్ రావు తెలిపారు.అయితే గతంలో ఉన్న ఓటర్లతో పాటు కొత్తగా అర్హత పొందిన పట్టభద్రులను కలుపుకుంటే ఖమ్మం నియోజకవర్గంలో 50 వేలకుపైగా గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, సహచరులకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. ఓటు హక్కు మన ప్రజాస్వామ్య హక్కు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తన ఓటును నమోదు చేసుకోవాలి. నవంబర్ 6వ తేదీ చివరి గడువు కాబట్టి చివరి రోజు వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి" అని తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, మాజీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ



డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఊట్కూరి రవికాంత్, గౌరినాద్,వీరేష్ గౌడ్,తాళ్ళూరి సంతోష్,కోడి వీరబాబు ,పోలెపొంగు వెంకట్,గుంటి రాజు, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుట్టల గడ్డ తాండలో హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవానికి పట్నం మహేందర్ రెడ్డికి ఆహ్వానం

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 29 న్యూస్



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సార్ల రావులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టల గడ్డ తాండలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభ ఆవిష్కరణ కార్యక్రమాలకు హాజరుకావాలని శాసనమండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డిని మాజీ జెడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, సర్పంచ్ వీసావత్ శ్రీనివాస్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.శ్రీ హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవంబర్ 5న జరిగే ప్రధాన కార్యక్రమాలకు పట్నం మహేందర్ రెడ్డి హాజరుకావాలని వారు కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించారు.దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పట్నం మహేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, రాణా ప్రతాప్ రెడ్డి, బాలు నాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన కాంగ్రెస్ నాయకుడు కుళ్ల జంపయ్య

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 29



న్యూస్ ఆదిభట్ల సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం తుర్కయంజాల్‌లోని రుక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. సెక్టార్ ఎస్సై వెంకటేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ జన్నారం అధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కుళ్ల జంపయ్య రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

సీసీ రోడ్ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

సూర్యాపేట, అక్టోబర్ 29. మీడియా టుడే:



పట్టణంలోని 35వ వార్డులో కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు డ్రైనేజీ లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ, ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

మందుబాబులకు అడ్డాగా మారిన సైదాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం

కార్యాలయ ఆవరణలో మద్యం సీసాలు.

పట్టించుకోని అధికారుల తీరుపై గ్రామస్థుల ఆగ్రహం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
అక్టోబర్ 29




సైదాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం మద్యం సేవించే వారికి అడ్డాగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే వైన్స్ షాప్ ఉండటంతో కొందరు మందుబాబులు అక్కడ మద్యం కొనుగోలు చేసి, సాయంత్రం వేళల్లో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలోకి వచ్చి మద్యం సేవిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధి పనుల నిర్వహణకు కేంద్రంగా ఉండాల్సిన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మద్యం సీసాలు కనిపించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న ఈ వ్యవహారాన్ని అరికట్టడంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయ పరిసరాలనే సక్రమంగా నిర్వహించలేకపోతే గ్రామంలోని ఇతర సమస్యలను ఎలా పరిష్కరిస్తారంటూ సర్పంచిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సర్పంచి, సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మద్యం సేవించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, కార్యాలయ పరిసరాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సైదాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

పిల్లర్లకే పరిమితమైన మహిళా భవనం

నిధుల వినియోగంపై విచారణ జరపాలి!

కలెక్టర్, డీపీఓ స్పందించాలి.. టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ మరియ (సురేఖ) డిమాండ్.

వర్ధన్నపేట అక్టోబర్ 29
మీడియా టుడే



వరంగల్ జిల్లా,వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ నగర్ దళితవాడలో మహిళల కోసం నిర్మించాల్సిన భవనం పిల్లర్ల దశలోనే నిలిచిపోవడంపై సమగ్ర విచారణ జరిపించాలని టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ మరియ (సురేఖ) డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నిధుల కేటాయింపు, ఖర్చులు, నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. మహిళలకు ఉపయోగపడాల్సిన భవనం అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని అన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని, నిర్మాణం నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించి, నిధుల వినియోగం, పనుల నాణ్యతపై విచారణ జరపాలని కోరారు. బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు అధికారికంగా ఫిర్యాదు చేస్తామని చాడ మరియ (సురేఖ) హెచ్చరించారు.

చతుర్థి పూజలు అందుకున్న గణనాథుడు

- సంకటాలు తొలిగించే అంగారక చతుర్థి

మంథని, అక్టోబర్ 29 (మీడియా టుడే):



ఆశ్వయుజ మాసంలో శుక్లపక్షం గురువారం సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని గణనాథుని భక్తులు దర్శించుకున్నారు. చతుర్థి దీక్ష తీసుకునేవారికి శ్రీ గణనాథుని కరుణ కటాక్షంతో సంకటాలు తొలిగిపోతాయని ప్రగాఢ విశ్వాసం. అంగారక సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయి. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 8.40 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితం సుఖప్రదంగా కొనసాగుతుంది.సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయి.

పర్వతగిరిలో కాంగ్రెస్‌కు షాక్

బీఆర్ఎస్‌లో చేరిన అసంతృప్త నాయకులు

పర్వతగిరి, అక్టోబర్ 29, మీడియా టుడే



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.
పార్టీలో చేరిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ జూలపెల్లి గంగాధర్ రావు, సింగారపు రమేష్, జూలపెల్లి సురేందర్ రావు, సోమేశ్వర్ రావు, కాంటెమ్ సుధాకర్, షేక్ సుల్తాన, గొల్లపల్లి కనకయ్య, జిల్లా శ్రీనివాస్, ఎండీ గౌస్ పాషా, చింతకుంట్ల రంజిత్, చిరుకొండ వీరస్వామి, ముదిదేన దేవేందర్, కొలుగూరి సంతోష్ రావు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, బొట్ల అనిల్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి, అరూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకంతో ప్రజలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు సముచిత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరువు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా

విద్యార్థుల ఫీజులు ప్రభుత్వమే భరించాలి.

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలముల ప్రేమ్ కుమార్ (సింగ్ గురుదేవ్):

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 29):



కరువు ప్రభావం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులందరి ఫీజులను ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలని లేదా ప్రభుత్వమే పూర్తిగా భరించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలముల ప్రేమ్ కుమార్ (సింగ్ గురుదేవ్) డిమాండ్ చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు వ్యవసాయం, కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. రోజువారీ కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో, తమ పిల్లల చదువుల కోసం వేలాది రూపాయల ఫీజులు చెల్లించడం తల్లిదండ్రులకు భారంగా మారిందని పేర్కొన్నారు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఆర్థిక సమస్యల కారణంగా చదువును కొనసాగించలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదని అన్నారు. ఫీజులు చెల్లించలేక ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరమయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ఎటువంటి జాప్యం లేకుండా విడుదల చేయడంతో పాటు, పేద కుటుంబాలపై ఫీజుల భారం పడకుండా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కరువు, ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యార్థుల చదువును కాపాడేందుకు నాగర్‌కర్నూల్ జిల్లాకు ప్రత్యేక విద్యా సహాయ ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ సమస్యపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులందరి ఫీజుల మాఫీ లేదా పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ తరఫున డిమాండ్ చేస్తున్నామని బలముల ప్రేమ్ కుమార్ (సింగ్ గురుదేవ్) స్పష్టం చేశారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఇల్లంద గ్రామానికి చెందిన భారతమ్మ వైద్యం కోసం రూ.5 లక్షల ఎల్ఓసీ మంజూరు.



వర్ధన్నపేట అక్టోబర్ 29: మీడియా టుడే

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్యం అందించేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పాలకుర్తి భారతమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం ఇల్లంద గ్రామంలో భారతమ్మ కోడలు పాలకుర్తి దివ్యకు పోశాల వెంకన్న గౌడ్, నరుకుడు వెంకటయ్య ఎల్ఓసీ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పేదలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాధితులకు అత్యవసర వైద్య సహాయం అందించడంలో జాప్యం జరిగేదని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాత్రం బాధితుల సమస్యలను తెలుసుకున్న వెంటనే స్పందిస్తూ, పార్టీలు, వర్గాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు సకాలంలో ఆర్థిక సహాయం అందడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాగరాజు చొరవతో గతంలోనూ రూ.10 లక్షల ఎల్ఓసీ అందడంతో ఓ బాధితుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని గుర్తుచేశారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.'కేఆర్ అంటే కమిట్‌మెంట్.. కమిట్‌మెంట్ అంటే కేఆర్' అంటూ ఎమ్మెల్యే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, రాజరాజేశ్వర దేవస్థానం చైర్మన్ మైదాం బుచ్చిమల్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు దుప్పెల్లి ఏలీయా, బాషబోయిన ప్రవీణ్, బూరుగు రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పాలెం పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన

టొబాకో ఫ్రీ యూత్ ప్రతిజ్ఞ-పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 29):
నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం, పాలెం గ్రామంలోని తోటపల్లి సుబ్రహ్మణ్యం మెమోరియల్ ఉన్నత పాఠశాలలో గురువారం పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యాధికారి సూచించారు. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వేసే కీలకమైన దశ అని, ఈ సమయంలో చదువుతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.మానసిక ఆరోగ్యం అనేది కేవలం మానసిక సమస్యలు లేకపోవడం మాత్రమే కాదని, భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోవడం, ఇతరులతో మంచి సంబంధాలు కలిగి ఉండటం, సమస్యలను ధైర్యంగా పరిష్కరించుకోవడం కూడా మానసిక ఆరోగ్యంలో భాగమేనని వివరించారు. పరీక్షల ఒత్తిడి, చదువులో పోటీ, కుటుంబ పరిస్థితులు, స్నేహితులతో విభేదాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం వంటి అంశాలు విద్యార్థుల మనసుపై ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళనకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నమ్మకమైన పెద్దలతో తమ సమస్యలనుపం చుకోవాలని సూచించారు. తగినంత నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం, పోషకాహారం, ఆటలు, ధ్యానం, విశ్రాంతి, స్నేహపూర్వక వాతావరణం మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో దోహదపడతాయని తెలిపారు. ఎవరైనా విద్యార్థి నిరంతరం విచారం, భయం, ఆందోళన లేదా ఒంటరితనంతో బాధపడుతున్నట్లు గమనిస్తే వారిని ఎగతాళి చేయకుండా, నిర్లక్ష్యం చేయకుండా ఆదరించి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడటం బలహీనత కాదని, సమస్యను గుర్తించి సహాయం కోరడం ధైర్యానికి నిదర్శనమని తెలియజేశారు. అనంతరం టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్‌లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో పొగాకు రహిత యువత ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, బీడీలు, ఖైనీ, గుట్కా తదితర పదార్థాల వినియోగం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుందని, వీటిలోని నికోటిన్ వ్యసనానికి దారితీస్తుందని వివరించారు. పొగాకు వినియోగం నోటి క్యాన్సర్‌తో పాటు ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులు మరియు ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందని తెలిపారు. పొగతాగడం వల్ల వెలువడే పొగ పక్కన ఉన్నవారికి కూడా హాని కలిగించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత స్నేహితుల ఒత్తిడికి, ఆకర్షణలకు లోనుకాకుండా పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఇప్పటికే అలవాటు ఉన్నవారు దానిని మానేందుకు వైద్యుల సహాయం తీసుకోవాలని సూచించారు. పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని, తమ కుటుంబాలు మరియు సమాజంలో కూడా అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించడంతో పాటు పొగాకు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల ఆలోచనలు, మానసిక దృఢత్వం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో అవసరమని నిర్వాహకులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ బాదం రాజేశ్వర్, హెల్త్ సూపర్‌వైజర్ గోవిందు సుజాత, ఆశా కార్యకర్తలు షమీం, జి. పార్వతమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీలతో ప్రజలకు తప్పని తిప్పలు!

అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌కు సైతం దారి లేని దుస్థితి

రాజుపేట నుంచి చుంచుపల్లి ఓడగూడెం మార్గంలో ప్రజల అవస్థలు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

మీడియా టుడే, మంగపేట:
ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామం నుంచి చుంచుపల్లి ఓడగూడెం వైపు వెళ్లే మార్గంలో ఇసుక లారీల రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా సాధారణ ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, కార్లు, టాటా ఏస్ వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.ఈ మార్గంలో ఇసుక లారీలు వరుసగా రాకపోకలు సాగిస్తుండటంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు దారి దొరకక వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంటోందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

అత్యవసర సమయంలో అంబులెన్స్‌కు దారి ఏది?

అన్నింటికంటే ఆందోళన కలిగించే అంశం అత్యవసర వైద్య సేవలకు ఎదురవుతున్న ఇబ్బందులు. ప్రమాదం జరిగినప్పుడు లేదా రోగులను ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు అంబులెన్స్‌కు సైతం సులభంగా దారి లభించకపోతే రోగుల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర సమయంలో నిమిషాలు కూడా ఎంతో విలువైనవని, అటువంటి సందర్భాల్లో భారీ వాహనాల రాకపోకల వల్ల ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిన్న వాహనదారుల అవస్థలు

ఈ మార్గంలో ప్రయాణించే బైకులు, కార్లు, టాటా ఏస్ వంటి చిన్న వాహనాలు ఇసుక లారీల మధ్య నుంచి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. రోజువారీ పనుల కోసం వెళ్లేవారు, వివిధ అవసరాల నిమిత్తం ప్రయాణించే ప్రజలు ఈ సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. భారీ వాహనాల రాకపోకలను



క్రమబద్ధీకరించి, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

అధికారులు స్పందించాలి

రాజుపేట నుంచి చుంచుపల్లి ఓడగూడెం మార్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఇసుక లారీల రాకపోకలను పరిశీలించి, రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా అధికారులు భావించి, ఇసుక లారీల రాకపోకలపై పర్యవేక్షణ పెంచి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని రాజుపేట పరిసర ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా టూరిజం పనులను ఆర్ అండ్ బి శాఖకు బదిలీ చేయండి

టూరిజం శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

సమావేశంలో పాల్గొన్న జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 29):
జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి,జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి,జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పర్యాటక శాఖకు చెందిన 16 అభివృద్ధి పనులను వెంటనే ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేయాలి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి సుమారు రూ.40.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొల్లాపూర్ నియోజకవర్గం పరిధితో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోచేపట్టనున్న 16 అభివృద్ధి పనులను పర్యాటక శాఖ నుంచి రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ)కు వెంటనే బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లా పర్యాటక శాఖ అధికారులతో పాటుగా సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పర్యాటక , ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులు, కొత్తగా అభివృద్ధి చేయనున్న పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ పలు చర్యలు చేపడుతోందని, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పర్యాటక అభివృద్ధి పనులు వేగవంతంగా ముందుకు సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, పర్యాటక శాఖకు చెందిన 16 పనులను ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం కల్పించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.పర్యాటక అభివృద్ధికి అవసరమైన పనుల బదిలీ తదితర అంశాలపై ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టూరిజం డిఈ లు పరుష వేది , శ్రీనివాస్ రెడ్డి , ఏ.ఈ. ఈ నాగార్జున గౌడ్ , పంచాయతీ రాజ్ డి.ఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినోప్రభావంద్రుష్ట్యాప్రత్యామ్నాయపంటలువేయాలి

ఖమ్మం రూరల్ మండల పరిధిలోనిచింతపల్లిలో రైతు అవగాహన సదస్సు - జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

నేలకొండపల్లిఅక్టోబర్29 మీడియా టుడే ప్రతినిధి
ఎల్నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు తగ్గడం, వచ్చే ఏడాది ఆగస్టు వరకు వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కూరగాయలు, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని తేమతో పండే పంటలను ఎంచుకోవాలని అన్నారు. పశువుల దాణా సమస్య తలెత్తకుండా ఉచిత పశుగ్రాస విత్తనాల కిట్లను అందిస్తున్నామని అన్నారు. వర్షభావం దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు రూ. 308 ల కూలీతో ఎక్కువ పనిదినాలు కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను, రైతులను వేధిస్తున్న కోతుల బెడదపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తగిన నివారణ చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. ప్రాంతీయంగా వలస వస్తున్న నైజీరియా కొంగలు సంరక్షణ కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేస్తామన్నారు.అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికీ మొదటి, రెండో విడతలు మంజూర య్యాయని, మూడో, నాలుగో, ఐదో విడతలు మంజూరు అవుతాయని, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎంబిసి ఎన్నికల దృష్ట్యా, అక్టోబర్ 31, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఫారమ్-18 ద్వారా వెంటనే ఓటరుగానమోదు చేసుకోవాలని తెలిపారు.ఓటరుగా నమోదు కు నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని తెలిపారు. ఓటరు లిస్టులో నమోదు చేసుకున్న, గ్రాడ్యుయేట్ ఎన్నికలకు దరఖాస్తు తప్పనిసరి అని తెలిపారు. సంబంధిత తహసీల్దార్ కార్యాలయం,బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని, ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు.




కార్యక్రమంలో రైతులడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన, ఇర్రిగేషన్ శాఖల అధికారులు రైతులకు ఎల్నినో ప్రభావం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, ఇర్రిగేషన్ డిఈ రాజేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, ఎంపీడీవో రవికుమార్, వ్యవసాయ అధికారి సురేష్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వేదికపై చిన్నారి హిమాని ప్రతిభ

చిన్నారిని అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, అక్టోబర్ 29 (మీడియా టుడే)

అంతర్జాతీయ కళా రంగంలో చిన్నారి సింగారపు హిమాని తన ప్రతిభను చాటుకుంటూ మంథని ప్రాంతానికి గుర్తింపు తీసుకొస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ సింగారపు శివరామకృష్ణ (ఎస్ఎస్ఆర్‌కే) కుమార్తె అయిన హిమాని, ఇటీవల దాదాపు 80 దేశాలు పాల్గొన్న ఆఫ్రికా అంతర్జాతీయ ఆర్ట్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అంతర్జాతీయ సర్టిఫికెట్ సాధించింది. అదేవిధంగా ఇండోనేషియాలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఆర్ట్ ఎగ్జిబిషన్‌కు హిమాని గీసిన చిత్రం ఎంపికైంది. ఈ చిత్రాన్ని ఇండోనేషియాలో రెండు వారాల పాటు ప్రదర్శించనున్నారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి కళా పోటీల్లో ప్రతిభ కనబరచడం విశేషం. హిమాని సాధించిన విజయాలపై మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు తెలిపారు. తన తండ్రి బాటలోనే అంతర్జాతీయ స్థాయిలో ఎదిగి, మంథనికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. హిమాని సాధించిన విజయాలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రోత్సాహాన్నిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



గ్రామ కంఠం కేటాయించి గ్రామస్తులకు న్యాయం చేయాలి



సూర్యాపేట / హుజుర్ నగర్, అక్టోబర్ 29. మీడియా టుడే:

హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామంలో దేవాదాయ, ప్రభుత్వ భూముల సమస్యను పరిష్కరించి, గ్రామ కంఠం సర్వే రికార్డు లను సవరించాలని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గత సంవత్సరం గ్రామస్తులంతా కలిసి మంత్రి ని కలిసి గ్రామంలోని దేవాదాయ, పట్టా, ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి ఆదేశాలతో సమగ్ర సర్వే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీవో, తహశీల్దార్ ఆధ్వర్యంలో డివిజన్ సర్వేయర్ గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించారు. 65 ఎకరాల్లో విస్తరించిన గోపాలపురం, సర్వే ప్రకారం గ్రామం సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, 18 నుంచి 21 సర్వే నంబర్ల పరిధిలో గ్రామం విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. మూడు సర్వే నంబర్లలో దేవాదాయ శాఖతో సంబంధం లేదని గుర్తింపు సర్వే వివరాల ప్రకారం 238వ సర్వే నంబర్‌లో 1 ఎకరం 17 కుంటల పోరంబోకు పట్టా భూమి, 342వ సర్వే నంబర్‌లో 6 ఎకరాల 13 కుంటల ప్రభుత్వ భూమి గ్రామ కంఠంగా నమోదై ఉండగా, 623వ సర్వే నంబర్‌లో 36 ఎకరాల 26 కుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు వెల్లడైంది. కలెక్టర్‌కు నివేదిక పంపటం జరిగింది. ఈ మూడు సర్వే నంబర్లకు సంబంధించి తహశీల్దార్, ఆర్డీవో స్పష్టమైన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు గురవయ్య గౌడ్ తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం కావాలి: గ్రామం ఎన్నో దశాబ్దాలుగా ఉన్నప్పటికీ, గ్రామ కంఠం విషయంలో రికార్డుల సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలించి, గోపాలపురం గ్రామానికి అధికారికంగా గ్రామ కంఠం కేటాయించి, సర్వే రికార్డులను సవరించి, గ్రామస్తులకు న్యాయం చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

పేద విద్యార్థులకు ఎన్ఆర్ఐ దంపతుల చేయూత

పిరంగిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

వర్ధన్నపేట, అక్టోబర్ 29: మీడియా టుడే.

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే సంకల్పంతో వర్ధన్నపేట పట్టణంలోని పిరంగిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థులకు ఎన్ఆర్ఐ దంపతులు మార్త రాజు, వేద (జిల్) తమ సొంత ఖర్చులతో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.వర్ధన్నపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ మార్త సారంగపాణి--లక్ష్మి దంపతుల కుమారుడు, కోడలు మార్త రాజు--వేద (జిల్) విద్యార్థుల చదువుకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. తమ వంతు సహాయంగా విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధ్యాయులు వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మార్త రాజు--వేద దంపతులు త్వరలోనే పాఠశాలకు నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించేందుకు ముందుకు రావడంపై పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుండా రాజు--రవళి దంపతులు,



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. రవీందర్, ఉపాధ్యాయులు బ్యాల బ్యాట్రీస్, డి. రాజకుమారి, ఎం. అనిత, ఎండీ రహీం, టి. శ్రీనివాస్, జి. సురేష్, జి. సుమన్, మున్సిపల్ కౌన్సిలర్ తిరుపతి సురేష్, నాయకులు కోదాటి దేవేందర్ రావు, పూజారి రఘు, సిలివేరు శ్రీధర్ యాదవ్, బక్కతట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.. అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు.



కూకట్‌పల్లి, అక్టోబర్ 29,మీడియా టుడే ప్రతినిధి.

కూకట్‌పల్లి నియోజవర్గం లోని అల్లాపూర్ డివిజన్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న డ్రైనేజీ పనులు, మంచినీటి సరఫరా సమస్యలను పరిశీలించడంతో పాటు సున్నం చెరువు అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతుండటంపై ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే సున్నం చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువు అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.అల్లాపూర్ డివిజన్‌లో మంచినీటి సమస్య కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు ఐలయ్య, తిరుపతి, వీరారెడ్డి, బాబా, జిలాని, జగన్నాధము, రీయాజ్, నూర్‌తో పాటు సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలింపుపై బీజేపీ వైఖరిని స్పష్టం చేయాలి

రాజకీయ లబ్ధి కోసమే ఈటల పాదయాత్ర - సమస్య పరిష్కారంపై చిత్తశుద్ధి ఏదీ?

డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:

దమ్మాయిగూడ అక్టోబర్ 29 జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపుపై బీజేపీ తన వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం దమ్మాయిగూడలోని తిరుమల గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఈటల రాజేందర్ జవహర్‌నగర్ ప్రజలకు డంపింగ్ యార్డ్ కాలుష్యం నుంచి విముక్తి కల్పించాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసమే పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సమయంలో డంపింగ్ యార్డ్ తరలింపుపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఏళ్లుగా కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటివరకు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని పేర్కొంటూ,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు, సహకారం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీగా ఈటల రాజేందర్‌పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం ఎందుకని నిలదీశారు. జవహర్‌నగర్ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ డంపింగ్ యార్డ్ తరలింపుపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని తోటకూర వజ్రేష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గం డివిజన్ల అధ్యక్షులు మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.. టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశం



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 28(మీడియా టుడే):

భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అశ్వారావుపేట ప్రాంతంలో పర్యటించిన ఆయన పలు విద్యుత్ సబ్‌స్టేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు.అశ్వారావుపేట-2 పరిధిలోని నందమూరి కాలనీలో నిర్మిస్తున్న 220/132 కేవీ, 33/11 కేవీ నూతన సబ్‌స్టేషన్ పనులను పరిశీలించిన సీఎండీ, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట 220/132 కేవీ సబ్‌స్టేషన్‌లో అదనపు 33 కేవీ విద్యుత్ సరఫరా సామర్థ్యానికి సంబంధించిన పనులపై సమీక్షించారు. నారాయణపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించారు.అశ్వారావుపేటలో సుమారు 17 గుంటల విస్తీర్ణంలో ప్రతిపాదించిన నూతన డివిజన్ కార్యాలయ భవన స్థలాన్ని సందర్శించి, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపాక 400/220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి 33 కేవీ విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనుల పురోగతిని కూడా సమీక్షించారు.అనంతరం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో సీఎండీ సమావేశమై ప్రాంతంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, కార్యాలయ భవన నిర్మాణం, సరఫరా మెరుగుదలపై చర్చించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

40 ఏళ్ల నాటి 11 కె.వి విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం

- విద్యుత్ శాఖ ఏఈ కి ఘన సన్మానం

చిలుకూరు , అక్టోబర్ 29 మీడియా టుడే



చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి గ్రామంలోనికి 40 సంవత్సరాల క్రితం వేసిన 11 కె.వి విద్యుత్ వైర్లు పాతబడిపోయి, గాలి దుమారం, వర్షాలు వచ్చినప్పుడల్లా తెగిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా తరుణంలో నూతన గ్రామ పాలకవర్గం ఈ సమస్యను సర్పంచ్ గుగులోతు లలిత, ఉప సర్పంచ్ ఉద్దండ దుర్గ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు చిలుకూరు విద్యుత్ శాఖ ఏఈ రాంశెట్టి శ్రీనివాస్ కు కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు.సానుకూలంగా స్పందించిన ఏఈ శ్రీనివాస్ వైర్లు మారుస్తానని హామీ ఇచ్చి, వెంటనే పాత లైన్ తొలగించి దాని స్థానంలో కొత్త 11 కె.వి వైర్లను వేయించారు. దీంతో 40 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ఈ నేపథ్యంలో జెర్రిపోతుల గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏఈ రాంశెట్టి శ్రీనివాస్, లైన్ మెన్ ఎల్లం శివ, హెల్పర్ తోడేటి నాగరాజు లను సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాటికొండ సోమిరెడ్డి, అనంతు హనుమంతరావు, మహేష్, రామ్ రెడ్డి, కోటమ్మ, చారి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి సమస్యల పరిష్కారంపై CMC కమిషనర్‌తో బండి రమేష్ సమావేశం



కూకట్‌పల్లి, అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జపీజ కమిషనర్ సృజనను కలిసి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, స్వాన్ లేక్, బాలానగర్, జింకలవాడ నాలాల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, వై జంక్షన్ ఫ్లైఓవర్ పనులు, 6వ ఫేజ్ పార్కు రిటైనింగ్ వాల్ నిర్మాణం, నల్లచెరువులో స్టాల్స్ ఏర్పాటు, లైబ్రరీకి స్థల కేటాయింపు, విద్యుత్ సమస్యలు తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సబ్దాన్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్‌లో డోర్ నంబర్ల సమస్యలు, కాజాకుంటలో రజకుల కోసం షెడ్డు, బోరు ఏర్పాటు, అల్లాపూర్ ఇందు గ్రేవ్‌యార్డ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని బండి రమేష్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

డిమాండ్ల వ్యక్తీకరణ కోసం ఉద్యమాలు

గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణపై గీతంలో ఆతిథ్య ఉపన్యాసం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 29 :

భారతదేశం, దక్షిణాఫ్రికాలోని గృహ కార్మికుల ఉద్యమాలు కుల వ్యతిరేక, స్త్రీవాద, నల్లజాతి చైతన్య ప్రసంగాల ద్వారా చట్టపరమైన, సామాజిక గుర్తింపు కోసం తమ డిమాండ్లను వ్యక్తీకరిస్తాయని అమెరికాలోని టఫ్ట్స్ విశ్వ విద్యాలయ సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ లో విజిటింగ్ ఫెలో డాక్టర్ సోనాల్ శర్మ అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఆసియా అధ్యయన కేంద్రం (సీఏఎస్) యొక్క పట్టణీకరణ, లింగం, శ్రమ (యూజీఎల్) క్లస్టర్ ఉపన్యాస శ్రేణిలో భాగంగా 'ఇళ్ల నుంచి వీధుల వరకు: భారతదేశం, దక్షిణాఫ్రికాలో గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణ' అనే అంశంపై గురువారం ఆతిథ్య ఉపన్యాసాన్ని నిర్వహించారు. డాక్టర్ సోనాల్ శర్మ తన విస్తృతమైన క్షేత్ర పరిశోధన ఆధారంగా, శ్రమ, వర్గం, కులం, జాతి, లింగం యొక్క పరస్పర సంబంధాలను అన్వేషించారు. ఈ అంశాలు హక్కులు, గుర్తింపు కోసం గృహ కార్మికుల పోరాటాలను ఎలా ప్రభావితం చేస్తాయో ప్రముఖంగా ప్రస్తావించారు. కార్మిక ఉద్యమాలను తీర్చిదిద్దడంలో, గౌరవం, న్యాయం, సామాజిక భద్రత కోసం వారి డిమాండ్లను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం, కార్మిక సంఘాలు, ప్రభుత్వేతర సంస్థల (ఎన్జీవో) పాత్రలను కూడా ఆయన పరిశీలించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, యూజీఎల్ క్లస్టర్ సమన్వయకర్త డాక్టర్ దేబాద్రితా చక్రవర్తి, మీడియా స్టడీస్-విజువల్ కమ్యూనికేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుసాన్ కోషి ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

'రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక ' సైదాపూర్ మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా రాయిశెట్టి చంద్రయ్య -"ప్రధాన కార్యదర్శిగా జక్కోజు భిక్షపతి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29



భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు.గురువారం రోజున సైదాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక సైదాపూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక,అధ్యక్షులుగా రాయిశెట్టి చంద్రయ్య ప్రధాన కార్యదర్శిగా జక్కోజు భిక్షపతి కోఆర్డినేటర్ గా గోపగోని నవీన్ గౌడ్ఉపాధ్యక్షులుగా మట్టెల రవీందర్ మేకల రవీందర్ పెసర్ కుమారస్వామి గుండేటి వాసుదేవ్ భానోత్ కిషన్ నాయక్ లంకదాసరి కళ్యాణ్ పైడిమల్ల తిరుపతి గౌడ్ కార్యదర్శులుగా దుస్స కుమార్ మహ్మద్ రఫీ గౌరవ సలహాదారులుగా పొడిచెట్టి వెంకట్రాజామ్ పరకాల రమేష్ గౌడ్, రావుల రవీందర్ రెడ్డి దాసరి జీవన్ రెడ్డిలు సంయుక్త కార్యదర్శిగా మారుపాక తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా: పోలిశెట్టి అజయ్, మిట్టపల్లి కిష్టయ్య, సొల్లు వైష్ణవ్, తిప్పారపు రమేష్, సోమారపు రాజయ్య, గాదపాక అశోక్, భానోత్ శంకర్ నాయక్, బోడిగేఆనంద్,ఎన్నికయ్యారు.ఈ కమిటీ ఎన్నిక నిర్వాహకులుగా జేపీసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి గాదపాక రవీందర్ మేకల వీరన్న,ద్యాగల సారయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ రేణిగుంట్ల భిక్షపతి ఉప్పుల కుమారస్వామి జగదీష్ ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వచ్చిన భారత రాజ్యాంగ పరిరక్షణ బాధ్యులు నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కందికొండ కుమారస్వామి మృతికి సర్పంచ్ డెక్క సునీత కుమార్ నివాళులు

పర్వతగిరి అక్టోబర్ 29 మీడియా టుడే



వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామానికి చెందిన కందికొండ కుమారస్వామి గురువారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ డెక్క సునీత-కుమారస్వామి, మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరిమిల్ల దుర్గారావు, దాడి సదానందం, చందసాని అశోక్, శ్రీరాముల శ్రీనివాస్‌తో పాటు గ్రామ యువకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొని కందికొండ కుమారస్వామికి నివాళులర్పించారు.

బీజేపీలో చేరిన యువ నాయకుడు శంకర్ నాయక్

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 29):



అచ్చంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మాజీ గ్రామ అధ్యక్షులు శంకర్ నాయక్,మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గువ్వల బాలరాజు గారు శంకర్ నాయక్ గారికి పార్టీ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు.గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. అభివృద్ధి, సుపరిపాలన, సంక్షేమం, యువతకు అవకాశాలు మరియు దేశ సమగ్ర ప్రగతి లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నట్లు బిజెపి రా చేరిన శంకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు , జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి అఖిల్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్ చౌహన్ , బి జే వైఎం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, బిజెపి నాయకులు పత్య నాయక్ , పిట్టల కృష్ణయ్య , దేవపూజ రమేష్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రీ సర్వే నిర్వహించాలి

అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 29

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే లో భాగంగా గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మేడ్చల్ మండలం డబీల్ పురా గ్రామంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. పాసుబుక్కులోని భూ ఆధార్ నంబర్ తో ఆన్ లైన్ లో లోకేషన్ గుర్తించడం జరుగుతుందని మండల తహసీల్దారు అదనపు కలెక్టర్ కు వివరించారు. భూ సర్వే జరుగుతున్న ప్రాంతాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి సర్వేయర్లకు సూచనలు అందించారు. ఈ పర్యటనలో ఎడి ఎస్ఎల్ఆర్ శ్రీనివాసులు, ఆర్ఐ కుమార్, సర్వే బృందం రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి మండల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి-అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం
మీడియా టుడే అక్టోబర్29:

పాలకుర్తి మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి కీలక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే , సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని



సూచించారు పాలకుర్తి మండలాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



గరిడేపల్లి: అక్టోబర్ 29: మీడియా టుడే:

బంగాళాఖాతంలో ఏర్పడిన పెనుతుపాన్ వలన,వరి పంట చేతికి వచ్చే సమయం లో, భారీ వర్షాలు, తీవ్రమైన గాలి వలన వరిపొలాలు మొత్తం పడిపోయి, రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయివున్నారని, ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి,నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గరిడేపల్లి మండలం గానుగు బండ గ్రామంలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటలను రైతులతో కలిసి ఈ రోజు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నియో కారణం గా వాతావరణం లో మార్పులు వచ్చి సాగునీటి కోసం, కరెంట్ కోసం రైతులు ఇబ్బందులను ఎదుర్కొని, ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి,వ్యవసాయ పెట్టుబడులకు పైసలు లేక, వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండించుకొని, ఇంకో 15 రోజులలో పంట చేతికి వస్తుందనే తరుణంలో అనుకోకుండా,తుపాన్ వలన వర్షాలు పడటం వలన గరిడేపల్లి మండలంలోని,అన్ని గ్రామాలలో వరి పంటలు నేలకొరిగి క్రింద పడినాయని ఆయన అన్నారు. గాలికి వానకు పంట మొత్తం కింద పడటం వలన రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావనే బాధలో రైతులు ఉన్నారని,ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి,పంట నష్టపోయిన రైతులను ఆదుకొని, ప్రభుత్వం రైతులకు తామున్నామనే భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు..ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య రైతు సంఘం నాయకులు కట్టా నర్సింహారావు, పంగ గోవిందు చిక్కుళ్ళ సైదులు పోకల ఆంజనేయులు మెండే వెంకన్న ఈద సైదులు ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి అభినందనీయం

రాయినిగూడెంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీచేసినజిల్లాసర్పంచులపోరంఅధ్యక్షులు గుండు రామాంజిగౌడ్

గరిడేపల్లి: అక్టోబర్ 29: మీడియా టుడే:

?పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను నిజం చేస్తూ ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే ఉన్నతమైన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు, రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అన్నారు.?సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు గురువారం స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.?ఈ సందర్భంగా సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ మాట్లాడుతూ... నిరుపేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యంగా మన ప్రాంత అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, పేదల ఇండ్ల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించి ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేరుస్తున్నారాని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల ప్రభుత్వమని, గతంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా లక్షలాది మందికి నీడ దక్కితే, మళ్లీ ఇప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇండ్లు మంజూరు అయ్యేలా మంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.?ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, మాజీ ఎంపీటీసీ బాలుదూరి సందీప్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శంభయ్య, రేషన్ డీలర్ల రాష్ట్ర కార్యదర్శి గుండు గురవయ్య, యూత్ నాయకులు గండు నరేష్, గుండు నరసింహలతో పాటు పట్టాలు పొందిన లబ్ధిదారులు గుండు



స్వప్న, గుండు ఉష, దార ధనమ్మ, మేకపోతుల విజయలక్ష్మి, గుడిగుంట్ల ధనమ్మ, పోలగాని రమణ, పగిళ్ల మహేంద్రా, సురగాని నాగమ్మ, అమరారపు సువాసిని, గంట పుష్పలత, కడప అంజమ్మ, మాచర్ల భద్రమ్మ, కడప సువార్త, వాడపల్లి నాగమ్మ, ఆలేటి మల్సూర్, ఇతర గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరిలో కత్తెర పురుగు పై నివారణ చర్యలు

మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ విస్తరణ అధికారి స్వామి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా


హుస్నాబాద్ మండలంలోని మహమ్మాదాపూర్ గ్రామంలో కాసర్ల ఐలయ్య వరి పొలాన్ని సందర్శించి వరిలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉండడం గమనించడం జరిగింది.

లివరిలో కత్తెర పురుగు లక్షణాలు పంటలో కత్తెర పురుగు గొంగళి పురుగు దశలో మొక్కలను కత్తిరించి నష్టం కలిగిస్తుంది. ముఖ్యంగా రాత్రివేళ ఎక్కువగా చురుకుగా ఉండి, పగటిపూట



నేలలో లేదా మొక్కల మొదళ్ల దగ్గర దాక్కుంటుంది.కత్తెర పురుగు లక్షణాలువరి మొక్కల కాండాలను నేల మట్టానికి దగ్గరగా కత్తిరిస్తుంది.దెబ్బతిన్న మొక్కలు నేలపై పడిపోతాయి లేదా ఎండిపోతాయి.పొలంలో అక్కడక్కడ మొక్కలు తెగిపోయినట్లు కనిపిస్తాయి.పురుగులు పగటిపూట మొక్కల మొదళ్ల దగ్గర, నేలలో లేదా గడ్డి కింద దాక్కుంటాయి.కొన్ని గొంగళి పురుగులు వరి కంకులను కూడా కత్తిరిస్తాయి నివారణ చర్యలు సాయంత్రం లేదా రాత్రి వేళల్లో పొలాన్ని పరిశీలించి, కనిపించిన గొంగళి పురుగులను ఏరివేసి నాశనం చేయాలి.పొలం గట్లపై ఉన్న గడ్డి, కలుపు మొక్కలను తొలగించాలి.కంకులు కత్తిరించిన ప్రాంతాల్లో పురుగుల ఉనికిని పరిశీలించి, నష్టం ఎంతవరకు ఉందో గుర్తించాలి.క్లోరి ఫైరిఫాస్ 50%జుజ అనే మందును గట్లపైన మరియు మొక్క మొదలల్లో పిచికారీ చేసుకోవాలి.

ఇండో--డెన్మార్క్ ఈ-మొబిలిటీ సహకారంపై ఎన్టీయూహెచ్‌లో చర్చలు




కూకట్పల్లి అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)

ఇండో--డెన్మార్క్ ఈ-మొబిలిటీ ప్రాజెక్టులో భాగంగా సుస్థిర విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సహకార అవకాశాలను అన్వేషించేందుకు డెన్మార్క్ ప్రతినిధి బృందం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)ను సందర్శించింది. చీ×-మీవీజు స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ కె. సూర్య ప్రకాష్ గౌడ్, డెన్మార్క్ ఖజజు సీనియర్ అడ్వైజర్ క్లాస్ బ్రాండ్ట్ క్రిస్టెన్సెన్ నేతృత్వంలోని బృందం విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమై విద్య, పరిశోధన, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యంపై చర్చించింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డా. టి. కిషన్ కుమార్ రెడ్డి విశ్వవిద్యాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, పరిశ్రమల సహకారంతో విద్యార్థులకు అందిస్తున్న అవకాశాలను వివరించారు. ఈఈఈ విభాగాధిపతి డా. కె. హెచ్. ఫణిశ్రీ ఈవీ మొబిలిటీ, పునరుత్పాదక ఇంధన సాంకేతికతలపై విభాగం చేపడుతున్న పరిశోధనలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రతినిధి బృందం జేఎన్‌టీయూహెచ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌ను సందర్శించి విద్యార్థి స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. ఈ పర్యటన భారత్--డెన్మార్క్ మధ్య సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, హరిత ఇంధన రంగంలో నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడనుంది.

మహిళా సంఘాల భవనం ప్రారంభం.నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి- ఎంపీడీవో శంకర్ నాయక్



పర్వతగిరి అక్టోబర్ 29: మీడియా టుడే

మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గురువారం పర్వతగిరి మండలం, అన్నారం షరీఫ్ గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించడంతో పాటు నూతన మహిళా సంఘం భవన నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ సంయుక్తంగా మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణానికి ముగ్గు పోశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు మహిళలు తమ సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఇటువంటి భవనాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత సారయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ మోటపోతుల సుదర్శనం, ఏటీఎం రాజీవ్, సీసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు భాషబోయిన రామకృష్ణ, మంజంపల్లి నాగరాజు, గాడిపెల్లి రాజబాబు, బత్తిని జలంధర్, రాపోలు అనిత, రవీందర్, రాధిక, సుధాకర్, దొంతమాల పవన్ కళ్యాణ్, వీవోఏలు శైలజ, సంధ్య, స్రవంతి, వీవో అధ్యక్షురాలు అమ్మాజీ, ప్రవళిక, స్రవంతి, గ్రామ ప్రముఖులు ఈరగాని సాంబయ్య, రామస్వామి, కృష్ణమోహన్, జనగాం లక్ష్మణ్, రామ్మూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ గుండ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలి

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 29:



మండల పరిధిలో ని ఏడునూతుల గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు వివరాలపై సమీక్ష సమావేశం బీఆర్ఎస్ నాయకులు పాల్గొని గ్రామంలో పట్టభద్రుల ఓటరు నమోదు పరిస్థితిని సమీక్షించారు.సిందే రామోజీ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.అభిమాన్ గాంధీ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో పట్టభద్రుల వివరాలను పరిశీలించి, ఇంకా నమోదు కాని అర్హులను గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.పేరం రాము మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, గ్రామంలోని అర్హులందరూ నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని అన్నారు.దేశగాని సతీష్ గౌడ్ మాట్లాడుతూ, మండలవ్యాప్తంగా పట్టభద్రుల ఓటరు నమోదు వివరాలను పరిశీలిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏడునూతుల గ్రామంలో కూడా నమోదైన ఓట్ల వివరాలను పరిశీలించి, మిగిలిన అర్హులైన పట్టభద్రులను నమోదు చేయించేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ ఇన్‌చార్జులు, జక్కుల విజయమ్మ, జక్కుల ప్రభాకర్, ఏడునూతుల గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన అరూరి రమేష్

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి మాజీ ఎమ్మెల్యే పిలుపు

వర్ధన్నపేట అక్టోబర్ 29 మీడియా టుడే



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టభద్రులు ఓటరు నమోదుపై అవగాహన పెంచుకొని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో పట్టభద్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ మసూద్, ఐనవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ, మండల పార్టీ అధ్యక్షుడు తంపుల మోహన్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ ఉపసర్పంచ్ సతీష్, గ్రామ అధ్యక్షులు కుమార్, నరేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.0

భైంసా 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రోగ్రామ్ మేనేజర్




భైంసా అక్టోబర్ 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా భైంసాలోని 108 అంబులెన్స్‌ను ప్రోగ్రామ్ మేనేజర్ బోని సంపత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లోని పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ తనిఖీలో అంబులెన్స్ సిబ్బంది పూజారి లక్ష్మణ్, సోన్బా, రాజు, సాయినాథ్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ ప్రజా సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు మందడి శ్రీనివాసరావు వినతి


కూకట్‌పల్లి, అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)



కేపీహెచ్‌బీ డివిజన్‌లో నెలకొన్న భూ రిజిస్ట్రేషన్లు, నిర్మాణ అనుమతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లోని సర్వే నంబర్లు 145, 163లో రిజిస్ట్రేషన్లకు అనుమతులు మంజూరు చేయాలని, మూడో ఫేజ్‌లో నందమూరి తారక రామారావు పాఠశాల నిర్మాణానికి ఇప్పటికే రూ.2 కోట్లు ఖర్చు చేసిన నేపథ్యంలో అవసరమైన అనుమతులు కల్పించాలని కోరారు. గత ఏడాదిన్నరగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, ఇళ్ల నిర్మాణ అనుమతులు లభించకపోవడంతో స్థల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు గణేషుని అజయ్ కుమార్, హనుమంతరావు, సాంబశివరావు, నాని, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ ని వేడుకున్న అజయ్ కుటుంబీకులు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:కీసర:
అక్టోబర్ 29




కీసర గ్రామానికి చెందిన గంధమల అజయ్ అదృశ్యమై 60 రోజులు గడిచినా ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ సమాచారం లభించకపోవడంతో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, అజయ్ తల్లిదండ్రులు, చెల్లెలు, నానమ్మ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలవడం జరిగింది.కుటుంబ సభ్యుల ఆవేదనను విన్న ఎంపీ, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి అజయ్ ఆచూకీ కోసం దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.అజయ్ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ కి అజయ్ తండ్రి శంకర్, తుడుం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

పాలే అన్నారం ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం

పాఠశాల పనితీరుపై సంతృప్తి.. అకాడమిక్ అంశాలపై సూచనలు

చిలుకూరు, అక్టోబర్ 29 మీడియా టుడే



చిలుకూరు మండల పరిధిలోని పాలే అన్నారం ఉన్నత పాఠశాలను జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ పందిరి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో బృందం సందర్శించి పాఠశాల పనితీరును పరిశీలించింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, అకాడమిక్ అంశాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.పాఠశాల పనితీరుపై బృందం సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేందుకు పలు అకాడమిక్ సూచనలు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లుట్ల వీరస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి ఆవిష్కరణ.. రేపటి భవిష్యత్తు

పల్లెల్లో ప్రతిభను వెలికితీయాలి-ఆవిష్కరణలకు ప్రోత్సాహమివ్వాలి

స్థానిక సమస్యలకు పరిష్కారం చూపే ఆలోచనలను గుర్తించాలి

ఇంటింటా ఇన్నోవేటర్'పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా అక్టోబర్29(మీడియా టుడే)

పల్లెల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, స్థానిక సమస్యలకు పరిష్కారం చూపే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.గురువారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి ఆవిష్కరణలే రేపటి భవిష్యత్తుకు పునాదులని అన్నారు. గ్రామీణ ప్రజలు తమ అనుభవాల ఆధారంగా దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలకు కనుగొనే పరిష్కారాలను గుర్తించి, వాటిని మరింత మందికి ఉపయోగపడేలా ప్రోత్సహించాలని సూచించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత, చేతివృత్తిదారుల్లోని సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావాలన్నారుఆవిష్కరణలు పెద్ద పరిశోధనా కేంద్రాలకే పరిమితం కావని, ప్రతి ఇంట్లోనూ కొత్తగా ఆలోచించే ప్రతిభ ఉంటుందని పేర్కొన్నారు. ఆలోచన చిన్నదైనా ప్రజల శ్రమను తగ్గించి, సమయం, ఖర్చును ఆదా చేయగలిగితే అది సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. వ్యవసాయం, నీటి పొదుపు, పారిశుద్ధ్యం, చేతివృత్తులు, రోజువారీ పనులను సులభతరం చేసే వినూత్న ఆలోచనలను గుర్తించాలని సూచించారు.తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (ఎ+xజ) ఆధ్వర్యంలో అమలవుతున్న 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమంపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వయస్సు, చదువుతో సంబంధం లేకుండా ప్రజలు తమ ఆలోచనలను ముందుకు తీసుకువచ్చేలా ప్రోత్సహించాలన్నారు. స్థానికంగా రూపొందించిన పరికరాలు, వినూత్న పని విధానాలు, వాటి ఉపయోగాలను గుర్తించి సంబంధిత వివరాలను సేకరించాలని సూచించారు.ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ఆవిష్కర్తలను గుర్తించడంలో చొరవ చూపాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు తమ పరిసరాల్లోని సమస్యలను పరిశీలించి, వాటికి పరిష్కారాలు ఆలోచించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఉపయోగకరమైన ఆవిష్కరణలను మరింత మెరుగుపరిచేందుకు సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి, తగిన మార్గదర్శకత్వం అందేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (ఎ+xజ) ప్రతినిధి సోహెల్, ఎ-ఎబఎ నుంచి అమృత, జ్ ప్రాజెక్ట్ లీడ్ అన్నీ విజయ్, ణ×జ సిద్ధార్థ రెడ్డి, ఎ+xజ గ్రాస్‌రూట్స్ లీడ్ రమేష్ పాల్గొన్నారు. వీరు గ్రామీణ ప్రాంతాల్లోని ఆవిష్కర్తలను గుర్తించడం, స్థానిక సమస్యలకు పరిష్కారాలను ప్రోత్సహించడం, వినూత్న ఆలోచనలకు తగిన మార్గదర్శకత్వం అందించడం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఈ డి ఎం దేవేందర్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పౌర్ణిమ మాతృమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పనిచేస్తున్న పౌర్ణిమ మాతృమూర్తి అనారోగ్యంతో బేగంపేటలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. కష్టసమయాల్లో పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలవడం తమ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, క్రిస్టియన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మేకల మైఖేల్, పి. విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కళ్యాణ్ బాబు, మొయిజ్, షేక్ జాకీర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ అండగా ఉంటామని భరోసా

వర్ధన్నపేట అక్టోబర్ 29: మీడియా టుడే



వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు తూల యాకయ్య, మచ్చ కొమురయ్య కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కుటుంబ పెద్దలను కోల్పోయి బాధలో ఉన్న కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ముందుంటామని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ గోడిశాల శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి ఎల్లస్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, మాజీ వార్డు సభ్యుడు పెద్దగోని కవిరాజ్, సీనియర్ నాయకుడు శ్రీరామోజు ఏకాంబచారి, మాజీ దేవస్థాన డైరెక్టర్ మునుకుంట్ల రాజేష్, మండల యువజన నాయకులు బొడ్డుపల్లి శ్రీకాంత్, తూల రవి, తూల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు శిబిరాన్ని ప్రారంభించిన బండి రమేష్

అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలి: బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 29 మీడియా టుడే ప్రతినిధి.



హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా వసంత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు శిబిరాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, ప్రవీణ్, వినోద్, చావా శ్రీనివాస్, విష్ణువర్ధన్, రామారావు, సత్యనారాయణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఐలు రామన్నపేట కోర్టు కమిటీ అధ్యక్షుడిగా యాదసు యాదయ్య ఎన్నిక

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 29: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట కోర్టు కాంప్లెక్స్ లోని కోర్టు కమిటీ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అధ్యక్షుడిగా అడ్వకేట్ యాదసు యాదయ్య ఎన్నికయ్యారు నిన్న జరిగిన సమావేశంలో కోర్టు కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షుడిగా పాల్వంచ జగతయ్య ఉపాధ్యక్షుడిగా అంకం నరేష్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం నరసింహ, సభ్యులుగా జితేందర్, తాటిపాముల కిరణ్ కుమార్,బాలరాజు,లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు యాదసు యాదయ్య మాట్లాడుతూ రాజ్యాంగం లోని ఆశయాలనే ఐ లు ఆశయాలుగా పని చేసి ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐ లు న్యాయవాదుల సంక్షేమం, రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను పరిరక్షించి అత్యున్నతమైన ఆశయాల కోసం ల పనిచేస్తుందని ఆయన అన్నారు.31న భువనగిరి లోని న్యూ వివేరా లో జరిగే ఐలు జిల్లా రెండవ మహాసభలను చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా వచ్చే రాజ్యాంగ పరిరక్షణ న్యాయవాదుల పాత్ర అనే అంశంపై జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థులకు 21 రకాల సదుపాయాలు 100 శాతం అందేలా చూడాలి

ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

ములుగు జిల్లా తాడ్వాయి అక్టోబర్29(మీడియా టుడే)



తాడ్వాయి మండలంలోని మండల వనరుల కేంద్రాన్ని (వీ=జ) ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన హాస్టల్ విద్యార్థులకు పంపిణీ చేస్తున్న విద్యార్థుల అవసర వస్తువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన యూనిఫాం వస్త్రాలు, ఐడీ కార్డులు, బెల్టులు, బ్లాక్ షూస్, వైట్ షూస్, సాక్సులు, ట్రాక్ షూస్, స్కూల్ బ్యాగులు, బెడ్‌షీట్లు, ప్లేట్లు, గ్లాసులు, ట్రంక్ బాక్సులు, దుప్పట్లు, నైట్ డ్రెస్‌లు తదితర 21 రకాల వస్తువుల పంపిణీ వివరాలను పరిశీలించారు.ప్రతి విద్యార్థికి నిర్దేశించిన అన్ని వస్తువులు పూర్తిస్థాయిలో అందాయా లేదా రికార్డుల ద్వారా ధృవీకరించాలని, అర్హులైన విద్యార్థులందరికీ 100 శాతం వస్తువులు అందేలా చర్యలు తీసుకోవాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రసన్న కార్యక్రమం

మీడియా టుడే / సత్తుపల్లి - అక్టోబర్ 29

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన సానిక నాగేశ్వరరావు -- టోహి ప్రవళిక దంపతుల కుమారుడు చి. హనీష్ వెంకట్ రామ్ అన్నప్రాసన వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కిష్టారం గ్రామ సర్పంచ్ నరకుళ్ళ రాజేశ్వరి అప్పారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.చిన్నారి హనీష్ వెంకట్ రామ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు

భూముల రీసర్వే ప్రక్రియలో భాగంగా పట్టా భూముల సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 29

భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి కొత్తకోట మండల పరిధిలోని నాంచారంపేట గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లు భూములను సర్వే చేస్తున్న తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను గుర్తించాలని, అనంతరం ప్రభుత్వ భూములను, ఆ తర్వాత పట్టా భూములను సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల సర్వే సందర్భంగా ఎక్కడైనా ఆక్రమణలు గుర్తిస్తే వాటి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు.

పట్టా భూముల సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే పూర్తయిన అనంతరం భూముల వివరాలను రైతులకు తెలియజేసి, వారి సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా పనులను నిర్వహించాలని ఆదేశించారు.లిసామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలిఅంతకుముందు జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ సుభాష్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రతి ఇంటి వద్ద ఉపాధి హామీ కింద ఇంకుడు గుంత నిర్మించుకొని భూగర్భ జలాలను పెంపొందించాలి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ఖీమ్య నాయక్ -ఆరేపల్లి గ్రామ పంచాయతీలో నీటి సంరక్షణ పనుల పరిశీలన

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం

వనపర్తి జిల్లా మీడియా టుడ ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 29

భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ లక్ష్యంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ సూచించారు. గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామ పంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్, ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న ఇంకుడు గుంతల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్తులందరూ ఉపాధి హామీ(వీ బి జి రామ్ జి కింద చేపడుతున్న పనులను) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకొని వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల మట్టం పెంపొందించేందుకు, భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు.గ్రామంలో పంట కుంటలు, నీటి కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ గుంతలు తదితర నీటి సంరక్షణ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని నీటి వనరుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణతో పాటు పశుగ్రాసం పెంపకం వంటి కార్యక్రమాలపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. పశుగ్రాస అభివృద్ధి, పశువులకు తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలి

అనంతరం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని నీటి వనరుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణతో పాటు పశుగ్రాసం పెంపకం వంటి కార్యక్రమాలపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. పశుగ్రాస అభివృద్ధి, పశువులకు తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




దృష్టి సారించి, గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారులు, గ్రామ సర్పంచ్, ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంధి పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి

మంత్రి వెంటనే కాల్ పర్ చేసి చర్యలు తీసుకోవాలి అధికారులకు హెచ్చరిక -వైద్యులు, నర్సుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ఓపీ, స్కానింగ్ సేవల్లో రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి -ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంపై దృష్టి సారించి మెరుగైన వైద్య సేవలు అందించాలి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29

హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మంత్రి వెంటనే కాల్ పర్ చేసి చర్యలు తీసుకోవాలి అధికారులకు హెచ్చరించారు నిన్న జరిగిన ఘటనతోపాటుఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే,హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న చోటుచేసుకున్న వ్యవహారంపై, అలాగే వైద్యులు, సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం జరుగుతోందని రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందాల్సి ఉండగా, అవసరమైన వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు .ఓపీ సేవల్లో ఇబ్బందులు.. స్కానింగ్ కోసంరోగుల అవస్థలుహుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి హుజూరాబాద్, నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. ఇలాంటి సమయంలో ఓపీ సేవలు సక్రమంగా అందకపోవడం, స్కానింగ్ వంటి కీలక వైద్య పరీక్షల విషయంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కోవడం ఆందోళన కలిగించే అంశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఎన్ని సార్లు రివ్యూ మీటింగ్ లు పెట్టి చెప్పిన సిబ్బంది మారడం లేదు అనిఅన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే అవసరమైన వైద్య పరీక్షలు అందుబాటులో ఉండాల్సిన పరిస్థితుల్లో, రోగులు ఇతర ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తే పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. ముఖ్యంగా అత్యవసరంగా వైద్య పరీక్షలుచేయించుకోవాల్సిన రోగులకు ఇబ్బందులు కలగకుండా, స్కానింగ్ సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు. ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి,ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులతో పాటు నర్సులు, ఇతర అవసరమైన వైద్య సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు. సరిపడా వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటేనే రోగులకు సకాలంలో పరీక్షలు నిర్వహించి, మెరుగైన చికిత్స అందించేందుకు వీలవుతుందని వివరించారు.వైద్య సిబ్బంది కొరత కారణంగా రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు తలెత్తకుండా చూడాలని, ఆసుపత్రిలోఅందుబాటులో ఉన్న సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహించేలా పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, రోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉన్న మంచిపేరును నిలబెట్టాలి, హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజల్లో మంచి గుర్తింపు, నమ్మకం ఉన్నాయని, ఆ పేరును మరింత నిలబెట్టేలా వైద్య సేవలనుమెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన వైద్యం అందాలని, ముఖ్యంగా పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనికోరారు .ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వైద్యులు మరియు సిబ్బంది కొరతను అధిగమించడంతో పాటు ఓపీ, స్కానింగ్ సేవలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. రోగుల ఇబ్బందులను నిర్లక్ష్యం చేయకుండా, ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు.ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలిహుజూరాబాద్, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఖాళీ పోస్టుల భర్తీ, అవసరమైన వైద్య సదుపాయాల కల్పన, స్కానింగ్ సేవల మెరుగుదల, సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహకు అందజేసిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు వెంటనే మంత్రి స్పందించి సిబ్బంది మరియు డాక్టర్స్ పై చర్యలు తీసుకుంటాం అని కాళీ ఉన్న సిబ్బంధిని భర్తీ చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా, వారికి అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అరూరి రమేష్ సమీక్ష

అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావాలి

పర్వతగిరి, అక్టోబర్ 29
మీడియా టుడే



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయా లని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో మండల పార్టీ నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి, ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటరు నమోదు ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన పట్టభద్రులందరికీ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి, అర్హులైన గ్రాడ్యుయేట్లు ఎవరూ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని నాయకులకు సూచించారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేసి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పర్వతగిరి మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవులు ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

మీడియా టుడే / సత్తుపల్లి - అక్టోబర్ 29



సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన వెదుళ్ల చెన్నకేశవులు ఇటీవల అనారోగ్యానికి గురైన నేపథ్యంలో, గురువారం ఆయన నివాసానికి వెళ్లిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

బొల్లికుంటలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రజలు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మామునూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గీసుకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఐపీఎస్, మామునూరు ఏసీపీ వెంకటేష్, డివిజన్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలను పోలీసు అధికారులు అభినందించారు.

ఆంజనేయ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: వడ్డేపల్లి రాజేశ్వరరావు

కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ



కూకట్‌పల్లి: ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఆంజనేయ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలతో సమావేశమై కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించినందుకు సంక్షేమ సంఘం సభ్యులు రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు వివరించిన సమస్యలపై రాజేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడకుండా ప్రజలందరూ భాగస్వాములై కాలనీ అభివృద్ధికి ముందుకు రావాలని ఆయన సూచించారు. ఆంజనేయ నగర్ కాలనీ అభివృద్ధికి నిరంతరం తన సహకారం అందిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ, కాలనీల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 29)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అచ్చంపేట పోలీస్ స్టేషన్ నందు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల అచ్చంపేట విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనిచేసే విధానం, డయల్ 112, సాంకేతిక విజ్ఞానంతో కేసులు చేదించటం విద్యార్థులకు ఎస్సై బి నరేష్ తెలియజేశారు.



గుజ్జ సత్యంకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి

సామాజిక, చేనేత, విద్యా, వైద్య రంగాల ప్రతినిధుల విజ్ఞప్తి

రాష్ట్ర ప్రభుత్వానికి పలు జిల్లాల నుంచి మద్దతు తీర్మానాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29



హైదరాబాద్, బీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, విద్యారంగ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని పలు సామాజిక వర్గాలు, చేనేత, బీసీ సంఘాలు, విద్యా మరియు వైద్య రంగాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.గురువారం హైదరాబాద్ కాచిగూడలోని హోటల్ మహారాజాలో 'చేనేత వర్గాల చైతన్య వేదిక' జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రముఖంగా ప్రస్తావించారు.అన్ని వర్గాల నుంచి వెల్లువెత్తుతున్న మద్దతుచేనేత కార్మికులు, పద్మశాలి సమాజం, బీసీ సంఘాలు మరియు పాఠశాలల యాజమాన్యాల సమస్యలను శాసనమండలి వేదికగా వినిపించేందుకు తగిన ప్రాతినిధ్యం అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై పోరాడుతున్న 'బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ' (దీఫీమా)తో పాటు వివిధ జిల్లాలకు చెందిన బీసీ, ప్రజాసంఘాలు గుజ్జ సత్యం అభ్యర్థిత్వానికి మద్దతుగా తీర్మానాలు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. సేవా దృక్పథానికి దక్కిన గుర్తింపువిద్యారంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన గుజ్జ సత్యం ప్రైవేట్ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందేలా విశేష కృషి చేశారని నాయకులు కొనియాడారు. అలాగే, చేనేత రంగానికి చెందిన వేలాది కుటుంబాల ఉపాధి, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ఆయనకున్న అవగాహన మండలికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది కేవలం ఒక వ్యక్తికి పదవి ఇచ్చే అంశం కాదని, వివిధ సామాజిక, వృత్తి ధర్మాల సమస్యలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ది జగదీశ్, కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ కోశాధికారి పుట్టబత్తిని జ్ఞానేశ్వర్, పద్మశాలి నాయకులు జిల్లా నరేంద్ర, వంగాల బాలరాజ్, గంజి వెంకటేశం, వెంకట్రామయ్య, రాజు పాల్గొన్నారు. సోషలిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి కేవీ గౌడ్, బీసీ మహిళా నాయకురాలు సోమకవిత తదితరులు హాజరై గుజ్జ సత్యం ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు తెలిపారు.

ఆరోగ్యశ్రీ జాబితాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథకంలో నమోదు చేయాలి

-ప్రమాద ప్రాంతాలు, ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలి

-పీఎం రాహత్ పథకంపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి

రోడ్ సేఫ్టీ కమిటి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సత్వర వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం క్రింద జిల్లాలోని ఆరోగ్యశ్రీ జాబితాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు తప్పని సరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎం రాహత్ పథకం నోడల్ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం లక్ష్యాలు, అమలు విధానం, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన 60 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథ కంలో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాల వివరాలను ఆసుపత్రులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రమాద ప్రాంతాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని ఆసుపత్రి వివరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని 108 అంబులెన్సులకు ట్రాకింగ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అంబులెన్సుల కదలికలు, బాధితులను ఆసుపత్రులకు తరలించే విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని తగిన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి బాధితులను త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ పథకం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాద బాధితులకు డబ్బు లేక చికిత్స ఆలస్యం కాకుండా, 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడటమేనని, ఈ లక్ష్యం నెరవేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారిపై అధిక వేగం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.అధిక వేగాన్ని నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ప్రమాదాల నివారణకు అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించా లని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు .అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పీఎం రాహత్ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఏసిపి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట మార్కెట్‌లో మద్దతు ధర కోసం వరి ధాన్యం రైతుల ఆందోళన బాట

రూ.3 వేలకు పైగా ఆశ చూపి, రూ.2,000కు తగ్గింపు -భారీగా ధాన్యం రావడంతో కమిషన్‌దారుల సిండికేట్

మూడు రోజులుగా నిలిచిన కాంటాలు - వర్షంతో తడిసిన ధాన్యం.

సూర్యాపేట, అక్టోబర్ 29. మీడియా టుడే:



తీవ్ర ఇబ్బందులతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు. మద్దతు ధర కోసం రైతులు రోడ్డెక్కారు. ధాన్యానికి రూ.3 వేలకు పైగా వరకు ధర ఇస్తామని చెప్పి మార్కెట్‌కు రప్పించిన కమిషన్‌దారులు, భారీగా ధాన్యం రావడంతో సిండికేట్‌గా మారి ధర తగ్గించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.1,700 వరకు ధర తగ్గించి, ప్రస్తుతం రూ.2,000, నుండి 2300 మాత్రమే ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరోవైపు వర్షం సాకుతో మూడు రోజులుగా కాంటాలు నిలిచిపోవడంతో ధాన్యం అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మార్కెట్ ముందు ఆందోళనకు దిగారు. మంచి ధర వస్తుందన్న ఆశతో రైతులు పెద్ద మొత్తంలో ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చారు. రూ.3 వేల వరకు ధర ఇస్తామని కమిషన్‌దారులు చెప్పడంతో ధాన్యం అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చినట్లు రైతులు చెబుతున్నారు. అయితే మార్కెట్‌కు ధాన్యం భారీగా చేరడంతో కమిషన్‌దారులు ఒకటిగా మారి ధర తగ్గించారని ఆరోపిస్తున్నారు. మొదట చెప్పిన ధరకు, ప్రస్తుతం ఇస్తున్న ధరకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. మార్కెట్ కు ధాన్యం రాక పెరగడంతో కమిషన్‌దారులు సిండికేట్‌గా మారి ధరను తగ్గించారని రైతులు మండిపడుతున్నారు. మార్కెట్‌లో పోటీ లేకుండా ధరను నిర్ణయిస్తున్నారని, తమకు గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆవేదన చెందుతున్నారు. వర్షం, కాంటాలు ఆలస్యం కారణంగా మూడు రోజులుగా ధాన్యం కాంటాలు నిలిచిపోయాయి. ఇప్పటికే మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చి రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం మార్కెట్‌లోనే ఉండిపోవడంతో నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు కాంటాలు నిలిచిపోవడం, మరోవైపు ధర తగ్గించడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని అంటున్నారు. ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు మార్కెట్ ముందు ఆందోళన చేపట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ధర చెల్లించాలని, సిండికేట్ గా నిర్ణయించిన ధరను రద్దు చేసి తిరిగి కొనుగోళ్ళను చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మెన్, అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క రైతుల ఆందోళన నేపథ్యంలో మార్కెట్ కు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జెండా కర్రను తొలగించి కాంగ్రెస్ ఫ్లెక్సీలు కట్టడంపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్



భూపాలపల్లి/టేకుమట్ల మీడియా టుడే అక్టోబర్ 29

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా, జెండా కర్రను తొలగించి, ఆ ప్రదేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై ఎమ్మార్పీఎస్ జెండాను, జెండా కర్రను తొలగించిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్‌కు సంబంధించిన జెండాను, జెండా కర్రను తొలగించి అదే ప్రదేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు కట్టడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి సంఘానికి, ప్రతి సంస్థకు తమ భావాలను వ్యక్తం చేసుకునే హక్కు ఉంటుందని తెలిపారు. ఒక సంఘానికి సంబంధించిన జెండాను తొలగించడం వల్ల ఆ సంఘం నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిని అధికారులు గుర్తించి విచారణ జరపాలని ఆయన కోరారు. జెండా, జెండా కర్రను తొలగించిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటనపై అధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని రామ్ రామ్ చందర్ మాదిగ మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎస్ఐఆర్‌పై బీజేపీ సమీక్ష సమావేశం

భూపాలపల్లి / మీడియా టుడే అక్టోబర్ 29

భూపాలపల్లి జిల్లా: ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు, పట్టభద్రుల ఓటర్ల నమోదు, బూత్ స్థాయి కార్యాచరణ, పై విస్తృతంగా సమీక్షించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు అయ్యేలా గ్రామాలు, మండలాల వారీగా విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలను పారదర్శకంగా, పకడ్బందీగా ప్రక్షాళన చేసేందుకు చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలను వివరించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్ఐఆర్‌పై అపోహలు, అనుమానాలు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు.అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటంతో పాటు అనర్హులైన, నకిలీ ఓట్లను గుర్తించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించడం ఎన్నికల వ్యవస్థలో ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు కూడా తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల హక్కులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఎస్ఐఆర్ ప్రక్రియను అడ్డుకోవడం కాకుండా, ప్రజలకు పూర్తి వివరాలను తెలియజేయాలని నిషీధర్ రెడ్డి అన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులులేకుండా ఉంటేనే ప్రజాస్వామ్యంపై ప్రజలకు మరింత విశ్వాసం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉండకూడదని అన్నారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామం నుంచి బూత్ స్థాయి వరకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగంధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు, జన్నే మొగిలి, ఎరుకల గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, తాడికొండ రవికిరణ్, పెండ్యాల రాజుతో పాటు వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, ఎమ్మెల్సీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్




చేన్నారావు పేట మండలంలోని గొల్లభామ తండా గ్రామ పంచాయతీ పరిధి అడ్డబాట తండాకు చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు బోడ కమలమ్మ బాలు ఇంటి నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిద్ధన రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, గొల్లభామ తండా,అమీన్‌బాద్ సర్పంచులు బాలు నాయక్,దార రంజిత్,ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, ఉప సర్పంచ్ బోడ చందా,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ బాలు, ఉపాధ్యక్షుడు బానోత్ ఈర్య, హచ్చా, కొర్ర భీము,దామోదర్, బోడ బాలు, కుమారస్వామి, బద్రు,వార్డు సభ్యులు,మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిశ్చయ తాంబూలాల వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మీడియా టుడే / వేంసూర్

అక్టోబర్ 29.



సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొని నూతన వధూవరులు శ్రీజారెడ్డి, యుగదీప్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించారు. కందుకూరు గ్రామానికి చెందిన కొప్పుల వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మి దంపతుల కుమార్తె శ్రీజారెడ్డి నిశ్చయ తాంబూలాల వేడుక సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై, కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న సర్పంచ్‌లు

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే అక్టోబర్ 29



అనారోగ్యంతో చికిత్స పొందుతూ చంద్రగిరి మొగిలి మృతి చెందారు. ఆయన కుమారుడు రాకేష్‌ను ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, గణపురం మండలంలోని సర్పంచులు ఎలుకపెల్లి రమేష్, ఇంజపెల్లి శ్రీనివాస్ గణపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ లు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం చంద్రగిరి మొగిలి అంతిమయాత్రలో పాల్గొని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాకేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆర్జీపీఆర్ఎస్ వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా బానోతు రాఘవేంద్ర

సూర్యతండ నుంచి జిల్లా స్థాయి బాధ్యతలు-పలువురి అభినందనలు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



గీసుకొండ మండలం సూర్యతండకు చెందిన బానోతు రాఘవేంద్రకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అనుబంధ సంస్థ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ (ఆర్జీపీఆర్ఎస్) వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా బాధ్యతలు లభించాయి. ఈ మేరకు విడుదలైన ఆమోదిత జాబితాలో ఆయన పేరు చోటుచేసుకుంది.సూర్యతండ గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందిస్తున్న రాఘవేంద్ర గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. బంజారా సమాజ అభ్యున్నతికి పాటుపడటంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయన సమాజ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పనిచేస్తున్నారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.తాజాగా ఆర్జీపీఆర్ఎస్ వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా బాధ్యతలు లభించడంతో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, స్థానిక సంస్థల ప్రతినిధులతో సమన్వయం వంటి అంశాల్లో మరింత చురుకుగా పనిచేసేందుకు అవకాశం లభించిందని ఆయన అనుచరులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బానోతు రాఘవేంద్రకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

అమీన్‌పూర్‌లో కలెక్టర్ పర్యటన!

హౌసింగ్ సొసైటీ భూముల్లో ప్రభుత్వ భూమి కలవడంతో కోర్టులో వివాదం

సర్వేతో హద్దుల గుర్తింపు.. ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయిస్తామన్న కలెక్టర్ ప్రతీక్ జైన్



అమీన్‌పూర్, అక్టోబర్ 29 (మీడియా టుడే): అమీన్‌పూర్‌లో హౌసింగ్ సొసైటీ పట్టా భూములతో పాటు ప్రభుత్వ భూమి కూడా కలిసి ఉండటంతో తలెత్తిన వివాదం కోర్టులో కొనసాగుతున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. అమీన్‌పూర్‌లోని నారాయణరావు లేఅవుట్, మల్లికార్జున నగర్ పరిధిలో ఉన్న ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ భూములను పరిశీలించారు. తమ పట్టా భూములపై కొందరు ప్రైవేట్ వ్యక్తులు కన్నేసి కబ్జాకు ప్రయత్నిస్తున్నారని బాధితులు ప్రజావాణి కార్యక్రమంలో పలుమార్లు ఫిర్యాదులు చేయడంతో కలెక్టర్ స్పందించారు.సర్వే నంబర్లు 948 నుంచి 953, 969, 970, 989 నుంచి 994, 996 నుంచి 999, 1001 నుంచి 1008, 1010, 1014, 1016, 1018 నుంచి 1020, 1023, 1030, 1033, 1034, 1050, 1057, 1060 నుంచి 1064, 1110 నుంచి 1112, 1114 నుంచి 1116, 1118, 1119, 1123 పరిధిలో సుమారు 90 నుంచి 92 ఎకరాల భూములు ఉన్నాయని బాధితులు తెలిపారు. ఈ భూముల్లో పట్టా భూములతో పాటు ప్రభుత్వ భూమి కూడా కలిసి ఉండటంతో సరిహద్దుల విషయంలో వివాదం తలెత్తి కోర్టులో కేసు కొనసాగుతోందని వివరించారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు ప్రైవేట్ వ్యక్తులు భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రభుత్వ, పట్టా భూములను సర్వే చేయించి హద్దులు గుర్తించడంతో పాటు ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఏళ్ల తరబడి భూముల సరిహద్దుల వివాదం పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. 2014 హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని, కోర్టులో కొనసాగుతున్న వివాదానికి అనుగుణంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. తమ పట్టా భూములకు రక్షణ కల్పించడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనతో భూముల సరిహద్దులపై స్పష్టత వచ్చి, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని బాధితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత సంతాన సాఫల్య, గర్భిణీ స్త్రీల వైద్య శిబిరానికి విశేష స్పందన



మిర్యాలగూడ, అక్టోబర్ 29 (మీడియా టుడే): మిర్యాలగూడలోని రివర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య, గర్భిణీ స్త్రీల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి సుమారు 250 మంది హాజరుకాగా, వారికి వైద్య పరీక్షలు, స్కానింగ్‌లు, ఉచిత వైద్య సంప్రదింపులు, అవసరమైన సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఈ శిబిరాన్ని డాక్టర్ లోకిరెడ్డి సుష్మా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, రివర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శిబిరంలో సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న దంపతులను క్షుణ్ణంగా పరీక్షించి, అవసరమైన తదుపరి చికిత్సల కోసం 15 మంది దంపతులను డయాగ్నస్టిక్ లాపరోస్కోపీ, ఐవీఎఫ్ తదితర చికిత్సా విధానాలకు ఎంపిక చేయడం జరిగింది. వీరికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ కట్టా సుష్మా కూడా వైద్య శిబిరంలో పాల్గొని రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు, సంప్రదింపులు, ఆరోగ్య సూచనలు అందించారు. వైద్యులు, సిబ్బంది సమన్వయంతో శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. రివర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం తమ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు సరైన వైద్య మార్గదర్శకత్వం అందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావడంతో రద్దీ ఏర్పడి, కొంతమందికి గురువారం వైద్య సేవలు అందించలేక పోయామని నిర్వాహకులు తెలిపారు. అటువంటి వారందరికీ మరో అవకాశం కల్పిస్తూ వచ్చే నవంబర్ 5 న కూడా ఇదే విధంగా ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు ప్రకటించారు. కావున సంతానలేమితో బాధపడుతున్న దంపతులు, గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ సమాచారాన్ని అవసరమైన వారందరికీ తెలియజేయాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

మహ్మదాపూర్‌లో భూభారతి భూ సర్వే పై అవగాహన సదస్సు నిర్వహణ

హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో భూభారతి భూ సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి మాట్లాడుతూ

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

భూ సర్వే పై అవగాహన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గతంలో సర్వే 1928లో ప్రభుత్వ సర్వే నిర్వహించారు అప్పటినుండి ఇప్పటివరకు మళ్ళీ సర్వేలు నిర్వహించలేదు ఆ సర్వే నెంబర్ల ప్రకారమే భూములు కొనసాగిస్తున్నారు తాతలు కొడుకులు మనవల వరకు భూములు పంపకాలలో మార్పులు చేర్పులు జరిగినాయి అప్పటి సర్వే నెంబర్లకి ఏ బి సి లు ఇవ్వడం జరిగింది శత్వార్ పహానిలో అప్పుడు ఒక యజమాని ఎవరైతే పేరు ఉంటదో వారి పేరు మీదనే ఉండేది దానికి బై నెంబర్లు ఇవ్వడం జరిగింది భూములు అమ్మకాలు కొనుగోలు జరిగిన పట్టా నెంబర్లు సర్వే నెంబర్లు మారలేదు ఈ ప్రభుత్వంలో తెలంగాణ వ్యాప్తంగా భూ సర్వే నిర్వహిస్తున్నారు ఈ సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్ అద్దుల ప్రకారం భూ సర్వే నిర్వహిస్తారు రైతులలో భూ సమస్యలు రాకుండా ఈ సర్వే జరుగుతుంది ఈ సర్వేలో మన పాసుబుక్కులో ఉన్న భూములకు ఫీల్డ్ మీద ఉన్న భూములు తేడా జరిగితే దానిపైన తర్వాత మేము సరి చేస్తాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మారెడ్డి డిప్యూటీ తాసిల్దార్ రుక్మని సర్వేయర్ లక్ష్మీనారాయణ ఆర్ ఐ రాజయ్య జిపిఓ రేవతి గ్రామ సర్పంచ్ తిరుమల ఉప



సర్పంచ్ కత్తుల సమ్మరాజ్ డిసిసి కార్యదర్శి మామిడి తిరుపతి వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

సురక్ష బచ్‌పన్ అభియాన్ బాలల హక్కులు పి ఓ సి ఎస్ ఓ చట్టం--2012 పై న్యాయ అవగాహన సదస్సు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 29:రామన్నపేట,ప్రతినిధి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆదేశాల మేరకు,రామన్నపేట మండల కేంద్రంలోని మదర్ థెరిసా హైస్కూల్ ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజు "సురక్ష బచ్‌పన్ అభియాన్ -- బాలల హక్కులు మరియు పి ఓ సి ఎస్ ఓ చట్టం--2012" అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి ఎస్.శిరీష, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,రామన్నపేట హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సదస్సులో భాగంగా బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పి ఓ సి ఎస్ ఓ చట్టం -- 2012),గుడ్ టచ్--బ్యాడ్ టచ్,బాలల హక్కులు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆపద సమయంలో సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,పోలీస్ హెల్ప్‌లైన్ 112,న్యాయ సహాయం కోసం 15100 నంబర్లను సంప్రదించవచ్చని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, తమ భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగించుకోవాలని, అనవసరమైన ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువుపై పూర్తి శ్రద్ధ చూపాలని సూచించారు.ఉన్నత విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు మంచి పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి,దేశ పురోగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.బాలల హక్కుల పరిరక్షణ బాలల భద్రత చట్టాలపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి న్యాయ అవగాహన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కునూరు శ్రీనివాస్,ప్యానెల్ అడ్వకేట్ శ్రీశైలం,అగ్రి లీ గల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కే.యాదయ్య, కోర్టు సిబ్బంది, ఆర్ భవాని,పారా లీగల్ వాలంటర్ లు,పాఠశాల ప్రిన్సిపాల్ జె.ఎస్. మార్టిన్, ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్,క్లింటన్,అనిత, మహమ్మద్ కరీం,రమేష్, వెంకన్న,రెహానా,విన్సర్ అనిస్,అర్షియ,రజిత, మమత,మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నవంబర్ 05 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి!

-పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా యాక్టింగ్ కార్యదర్శి తిమ్మిడి రఘు



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 05 నుండి 11 వరకు పి డి యస్ యూ విద్యార్థి ఉద్యమంలో అమరులైన విద్యార్థి అమరవీరుల వారోత్సవాలను జరపాలని పి డి యస్ యూ ఖమ్మం జిల్లా యాక్టింగ్ కార్యదర్శి తిమ్మిడి.రఘు పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం పట్టణం మాస్ లైన్ కార్యాలయంలో పి డి యస్ యూ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ--నక్సల్బరి, శ్రీకాకుళం,గోదావరిలోయ పోరాటాల ప్రేరణతో కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసి పి డి యస్ యూ ఐదున్నర ఏండ్ల యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో విద్యార్థి రత్నాలు జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాదశ్రీహరి,కోలాశంకర్,రంగవల్లి, చేరాలు,రమణయ్య, సాంబయ్యలు తమ వెచ్చటి నెత్తురు ను ధార పోశారని అన్నారు. వారి స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా సాధన లక్ష్యంగా పోరాటాలు కొనసాగిస్తూ బీద, బిక్కిబడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అండగా ఉంటూ విద్యార్థి హక్కులకై కొట్లాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పి డి యస్ యూ ఆవిర్భావం నాటినుండి విద్యార్థి అమరుల త్యాగాలను కొనియాడుతూ అధిక ధరలు,అధిక ఫీజులకు వ్యతిరేకంగా ఆక్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్షిప్లు ఇంజనీరింగ్ విద్యార్థులు, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలను పి డి యస్ యూ సంగం చేపట్టిందని వారు తెలిపారు. ఈ క్రమంలోనే భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పి డి యస్ యూ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిప్పారపు.లక్ష్మణ్ , జిల్లా నాయకులు స్టాలిన్, కార్తీక్ రెడ్డి, గణేష్, సుమన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు..

పోక్సోఆక్ట్ పై "న్యాయ చైతన్య సదస్సు"



నిజామాబాదు అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి):

నిజామాబాద్ లైంగిక నేరాల బినుండి పిల్లల రక్షణ చట్టం, 2012 (పోక్సోఆక్ట్) పై పాఠశాలల్లో దేశవ్యాప్త అవగాహన ప్రచారం – "సురక్షిత బచ్‌పన్ అభియాన్" సుప్రీంకోర్టు న్యూఢిల్లీ , హైకోర్టు హైదరాబాద్ తెలంగాణ స్టేట్ ఆదేశాల మేరకు , నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు తేదీ 26అక్టోబర్ 2026 నుండి 31 అక్టోబర్2026 వరకు నిర్వహించారు.పై విషయానికి సంబంధించి, నాల్సా (చీఊఆఆ) నుండి అందిన "సురక్షిత బచ్‌పన్ అభియాన్" -- లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012 పై పాఠశాలల్లో దేశవ్యాప్త అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బ నిజామాబాద్ నందు ..ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు (బాల బాలికలకు,) బాల్య వివాహాల చట్టం, మైనర్ డ్రైవింగ్ చట్టం, మరియు ప్రత్యేకంగా పోక్సో చట్టం పై ప్రజలలో న్యాయ పరమైన చట్టాల గురించి అవగాహన కల్పించలానే నేపధ్యంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి నీలిమ ముద్దసాని మాట్లాడుతూ, స్త్రీ విలువలను , బాధ్యతలను తెలియపరచారు. అంతేకాకుండా స్త్రీ గర్భిణీ సమయంలో ఆడ మగ అనే నిర్ధారణ కొరకై తెలుసుకోవడం లాంటి విషయంలో అలా నిర్ధారణ తెలియపరచిన వారిపై తెలిపిన వారిపై చట్టపరంగా నేరస్తులుగా భావిస్తారు. అంతేకాకుండా సమస్య ఉన్నప్పుడు మా యొక్క జిల్లా న్యాయశాఖ మీకు తోడుగా ఉంటుందని అన్నారు . మీకు సమస్య ఉన్నప్పుడు మమ్మల్ని ఆశ్రయించవచ్చును అన్నారు . ఇది మన జిల్లా కోర్టు ఆవరణలో ఉంది అని తెలియజేశారు. అలాగే న్యాయ సలహాల పై వాల్ పోస్టర్లను చిన్నారులతో ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో నీలిమసీనియర్ సివిల్ జడ్జి – కం సెక్రెటరీ,డి.ఎస్.ఎల్.ఆర్, రాజ్ కుమార్ సుభేదర్.చీఫ్ డిఫెన్సె కౌన్సెల్ ఫర్ లాడ్స్,నీరజ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోక్సో కోర్ట్,అపూర్వ అడ్వకేట్,సమతా అడ్వకేట్,శ్రీనివాస్ హెడ్ మాస్టర్,సునీత కుమార్ జి.ఎచ్.ఎస్ సీనియర్ స్టాఫ్ మెంబెర్,జి.ఎచ్.ఎస్ స్కూల్ మేనేజ్ మెంట్.డి ఎల్ ఎస్ ఏ స్టాఫ్ పాల్గొన్నారు.

గణపురం గౌడ సంఘం వినతి : ఎమ్మెల్యే గండ్ర హామీ

ఎల్లమ్మ ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్, సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు విజ్ఞప్తి

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే

అక్టోబర్ 29



మండలంలోని గణపురం గ్రామంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన భూపాలపల్లి నియోజ కవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ని గౌడ సంఘం నూతన అధ్యక్షులు మండ రవికుమార్ ఆధ్వర్యంలో గౌడ కుల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గణపురంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అలాగే గణపురం సెంటర్లో బహుజన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.వారి వినతులపై సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారికి గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ అభియాన్, యువ భారత్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన మాధవరం కాంతారావు

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 29,(మీడియా టుడే ప్రతినిధి)



అక్టోబర్ 31వ తేదీన నిర్వహించనున్న బృహత్తర యువ భారత్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మాధవరం కాంతారావు ఘనంగా ఆవిష్కరించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత, దేశభక్తి, పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. కేవలం పరిసరాల పరిశుభ్రతకే పరిమితం కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై యువతను చైతన్యపరిచేలా ప్రచార కార్యక్రమాన్ని రూపొందించారు. ముఖ్యంగా 'డ్రగ్స్‌కు దూరం -- జీవితానికి స్వాగతం', 'ట్రాఫిక్ నిబంధనలు పాటించండి', 'దేశ సరిహద్దుల రక్షణకు అండగా నిలవండి' అనే నినాదాలతో యువతకు సందేశాన్ని అందిస్తున్నారు.ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ అంటే కేవలం వీధులను శుభ్రం చేయడం మాత్రమే కాదని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించి ప్రమాదాలను నివారించడం, దేశ సరిహద్దుల్లో రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవం తెలుపుతూ దేశ రక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవడం కూడా స్వచ్ఛమైన, భాధ్యతాయుతమైన దేశ నిర్మాణంలో భాగమని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. అక్టోబర్ 31న నిర్వహించనున్న యువ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు.

త్రిపురారంలో జిల్లా స్థాయి ఖో-ఖో క్రీడోత్సవాలు

ఈ నెల 30, 31 తేదీల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ మైదానంలో పోటీలు

త్రిపురారం అక్టోబర్ 29 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల ఖో-ఖో క్రీడాపోటీలు త్రిపురారం మండలంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ మైదానంలో ఈ నెల 30, 31 తేదీల్లో జరగనున్నాయి.క్రీడల నిర్వహణకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ దామోదర్, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ అనుముల యుగంధర్ రెడ్డి మైదానాన్ని పరిశీలించారు. పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు ఏడుకొండలు, దేవేందర్ రెడ్డి, లలిత, మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, రజిత, సురేందర్ రెడ్డి, అనిల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్‌కు పయనమైన విద్యార్థిని నాలపల్లి పూజకు ఘనంగా వీడ్కోలు

మర్రుక్ అక్టోబర్ 29 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్రుక్ మండలం దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని నాలపల్లి పూజ గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి వేడుకలకు ఎంపికైంది.గుజరాత్ లో ఈ నెల 31న నిర్వహించే సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పోలీస్ శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో పాఠశాల తరపున డ్రాయింగ్ పోటీల్లో పూజ పాల్గొననుంది. ఈ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో గురువారం రోజు ఉదయం గుజరాత్ కు బయలుదేరిన పూజకు పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పలికారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకట రాములు ఉపాధ్యాయులు సుభాష్,వెంకట్ నర్సింహా రెడ్డి, చిన్న బ్రహ్మయ్య, రాజిరెడ్డి, జయశ్రీ, పుష్పలత తదితరులు పూజను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమంలో మా పాఠశాల తరపున పూజలో పాల్గొనడం ఎంతో గర్వకారణం. ఈ అవకాశం ఆమెకు కొత్త అనుభవాలను స్ఫూర్తిని అందిస్తుంది అని ఉపాధ్యాయులు తెలిపారు. పూజ ప్రయాణం సురక్షితంగా సాగాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీకి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎమ్మెల్సీ సన్నహక సభ

ఇల్లందు, మీడియా టుడే;



ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ సన్నాక సభ ను స్థానిక ఎమ్మెల్యే కనకయ్య అధ్యక్షతన నిర్వహించినా సభకు ముఖ్య అతిథిగా వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టపద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి పాల్గొని ఓటు ఎన్రోల్ కార్యక్రమానికి ఆరు రోజుల మిగిలింది కాబట్టి ఈ ఆరు రోజులు బలంగా నియోజకవర్గంలో ఓటు ఎన్రోల్ కార్యక్రమాన్ని నిర్వహించాలి అని స్థానికంగా ఉన్నటువంటి కాంగ్రెస్ కార్యకర్తలకి గ్రాడ్యుయేట్స్ కి విద్యుత్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు

మహాత్మా జ్యోతిరావు ఫూలే డిగ్రీ కళాశాలలో బీజేడ్సీ గ్రూపును తరలిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం

బీజేవైఎం హెచ్చరిక విద్యార్థులకు న్యాయం చేయాలి

- బీజేడ్సీ గ్రూపును యథావిధిగా కొనసాగించాలి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర పరిధిలోని అనంతారం గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు ఫూలే డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న బీజేడ్సీ గ్రూపును నల్గొండ జిల్లా నిడమనూరుకు తరలించనున్నట్లు సమాచారం అందడంతో భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయాల కుమార్ స్వామి ఆధ్వర్యంలో యువమోర్చా నాయకులు కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బీజేడ్సీ గ్రూపును ఇక్కడి నుంచి తరలించవద్దని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బీజేవైస్సీ గ్రూపును అనంతారం గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే డిగ్రీ కళాశాలలోనే కొనసాగించాలని భారతీయ జనతా యువమోర్చా డిమాండ్ చేసింది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరింది.గతంలో కూడా ఈ కళాశాలను తరలించే ప్రయత్నాలు జరిగాయని, ఇప్పుడు మళ్లీ బీజేడ్సీ గ్రూపును నిడమనూరుకు తరలించాలని చూడటం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోందని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యకు, భవిష్యత్తుకు ఇబ్బందులు కలగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యను ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించకపోతే భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాశం అక్షిత్, అధికార ప్రతినిధి నిమ్మల శివ, కార్యాలయ కార్యదర్శి మంగ నర్సింహారావు, బీబీనగర్ మండల అధ్యక్షులు అరుసాని శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ హైస్కూల్‌లో బాలల రక్షణపై అవగాహన

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఆరిఫ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే: బాలల హక్కులు, భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షిత్ బచ్పన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం విజ్ఞాన్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయ, పోలీస్, బాలల పరిరక్షణ శాఖల అధికారులు విద్యార్థులకు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆరిఫ్ హాజరయ్యారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఎస్ఐ భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సాయి శ్రీనివాస్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి అనంతలక్ష్మి , చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి దశరథ్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి బాలుడికి సురక్షితమైన బాల్యం, విద్య, గౌరవం, రక్షణ పొందే హక్కు ఉందన్నారు. బాలలపై లైంగిక వేధింపులు, శారీరక, మానసిక హింస, అక్రమ రవాణా వంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోక్సో చట్టం--2012పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, వేధించినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.బాలల అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బాలల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హైస్కూల్ చైర్మన్ డా. పగిడాల జలేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో మద్యం మాఫియా అరాచకాలు

నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్ షాపుల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి!

ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే విచ్చలవిడి దందా

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం తీవ్ర ఆగ్రహం.

రాత్రి 10:00 నుండి 11:00 వరకు యథేచ్ఛగా సాగుతున్న విక్రయాలు

పల్లెపల్లెనా విష సంస్కృతిని నింపుతున్న అక్రమ బెల్ట్ షాపులు.

తక్షణమే లైసెన్సులు రద్దు చేయకుంటే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరిక.



నారాయణఖేడ్ ప్రతినిధి:

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మద్యం మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతోందని, ప్రభుత్వ చట్టాలను, ఎక్సైజ్ నిబంధనలను నడిరోడ్డుపై ఖూనీ చేస్తున్నారని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం అత్యంత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి 10:00 గంటలకే వైన్ షాపుల షట్టర్లు పడాల్సి ఉండగా, నారాయణఖేడ్ పట్టణంలో మద్యం సిండికేట్లు రాత్రి 10:00 నుండి 11:00 వరకు బహిరంగంగా దుకాణాలు తెరిచే ఉంచి, అదనపు దోపిడీకి పాల్పడుతున్నా అధికారులు కళ్ళు మూసుకుని కూర్చోవడం వెనుక ఉన్న మతలబు ఏంటని ఆయన నిలదీశారు.పట్టణంలో అర్ధరాత్రి దందా ఒకవైపైతే, నియోజకవర్గంలోని ప్రతి పల్లెటూరును బెల్ట్ షాపులతో నరకప్రాయంగా మార్చేశారని అబ్దుల్ రహీం ఆరోపించారు. కిరాణా కొట్లు, హోటళ్లు, పాన్ డబ్బాల వేదికగా పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ బెల్ట్ షాపులకు ఈ వైన్ షాపుల నుండే క్వింటాళ్ల కొద్దీ మద్యం సరఫరా అవుతోందని, సామాన్య కుటుంబాల జీవితాలను రోడ్డున పడేస్తున్న ఈ విష సంస్కృతిని ఎక్సైజ్ శాఖ ఎందుకు అణచివేయడం లేదని ప్రశ్నించారు. ఈ అక్రమ మద్యం దందా కారణంగా పట్టణంలో, గ్రామాల్లో తాగుబోతుల అరాచకాలు పెరిగిపోయాయని, రాత్రి వేళల్లో సామాన్య ప్రజలు, ముఖ్యంగా మహిళలు నడవాలంటేనే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు."ప్రజల ప్రాణాలతో, భద్రతతో ఆటలాడుకుంటూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్న సదరు వైన్ షాపుల లైసెన్సులను ఎక్సైజ్ ఉన్నతాధికారులు తక్షణమే రద్దు చేయాలి" అని అబ్దుల్ రహీం డిమాండ్ చేశారు. కేవలం నామమాత్రపు జరిమానాలు వేసి చేతులు దులుపుకుంటే, అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని అక్రమ బెల్ట్ షాపులను తక్షణమే ధ్వంసం చేయాలని, నిబంధనల ప్రకారం సమయం దాటినా కూడా దుకాణాలు మూయకుండా విక్రయాలు సాగించే వైన్ షాప్ ల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి లైసెన్సులను రద్దు చేయాలని స్పష్టం చేశారు.ఈ అరాచకంపై 48 గంటల్లోగా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో బాధితులను, ప్రజలను ఏకం చేసి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అలాగే మానవ హక్కుల ఉల్లంఘన కింద ఉన్నతాధికారులపై కోర్టులో పిల్ (ఖూఖా) దాఖలు చేస్తామని అబ్దుల్ రహీం తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ గైని సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనొద్దీన్ ఖురేషి, డిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి శివానంద అంబేద్కర్ పూలే సేవా సమితి నాగలగిద్ద మండల్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది విద్యే

లక్ష్యం ఉన్నత విద్య.. మార్గం అవగాహన -గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ తెలుసుకోవాలి.

విద్యార్థులు వ్యక్తిగత భద్రతపై అవగాహన పెంచుకోవాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా గోవిందరావుపేట అక్టోబర్29(మీడియా టుడే)

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది విద్యేనని, విద్యార్థులు ఆసక్తితో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గోవిందరావు పేట మండలం పసర జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ జీవితంలోని ప్రతి దశలో చదువు, జ్ఞానం మనకు అండగా నిలుస్తాయని తెలిపారు. ఎలాంటి కష్టాలు ఎదురైనా విద్యావంతులు తమ జ్ఞానంతో ఉపాధి పొందుతూ స్వశక్తితో జీవించగలుగుతారని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని, తాము సంపాదించిన జ్ఞానాన్ని పది మందికి పంచాలని సూచించారు. ఇతరులకు జ్ఞానాన్ని అందించడంలో సంతృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ చదువుకు ప్రాధాన్యమివ్వాలని కోరారు.పాఠశాలల్లో, బస్సులు, ఆటోల్లో ప్రయాణించేటప్పుడు, ఇళ్లు, పరిసరాల్లో ఎదురయ్యే వివిధ రకాల వేధింపులను గుర్తించేలా విద్యార్థులు వ్యక్తిగత భద్రతపై అవగాహన పెంచుకోవాలని మంత్రి సూచించారు. ఇలాంటి విషయాలను విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు తమ రక్షణకు సంబంధించిన అంశాలనూ తెలుసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాలల అక్రమ రవాణా నివారణతోపాటు బాలల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాట్లాడే బొమ్మ ద్వారా 'గుడ్ టచ్--బ్యాడ్ టచ్' గురించి ప్రత్యక్షంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత,ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగు వద్దని రైతులకు హితవు

తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు - అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులకు రూ. 42 కోట్లు కేటాయించామని వెల్లడి



నిజామాబాదు అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి):

ఎల్ నినో ప్రభావంతో విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే వేసవి సీజన్ ముగిసే వరకు కూడా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి హాబిటేషన్ కు రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ముందస్తుగానే సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నామని అన్నారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంటకు సాగు నీరు అందించే పరిస్థితి లేనందున వరి వేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరా, పశు గ్రాసం, యాసంగి పంటల సాగు, ఆర్ఓబీ ల నిర్మాణ పనుల పురోగతి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాల పనులు, నిజామాబాద్ కార్పొరేషన్ సహా బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తాగు నీటి అవసరాల కోసమే వినియోగించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకోవాలని కోరారు. ఆరుతడి పంటలకు కూడా అవసరం మేరకే సాగు నీరు వినియోగించుకునేందుకు వీలుగా రైతుల ప్రయోజనాల కోసం అన్ని మండలాలకు సబ్సిడీపై రెయిన్ గన్స్ మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ఒక్కో యూనిట్ ధర 24 వేలు ఉండగా, అందులో 8 వేలు చెల్లిస్తే మిగతా మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ కింద భరిస్తుందని తెలిపారు. కాగా, మూగజీవాలకు కూడా పశుగ్రాసం కొరత, నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, పశుగ్రాసం విత్తనాలు సబ్సిడీపై అందించాలని అధికారులకు సూచించారు. జలాశయాలలో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అవసరమైన చోట పైప్ లైన్ల మరమ్మతులు చేపట్టి లీకేజీలు లేకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాకు ఉపయోగపడుతున్న చెరువులను పూర్తి స్థాయి నీటి నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తగా బోర్లు తవ్వించకుండా, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో కొనసాగుతున్న మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని సూచించారు. అవసరమైతే కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. యంచ వద్ద గల న్యాల్కల్ పంప్ హౌజ్ ద్వారా నిర్దేశిత గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చుక్క నీరు వృధా కాకూడదని, అదే సమయంలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఆర్.ఓ.బీ ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి ఇదిలాఉండగా, మాధవనగర్, అర్సపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాధవనగర్ ఆర్ఓబీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 13 విడతలలో రూ. 42 కోట్ల నిధులు కేటాయించిందని వివరించారు. అర్సపల్లి ఆర్ఓబీ కి కూడా రూ. 11 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. అయినప్పటికీ కొంత మంది నాయకులు అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల సౌకర్యార్థం ఆర్ఓబీ ల నిర్మాణాలను నాలుగైదు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు గడువు విధించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రక్షిత నీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రవీణ్, అరవింద్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు స్వప్న, రాకేష్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

మృతురాలి కుటుంబానికి 4వేల ఆర్థిక సహాయం అందించిన కొండితోపు ఆటో యూత్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:

చెన్నై సొకర్పెట్ కొండితోపు నివసిస్తున్న నార్కెట్పల్లి స్వామి భార్య నార్కట్పల్లి రేణుక బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు చెన్నై స్టాండ్లీ హాస్పిటల్లో అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఆర్థిక సాయం 4000 అందించిన కొండితోపు ఆటో యూత్ చిత్తలూరు మహేష్,అనిల్ వెంకట్, నాగరాజ్, కొండల్, అంజి, రాజు, ఆర్థిక సాయం అందించడం జరిగింది.

ప్రైవేట్ ఉపాధ్యాయులు పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవాలి

బి. స్మాట్ జిల్లా అధ్యక్షుడు కొండూరి మల్లేష్ గౌడ్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 29/మీడియా టుడే:



నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, మహర్షి హైస్కూల్ కరెస్పాండెంట్ కొండూరి మల్లేష్ గౌడ్ కోరారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించే ప్రతినిధుల ఎంపికలో ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రైవేట్ ఉపాధ్యాయులు, పట్టభద్రులైన సిబ్బంది ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోపు ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవాలని మల్లేష్ గౌడ్ సూచించారు.

బీజేపీ ఎండోమెంట్ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్‌గా కళ్లెం శ్రీనివాస్ గౌడ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఎండోమెంట్ విభాగం ఆలేరు అసెంబ్లీ కన్వీనర్‌గా కళ్లెం శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. జిల్లా కన్వీనర్ సురకంటి జంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ కళ్లెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఈ బాధ్యతను అప్పగించినందుకు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల పరిరక్షణ, ధూపదీప నైవేద్యాల నిర్వహణ, అర్చకులు, ఆలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంతో పాటు, హిందూ ధార్మిక సంస్థల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, హిందూ సమాజ ఐక్యతకు కట్టుబడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సూర్య ప్రకాష్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ రంగ రామ గౌడ్, బీజేపీ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, నేరేళ్ల సంతోష్, కోల విక్రమ్, గుజ్జ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలకు
తాజ్‌పూర్ సర్పంచ్‌కు ప్రత్యేక ఆహ్వానం

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 29/మీడియా టుడే:



భారతదేశ ఉక్కుమనిషి, దేశ సమగ్రతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని అక్టోబరు 31న గుజరాత్‌లో నిర్వహించనున్న జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) వేడుకలకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఎంపికైన ఐదుగురు సర్పంచ్‌లలో తాజ్‌పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులకు ప్రత్యేక ఆహ్వానం లభించింది. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న తాజ్‌పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొననున్నారు. గుజరాత్‌లో జరిగే ఈ వేడుకల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సమగ్రత, భద్రత, ఐక్యత అనే భావనలు గ్రామస్థాయి నుంచే బలపడాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశం తాజ్‌పూర్ గ్రామానికి దక్కిన ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొని తాజ్‌పూర్ గ్రామ ప్రత్యేకతను చాటేందుకు, గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని సర్పంచ్ సంతోష శ్రీనివాస్ పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గంధమల్ల చందన కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ బుడిగె బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ పంతుల భూపాల్, పంతుల రవీందర్,ఎరుకలి యాదగిరి, ఓర్సు యాదగిరి, కంచర్ల మధు , పులి సత్తయ్య, వార్డు మెంబర్ ఆడెపు నరేష్ మరియు దేవరాజ్ నరసింహ, దేవరాజు సిద్దిరాములు, గుర్రాల వెంకన్న, పంతుల ప్రవీణ్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆడెపు శ్రీను, గంధమల్ల పాండు, దేవల్ల నర్సింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కంఠం పూర్ణ చందర్ రాజుకి చిరు సన్మానం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:



సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతికంఠము పూర్ణచంద్ర రాజుకి ఆత్మకూరు గ్రామ కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో చిరు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పూర్ణచందర్ రాజు 2016లో సీనియర్ సిటిజన్స్ సంఘంలో తమ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారంలో వారు నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రుల పోషణకు సంబంధించిన సమస్యలతో పాటు, వృద్ధులు ఎదుర్కొనే ఇతర సమస్యలపై కూడా వ్యక్తిగతంగా స్పందిస్తూ, సంబంధిత వ్యక్తులను పిలిపించి మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం వారు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయం.వారి సేవలను గుర్తించి, గౌరవించాలనే ఉద్దేశంతో ఆత్మకూరు గ్రామ కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడమైంది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ గ్రామ కమిటీ, మండల కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులందరూ సకాలంలో హాజరై, ఈ చిరు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం సేవలందిస్తున్న పెద్దలను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులు పర్కాల నరసయ్య గౌడ్ కి చిరు సన్మాన కార్యక్రమం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పర్కాల నరసయ్య గౌడ్ ని వారి విశిష్ట సేవలను గుర్తిస్తూ చిరు సన్మానం చేసినారు.తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జేఏసీ వైస్ ప్రెసిడెంట్‌గా వారు అందించిన సేవలు అభినందనీయం. అలాగే, 2017లో ఆత్మకూరు గ్రామ సీనియర్ సిటిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ, సీనియర్ సిటిజన్ల అభ్యున్నతికి వారు చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయం. వారి సేవలను గౌరవిస్తూ నిర్వహించే ఈ చిరు సన్మాన కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ, మండల కమిటీ సభ్యులు ప్రతి కంఠం పూర్ణ చందర్ రాజు యాస పద్మా రెడ్డి లోడి శంకర్ పరకాల శంకరయ్య కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి మాద నరసయ్య సామ నర్సిరెడ్డి దంతూరి ఎల్లయ్య తోలుపునూరి అంజయ్య గౌడ్ బోద యాదగిరి పరకాల వెంకటమ్మ మరియు సీనియర్ సిటిజన్ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి వారిని ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.మీ అందరి హాజరు మనకు గౌరవం, వారికి మనం ఇచ్చే ఆత్మీయ అభిమానం! అని సీనియర్ సిటిజన్స్ కమిటీ పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమనాయకుడు మేడి రామనర్సయ్యకి చిరు సన్మానం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిరానగర్లో నివాసం ఉంటున్న తెలంగాణ ఉద్యమనాయకుడు మేడి రామ నరసయ్యని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది. నర్సయ్య తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1969లో జరిగిన తొలి దశ ఉద్యమంలో ఆత్మకూరు హైస్కూల్ విద్యార్థి నాయకుడిగా కీలక పాత్ర పోషించిన మేడి రామ నరసయ్య,ఆనాటి ఉద్యమంలో అరెస్టై రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో రెండు రోజులు, భువనగిరి సబ్‌జైలులో ఐదు రోజులు, నల్గొండ జిల్లా జైలులో పదిహేను రోజులు జైలు జీవితం అనుభవించారు. అయినప్పటికీ తెలంగాణ సాధన పట్ల తన సంకల్పాన్ని వీడలేదు. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజాసమితి అభ్యర్థుల విజయానికి విద్యార్థి నాయకుడిగా కృషిచేసి తెలంగాణ వాదాన్ని బలపరిచారు. అనంతరం నీటిపారుదల శాఖలో 35 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి, 2010లో పదవీ విరమణ పొందారు.ఉద్యోగ విరమణ అనంతరం తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ఆత్మకూరు(ఎం)మండల తెలంగాణ జేఏసీ చైర్మన్‌గా కీలక బాధ్యతలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష కృషి చేశారు. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్గా మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా, రైతుబంధు సమితి డైరెక్టర్‌గా, 1969 తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీగా సేవలందించారు.నేడు 78 సంవత్సరాల వయస్సులో ఆత్మకూరు(ఎం)మండల సీనియర్ సిటిజన్ సభ్యులుగా కొనసాగుతున్న మేడి రామ నరసయ్య ఉద్యమ, సామాజిక సేవలను గుర్తిస్తూ,ఆత్మకూరు (ఎం) గ్రామ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు సామ నర్సిరెడ్డి, మండల సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు లోడి శంకర్ గౌడ్ మరియు ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు పరకాల నరసయ్య యాస పద్మా రెడ్డి పరకాల శంకరయ్య కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి సామ నర్సిరెడ్డి బోద యాదగిరి పరకాల వెంకటమ్మ ఇంకా తదితర పెద్దలందరూ హాజరైనారు వారి ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం మనందరికీ గర్వకారణం. ఇట్టి కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ సభ్యులందరూ హాజరు అయినారు.వారి సేవలకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు.

ఘన సన్మాన కార్యక్రమం

ఆత్మకూరు(ఎం)గ్రామ సర్పంచ్‌కి హృదయపూర్వక అభినందనలు!

ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ బీను ధనలక్ష్మి చందర్ గౌడ్ ని, ప్రజలకు అందిస్తున్న సేవలను, ముఖ్యంగా వృద్ధుల పట్ల చూపిస్తున్న ఆప్యాయతను, సహకారాన్ని, గౌరవభావాన్ని గుర్తిస్తూ గ్రామ సీనియర్ సిటిజన్స్ కమిటీ మరియు మండల సీనియర్ సిటిజన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.సేవా నిరతికి సహకార స్ఫూర్తికి ఆత్మీయతకు అరుదైన గౌరవం! ఆత్మకూరు(ఎం)గ్రామానికి సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, గ్రామ పంచాయతీకి వివిధ పనుల నిమిత్తం వచ్చే వృద్ధులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వారి సమస్యలను ఓపికగా వింటూ, వారికి అండగా నిలుస్తున్న సర్పంచ్ సేవలు ఎంతో అభినందనీయం. అంతేకాకుండా, సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం, యోగా మరియు మెడిటేషన్ కార్యక్రమాలకు సహకారం అందించడం, సాయిసేవా సంస్థ అధ్యక్షురాలిగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరికీ చేదోడువాదోడుగా నిలవడం ఎంతో ప్రశంసనీయం.వృద్ధులే మన కుటుంబానికి మూలస్తంభాలు వారి ఆశీస్సులే మన సమాజానికి శ్రీరామరక్ష! వృద్ధులు ఎప్పుడు పిలిచినా స్పందిస్తూ, వారి అవసరాలకు సహాయ సహకారాలు అందిస్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న సర్పంచ్ సేవాభావాన్ని గుర్తించి, సీనియర్ సిటిజన్స్ తరఫున ఆత్మీయంగా సత్కరించుకోవడం మనందరికీ ఎంతో ఆనందదాయకం.ఈ సన్మానం ఒక వ్యక్తికి ఇచ్చే గౌరవం మాత్రమే కాదు వృద్ధుల పట్ల చూపే ప్రేమకు, సేవకు, మానవత్వానికి ఇచ్చే సముచిత గౌరవం!ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ప్రతికంటం పూర్ణచందర్ రాజు,పరకాల నరసయ్య,లోడి శంకరయ్య, పరకాల శంకరయ్య,యాస పద్మారెడ్డి,మాద నరసయ్య, తలుపునూరి అంజయ్య గౌడ్, యాదగిరి,వీరితో పాటు గ్రామ సీనియర్ సిటిజన్స్ కమిటీ, మండల సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మన సర్పంచ్ కి ఘన సన్మానం మన వృద్ధుల ఐక్యతకు నిదర్శనం!సీనియర్ సిటిజన్స్ పట్ల సర్పంచ్ చూపిస్తున్న ఆదరణ,



సహకారం భవిష్యత్తులోనూ కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.వృద్ధులకు గౌరవం -- సేవ చేసే వారికి సత్కారం -- సమాజానికి ఆదర్శం!అని సీనియర్ సిటిజన్స్ కమిటీ పేర్కొన్నారు.

చౌదర్ పల్లి గ్రామంలో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చౌదర్ పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర సత్యనారాయణ,ఆలేరు ఆత్మ కమిటీ సంగి చక్రి, వార్డు సభ్యులు శ్రీపతి ఎల్లేష్,సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం,సంగి పోచయ్య, ప్యారారం ఉపేందర్,ఎస్కే హలీం,తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ సమీక్ష సమావేశం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు శుక్రవారం రోజున మండల సమీక్ష సమావేశం మధ్యాహ్నం12-00గంటలకు నిర్వహించటం జరుగుతుంది. ఈ సమీక్ష సమావేశం మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరు కాగలరని మండల స్థాయి అధికారులు వారివారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జే రాములు నాయక్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

చనిపోతూ కూడా పదిమందికి అవయవదానం చేసి చిరంజీవిగా నిలిచిన జూకంటి కుమార్ 2వ వర్ధంతి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
తను చనిపోతూ కూడా పది మందికి తన అవయవదానం చేసి అందరి దృష్టిలో చిరంజీవిగా నిలిచిన జూకంటి కుమార్ రెండవ వర్ధంతి సందర్భంగా అతడి పేరుమీద రైల్వే గేట్ దగ్గర ఉన్నా అండర్ పాస్ నూతన బస్టాప్ దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అతడికి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు కటకం నవీన్,పేరపు ఆనంద్, కటకం బాలరాజు , కటకం వెంకటేష్, మొరిగడి వైకుంఠం , రాజు, సంపత్ ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి స్నేహాన్ని చూసి అందరూ హర్షం వ్యక్తం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును పరిశీలించిన బీజేపీ నేత రాంబాబు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
గీసుకొండ మండలంలో నిర్వహిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, గీసుకొండ మండల ఇన్‌చార్జి గట్టికొప్పుల రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, అవసరమైన సహకారం అందించాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కన్వీనర్ మరిపెల్లి రాజు, బీజేపీ నాయకుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రమైన నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుండి 18 వరకు జరుగుచున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ సభలను రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఆదరించి జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి పిలుపు నిచ్చినారు.గురువారం పోచంపల్లి మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో రైతు సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ (ూ×ఖూ) ఆవిర్భవించి 90 ఏళ్లు పూర్తయిందని, అలాగే చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి 80 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగొండను ఈ మహాసభల వేదికగా ఎంపిక చేశారని తెలిపారు.మహానభల ప్రారంభ రోజైన నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో నల్లగొండ పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు దేశంలోని 28 రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి మందికి పైగా ప్రతినిధులు, ప్రముఖ రైతు నాయకులు పాల్గొని ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మూడు రోజుల పాటు విస్తృతంగా చర్చించి ఉద్యమ కర్తవ్యాలను పోరాట రూపాలను రూపొందిస్తారని అన్నారు. ప్రధానంగా వ్యవసాయంపై కార్పొరేట్ శక్తుల దాడులను తిప్పికొట్టి ప్రత్యామ్నాయ ప్రజా విధానాలకై ఐక్యంగా ఉద్యమాలు రూపొందించడానికి, పంటలకు చట్టబద్ధమైన మద్దతు ధర (మీూా), రుణాల మాఫీ, మరియు వ్యవసాయ రంగ పరిరక్షణ వంటి కీలక డిమాండ్లపై భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి, 15వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు రైతులు, ప్రజలు తగిన సహకారం అందించి పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ, అంజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి , సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు , మండల నాయకులు పత్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

2 కే రన్ లో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 29:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణంలో సుభాష్ విగ్రహం నుండి నల్లగొండ రోడ్డు వైపు నిర్వహించబడిన 2కె రన్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.పోలీస్ శాఖ వారు ఈ కార్యక్రమాన్ని యాంటీ డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అవగాహనలో భాగంగా 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది పున్నారావు,మాలె వెంకట్ రెడ్డి,నరసింహ రావు, అశోక్ కుమార్, నగేష్,రాజేశ్వరి, ఉమారాణి లు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ పార్కుల దుస్థితిపై జోనల్ కమిషనర్‌కు వినతి

పార్కుల్లో పిచ్చిమొక్కలు తొలగించి,

పరిశుభ్రతను మెరుగుపరచాలి జనసేన నాయకులు.



కూకట్‌పల్లి అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)

కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని పార్కుల దుస్థితిని పరిష్కరించాలని కోరుతూ జనసేన నాయకులు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. పార్కుల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం, చెత్తాచెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్రత నెలకొందని, పాముల సంచారం పెరిగి చుట్టుపక్కల ఇళ్లలోకి వస్తుండటంతో కాలనీవాసులు, ముఖ్యంగా చిన్నపిల్లల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. పార్కులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని పార్కుల్లో పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తను శుభ్రం చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు.జనసేన నాయకులు వివరించిన సమస్యలపై జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ సానుకూలంగా స్పందించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర, పోలేబోయిన శ్రీనివాస్ గోవిందా, పి. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సౌజన్యంతో



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 29

మెదక్ జిల్లా ఎస్పీ డి.వీ.శ్రీనివాసరావు, ఐపీఎస్ సౌజన్యంతో, యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ సీఆర్‌బీఆర్ దుప్పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సుమారుగా నలభై వేల రూపాయలు విలువ గల బ్యాగులు, నోట్ పుస్తకాలు జామెంట్రీ బాక్స్ తదితర సామాగ్రి పంపిణీ చేశారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పి. విజయ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి విద్యాభివృద్ధికి సహకారం అందించిన యూత్ ఫర్ సేవా సంస్థకు మరియు ఈ బ్యాగులు పంపిణీ చేయడంలో కృషి చేసినటువంటి మా పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసుకి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పి. విజయ , ఏఏపీసీ చైర్మన్ ఎర్ర వసంత, ఉపాధ్యాయులు సి.హెచ్. రాధాకిషన్,బి. శ్రీనివాస్ టి. విశ్వశాంతి, ఎం. సోమ్లా నాయక్, పి. మహేశ్వర్ ,, సి.హెచ్. అండాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జనతా నగర్ అంగన్‌వాడీ కేంద్ర అభివృద్ధికి వడ్డేపల్లి రాజేశ్వరరావు సహకారం

కూకట్‌పల్లి, అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)




కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్‌లో అంగన్‌వాడీ కేంద్ర అభివృద్ధికి, చిన్నారుల సౌకర్యార్థం శౌచాలయ నిర్మాణానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సహకారం అందించారు. గత వారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయనకు కేంద్రం టీచర్ సమస్యలను వివరించగా, స్పందించి అభివృద్ధి పనులకు చేయూతనిచ్చారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక బీజేపీ నాయకులు, అంగన్‌వాడీ టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్‌తో కలిసి చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారితో కొద్దిసేపు ఆనందంగా గడిపారు. చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన అందించిన సహకారంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్, ఖైతలాపూర్ డివిజన్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

రాహుల్ సభకు సంగారెడ్డి నుంచి ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కార్యకర్తల బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 29.



నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో బయలుదేరారు. సంగారెడ్డి ఐబీ వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. సదాశివపేట మండలం నుంచి సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిద్దన్న, శ్రీనివాస్ యాదవ్‌లతో కలిపి మొత్తం 46 మంది బయలుదేరారు. కొండాపూర్ మండలం నుంచి ఆత్మ చైర్మన్ ప్రభు, నాయకులు నర్సింహారెడ్డి, మల్లారెడ్డిలతో కలిపి 26 మంది ఢిల్లీ పయనమయ్యారు.నిర్మల జగ్గారెడ్డి, భరత్ సాయిరెడ్డిలతో సహా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి మొత్తం 150 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సభకు హాజరుకానున్నారు. బస్సుల ప్రారంభ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, బబ్బు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్..

కాంగ్రెస్‌లోకి చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక శంకర్

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌తో పాటు 20 మంది



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ బీఆర్ఎస్ పార్టీని వీడి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.సర్పంచ్ బండి రేణుక శంకర్‌తో పాటు బీఆర్ఎస్‌కు చెందిన బండి శివకృష్ణ, శరత్, రామస్వామి, నితిన్, సుమన్, గణేష్, రమాకాంత్‌తో పాటు సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా మెగా రక్తదాన శిబిరం

ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి : జిల్లా ఎస్పీ డా. శబరీష్.



తొర్రూర్,అక్టోబర్ 29 (మీడియా టుడే)

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని లయన్స్ క్లబ్ వేదికగా గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. ఈ శిబిరంలో మొత్తం120 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, పౌరులు, మీడియా ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని సమాజానికి చాటిచెప్పడంతో పాటు ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.రక్తదానం అత్యంత గొప్ప మానవతా సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని ఎస్పీ అన్నారు. ఆరోగ్యపరమైన అర్హతలు కలిగిన ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలని, ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు పౌరులు, యువత, మీడియా ప్రతినిధుల నుంచి లభిస్తున్న స్పందన అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ మెగా రక్తదాన శిబిరానికి అవసరమైన సహకారం, సదుపాయాలను అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్; లయన్స్ క్లబ్, తొర్రూరు; అమ్మ హాస్పిటల్, తొర్రూరు ప్రతినిధులను జిల్లా ఎస్పీ అభినందించారు. కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేసిన తొర్రూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులను, సిబ్బందిని ప్రశంసించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 120 యూనిట్ల రక్తాన్ని సేకరించడం విశేషం. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటమే కాకుండా సమాజంలో మానవతా విలువలను పెంపొందించవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ కృష్ణ కిషోర్,సిఐ లు గణేష్, పవన్, ఎస్సైలు మహేందర్ రెడ్డి, ఖాదర్ పాషా, కట్టమల్లు,వెంకన్న మరియు తొర్రూరు సబ్ డివిజన్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 29:

జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు అష్టతీర్థాల ఘాట్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు.గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆమెకాళేశ్వరంలోపర్యటించారు. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ప్రధాన ఆలయం, రామాలయం, జ్ఞానవాపి బావి, శుభానందిని అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. విజయ గణపతి ఆలయ నిర్మాణ ప్రాంతంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు.అనంతరం సరస్వతి ఘాట్‌ను సందర్శించి అష్టతీర్థాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, భూసేకరణ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోట్ జెట్టీ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ఆలయ పునర్నిర్మాణం, ఘాట్ల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ కాళేశ్వరంలో ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయి పరిశీలనలో పనుల పురోగతి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, మండపాల నిర్మాణ పనులు కూడా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. పనుల పురోగతికి కృషి చేస్తున్న ధార్మిక సలహాదారు, దేవాదాయ శాఖ కమిషనర్, కాంట్రాక్టర్లు, స్థపతులు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని అభినందించారు.అయితే ప్రస్తుత పురోగతితో సంతృప్తి చెంది పనుల్లో వేగం తగ్గించరాదని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటే ప్రధాన ఆలయ నిర్మాణ పనులను మార్చి నాటికి పూర్తి చేయడం అత్యంత కీలకమని అన్నారు. అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్దేశిత గడువును తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.అష్టతీర్థాల ఘాట్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని శైలజా రామయ్యర్ సూచించారు. ఘాట్లకు సంబంధించిన ఫౌండేషన్ డ్రాయింగ్‌లను త్వరితగతిన అందించాలని, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలకు సంబంధించిన డిజైన్లను వెంటనే ఖరారు చేయాలని ఆదేశించారు. సివిల్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచడంతో పాటు కార్మికుల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్లకుసూచించారు.ఆలయ నిర్మాణ పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ స్థాయిలోనూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తాను ప్రతి నెలా క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలిస్తానని వెల్లడించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు.కాళేశ్వరాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ పేర్కొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనులకు సంబంధించిన డిజైన్లు, ప్రణాళికలను త్వరగా ఖరారుచేయాలనిసూచించారు. రహదారుల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పుష్కరాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు.ఆలయ తలుపులు, ధ్వజస్తంభాలు, కలశాలకు బంగారు లేదా వెండి తాపడం చేయించేందుకు దాతలను గుర్తించి విరాళాలు సమీకరించాలని ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరార.దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.195 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అష్టతీర్థాల ఘాట్లు, రహదారులు తదితర అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయించామని, వివిధ శాఖల సమన్వయంతో పనులను పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. ఘాట్ల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే 13 ఎకరాల భూసేకరణ పూర్తయిందని, మరో 18 ఎకరాల భూసేకరణ కోసం సంబంధిత గ్రామాల ప్రజలతో చర్చించి, నిబంధనల ప్రకారం పరిహారం అందించే చర్యలు చేపడతామని వివరించారు. అవసరమైన డ్రాయింగ్‌లు అందిన వెంటనే ఘాట్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, అన్ని శాఖల పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో పేరేడు నంబర్ 1, 2తో పాటు కోనేరు మెట్ల బావికి తక్షణమే సర్వే నిర్వహించాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ డిమాండ్



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 29 న్యూస్:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని గడికోట ప్రాంగణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కీలక డిమాండ్ చేశారు. మహేశ్వరం గ్రామ పరిధిలోని పేరేడు నంబర్ 1, పేరేడు నంబర్ 2తో పాటు కోనేరు మెట్ల బావికి తక్షణమే అధికారిక సర్వే నిర్వహించాలని ఆయన కోరారు.మహేశ్వరం గ్రామంలో పేరేడు నంబర్ 1 నుంచి 6 వరకు ఉన్నాయని, వాటిలో ఒకటి, రెండో నంబర్లకు సంబంధించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సదరు ప్రాంతాల్లో భవన నిర్మాణాలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు.ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తరఫున గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని పేర్కొన్న ఆయన, విలువైన స్థలాల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. సర్వే నిర్వహించి, వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సంబంధిత స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, సీనియర్ నాయకుడు గదగుటి జంగయ్య ముదిరాజ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ, కాంగ్రెస్ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, యువ నాయకులు గదగుటి మహేందర్ ముదిరాజ్, పూట్లగారి చందు, కాకి శివరామకృష్ణ ముదిరాజ్, ముచ్చింతల శ్రీను, గోల్కొండ శివ తదితరులు పాల్గొన్నారు.

నేడే జిల్లాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన

ఎల్‌నినో ప్రభావంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం"

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29

: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావంపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులపై కచ్చితమైన సమాచారంతో నివేదికలు సిద్ధం చేసుకొని సమీక్ష సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది, ప్రస్తుత ఏడాది ఎల్‌నినో ప్రభావానికి సంబంధించిన వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) సిద్ధం చేసి సమర్పించాలని స్పష్టం చేశారు.



విద్యార్థులకు అండగా జెకెఎస్ సూర్య ఫామ్

ఎంపీపీ ఎస్ ఎర్రవల్లి పాఠశాల విద్యార్థులకు

స్పోర్ట్స్ యూనిఫాంలు అందించిన జయకుమార్



మర్కుక్ అక్టోబర్ 29 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన జె కే ఎస్ సూర్య ఫామ్ అధినేత జయకుమార్ ఆధ్వర్యంలో ఎంపీ యుపిఎస్ ఎర్రవల్లి పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను అందజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ వార్డు సభ్యులు, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు,మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి హాజరయ్యారు.గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి, చేతులమీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలనుపంపిణి చేశారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు విజయ, రామకృష్ణారెడ్డి, కనకారావు, సువర్ణ, అన్నపూర్ణ, ఉమామహేశ్వర్ రెడ్డి, కవిత, శ్రావణి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలు అందించిన దాత జయకుమార్ ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి అభినందించారు.

నాచారంలో అనుమతుల్లేకుండా బోర్‌వెల్ తవ్వకాలు!

- ఐఎస్టీ కాలనీ వద్ద భారీ రిగ్‌తో తవ్వకాలు

- నిబంధనల ఉల్లంఘనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



మీడియా టుడే, నాచారం, అక్టోబర్ 29:

మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం ఎం సి) పరిధిలోని ఉప్పల్ మండలం, నాచారం డివిజన్ పరిధిలోని ఐఎస్టి కాలనీలో బోర్‌వెల్ తవ్వకాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకుండానే తవ్వకాలు చేపడుతున్నారనే ఆరోపణలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఐఎస్టి కాలనీలోని వద్ద గురువారం ఉదయం సుమారు 11:12 గంటలకు భారీ బోర్ రిగ్ వాహనంతో తవ్వకాలు ప్రారంభించినట్లు స్థానికులు తెలిపారు. నివాస ప్రాంతాల మధ్య తవ్వకాలు చేపడుతుండటంతో సమీప భవనాల భద్రతపై వారు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖల అనుమతులు తీసుకున్నారా లేదా అన్న విషయాన్ని అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

భూగర్భ జలాలపై ప్రభావం పడుతుందా?

కాలనీల్లో విచ్చలవిడిగా బోర్‌వెల్లు తవ్వితే భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాల విషయంలో నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నది సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి

ఐఎస్టీ కాలనీలో జరుగుతున్న తవ్వకాలపై మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, ఉప్పల్ మండలం, సంబంధిత భూగర్భ జలాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బోర్‌వెల్ తవ్వకాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.నివాస ప్రాంతాల్లో బోర్‌వెల్ తవ్వకాలపై అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా? నిబంధనల అమలుపై పర్యవేక్షణ చేపడతారా? అన్నది వేచి చూడాలి.

సిద్ధిపేట జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి గడ్డం వివేక్ లు తక్షణమే చర్యలు తీసుకోవాలి.

తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి



గజ్వేల్ అక్టోబర్29 మీడియా టూ డే

సిద్ధిపేట జిల్లాలో మండలాన్ని తక్షణమే కరువు సిద్ధిపేట జిల్లా గా ప్రకటించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి గడ్డం వివేక్ ల తో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరారు. తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి మాట్లాడుతూఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా 2026 ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు సిద్దిపేట జిల్లా కూడా కరువు జిల్లాగా జాబితాలో చేర్చాలని కోరారు.ప్రభుత్వ గణాంకాల ప్రకారం సిద్దిపేట జిల్లాలో వర్షపాతం లోటు నమోదైనప్పటికీ, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం వల్ల ఇక్కడి రైతులకు ప్రభుత్వ సహాయంపై అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. కరువు పరిస్థితులకు సంబంధించిన అంశాలను పరిశీలించాలని, జిల్లా లో మండలనీ వాస్తవ పరిస్థితులను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పంటలు దెబ్బతిని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని ఆయన కోరారు. సిద్దిపేట జిల్లా లో వర్షపాతం, పంటల పరిస్థితి, సాగునీటి లభ్యత, పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి,సిద్దిపేట జిల్లాల మండలాన్ని తక్షణమే కరువు ప్రకటించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి గడ్డం వివేక్ స్పందించి అర్హులైన రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దు

గజ్వేల్ షీ టీం అవగాహన కార్యక్రమంలో సీపీ రష్మీ పెరుమాళ్



గజ్వేల్ అక్టోబర్ 29 మీడియా టూ డే

విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా విద్యపై దృష్టి సారించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సూచించారు.గజ్వేల్ మహతి ఆడిటోరియంలో నిర్వహించిన షీ టీం అవగాహన కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నేర ప్రవృత్తి నివారణ రహదారి భద్రత మహిళల భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఇటీవల క్రైమ్ రివ్యూలో మైనర్లు నేరాల్లో పాల్గొంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదకరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.తాత్కాలిక ఆకర్షణలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని సమస్యలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పంచుకోవాలని హితవు పలికారు. ఈ సమయం మళ్లీ తిరిగి రాదు అని పేర్కొన్నారు.మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించాలని, స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని ఓటీపీలు పంచుకోవద్దని సైబర్ మోసాలపై అప్రమత్తం చేశారు.మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింహులు, గజ్వేల్ ఎస్‌హెచ్‌ఓ రవి కుమార్, సీఐలు రవి రాజు, ఇన్స్పెక్టర్ లతీఫ్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ దుర్గ, సుజాత డిగ్రీ కళాశాల లెక్చరర్, శ్వేత మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు, షీ టీమ్స్ బృందం సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ ను పరామర్శించిన డాక్టర్ లోకేష్ యాదవ్

రావుల శ్రీనివాస్ అక్టోబర్ 29 ఖమ్మం మీడియా టుడే:



ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, యాదవ్ సంఘం నాయకుడు నాగభూషణం యాదవ్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు మూడుముంతల గంగరాజు, సత్తి వెంకన్న తదితర బీసీ నాయకులు పరామర్శించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలంటే పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ప్రస్తావించారు...

డంపింగ్ యార్డ్ తొలగించే వరకు నా పోరాటం ఆగదు

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 29





జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ప్రజాసంకల్ప యాత్ర చేపట్టడం జరిగింది. ఈ యాత్ర మూడో రోజు కీసరలో ప్రారంభమై చీర్యాల గ్రామానికి చేరుకున్న తనకు గ్రామం లోని బిజెపి నాయకులు,ప్రజలు ఘన స్వాగతం పలికి, డంపింగ్ యార్డ్ వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తో పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, డంపింగ్ యార్డ్ తొలగించేంతవరకు తన పోరాటం ఆగదని తెలిపారు. తను చేస్తున్న యొక్క పోరాటంలో ప్రజలు అందిస్తున్న ఆదరణ చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు

పోల నవీన్ కుమార్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

కౌడిపల్లి:. అక్టోబర్ 29మీడియా టుడే.

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మెదక్ జిల్లా యూత్ అధ్యక్షునిగా నూతనంగా ఎంపికైన కౌడిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు పోల నవీన్ కుమార్ ను నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, నిరుపేద యువత ఉపాధి కల్పన, ఆర్థిక, సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ సూచించారు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని ఏ అవసరమైన క్షణంలోని ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం పిలిస్తే పలుకుతా వస్తే ఆదరిస్తా అని . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిష్కే శెట్టయ్య మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిష్కే నర్సింలు, సంఘం నాయకులు పురుషోత్తం, జనార్దన్, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల డిపో నూతన మేనేజర్ శ్రవణ్ కుమార్ కి TWU డిపో కమిటీ ఘన సత్కారం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 29)



గద్వాల్ డిపోకు నూతనంగా విచ్చేసిన డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ ని తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టిజెఖ) గద్వాల్ డిపో కమిటీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు అనంతరం కమిటీ సభ్యులు తమను పరిచయం చేసుకొని డిపో మేనేజర్‌తో ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. డిపోలో నెలకొన్న సమస్యలు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులను అడిగి తెలుసుకున్నారు.తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మీసహకారం కావాలని కోరారు. నూతన డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించడం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వివిధ రకాల వస్తువులను బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుంది

జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ తెలిపారు.

సూర్యాపేట, అక్టోబర్ 29. మీడియా టుడే:

పోలీస్ కార్యాలయాల్లో ఉన్న నిరుపయోగ వస్తువులను నిబంధనల ప్రకారం వేలం వేయాలని నిర్ణయించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ వేలంలో టెంట్ సామాగ్రి, ఫైబర్ ప్లాస్టిక్ సామాగ్రి, ఇనుప సామాగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర పనికిరాని వస్తువులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు నవంబర్ 4, 2026 న ఉదయం 11 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న పాత ఎస్పి కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల వారు వేలం ప్రక్రియలో పాల్గొని, సంబంధిత నిబంధనల ప్రకారం వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. మరిన్ని వివరాలకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ 87126 86018 సంప్రదించవచ్చు.

కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ.. కమాన్ పనులు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29(మీడియా టుడే)



తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని శ్రీ సూర్య సాయి నగర్ కాలనీలో కమాన్ నిర్మాణ పనులను టీపీసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ గురువారం ప్రారంభించారు. కాలనీ సభ్యుల విజ్ఞప్తి మేరకు తన సొంత నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరించిన ఆమెకు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు గుడ్ల అర్జున్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశం, సుధీర్, శ్రవణ్, శ్రీధర్ రెడ్డి, రణవీర్, శివ, సాయి, సంగమేశ్, కిరణ్, సతీష్ రెడ్డి, తరుణ్, మురళి తదితరులు పాల్గొన్నారు

ఇల్లందు నియోజకవర్గంలో సర్వోత్తమ్ రెడ్డికి ఘన స్వాగతం

కొత్త లింగాల వద్ద ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కామేపల్లి, అక్టోబర్ 29:



కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గ పర్యటనలో భాగంగా గురువారం నియోజ కవర్గానికి విచ్చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఇల్లందు నియోజకవర్గ పర్యటన తొలిరోజు సందర్భంగా నియోజకవర్గ ప్రవేశ ప్రాంతమైన కామేపల్లి మండలం కొత్త లింగాల వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సర్వోత్తమ్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దనియాకుల రామారావు, కాంగ్రెస్ నాయకులు గోస్ నగేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ లాల్, బాపనపల్లి సుందర్, జగన్నాథం అఖిల్ భరత్ తదితర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.సర్వోత్తమ్ రెడ్డి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సందడి నెలకొంది. ఆయనకు స్వాగతం పలికిన నాయకులు పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీవీ రమణ మిల్టిమీడియా చీఫ్ బ్యూరో...

పద్మశాలి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు

పోల నవీన్ కుమార్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



కౌడిపల్లి:. అక్టోబర్ 29మీడియా టుడే.

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మెదక్ జిల్లా యూత్ అధ్యక్షునిగా నూతనంగా ఎంపికైన కౌడిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు పోల నవీన్ కుమార్ ను నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, నిరుపేద యువత ఉపాధి కల్పన, ఆర్థిక, సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ సూచించారు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని ఏ అవసరమైన క్షణంలోని ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం పిలిస్తే పలుకుతా వస్తే ఆదరిస్తా అని . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిష్కే శెట్టయ్య మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిష్కే నర్సింలు, సంఘం నాయకులు పురుషోత్తం, జనార్దన్, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాహిద్ పాషా కుటుంబానికి అండగా ఉంటాం

మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత.

వర్ధన్నపేట అక్టోబర్ 29 మీడియా టుడే.



పట్టణంలోని 3వ డివిజన్‌కు చెందిన వాహిద్ పాషా ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గుజ్జ వీర రాఘవరావు గురువారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, 3వ డివిజన్ అధ్యక్షుడు కొండేటి సుధాకర్, 2వ డివిజన్ కౌన్సిలర్ బానోత్ జ్యోతి-నవీన్, 10వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల అరుణ-శ్రీధర్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, డివిజన్ నాయకులు ఐత ఎల్లయ్య, కొండేటి అనిల్, బాల్లే రమేష్, ఎం.డి. మైబెల్లి, తుమ్మల జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుపై బీఆర్ఎస్ నాయకుల అవగాహన

ఇబ్రహీంపట్నం , అక్టోబర్ 29 (మీడియా టుడే)



అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, లోయపల్లి మాజీ సర్పంచ్ నారి యాదయ్య కోరారు.ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంచాల మండలం అంబోత్ తండాలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై పార్టీ నాయకులకు సూచనలు చేశారు. వచ్చే నెల 6వ తేదీలోపు అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు నమోదు చేయించే బాధ్యతను నాయకులు తీసుకోవాలని, ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంబోత్ సుమన్ నాయక్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు సబావత్ రాజు, అంబోత్ గోపి, కిషన్, సిద్ధు, లక్పతి, హతీరామ్, జాటోత్ రాజ్‌కుమార్, అంబోత్ రాజు, మంగత, పవన్, నేనావత్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు



ఆధ్వర్యంలో నిరసన ధర్నా.

కౌడిపల్లి. మీడియా టుడే అక్టోబర్ 29

కౌడిపల్లి మండల కేంద్రం నుండి వెల్దుర్తి మండలం అందుగుల పల్లి వరకు రెగ్యులర్ బస్ సౌకర్యం కల్పించాలని నిరసన ధర్నా కార్యక్రమం సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కౌడిపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విద్యనభ్యసించేందుకు మండలంలోని వివిధ గ్రామాల తో పాటు వెల్దుర్తి మండలం అందుగులపల్లి గ్రామం, కౌడిపల్లి మండలం లింగపల్లి, కొట్టాల వెల్మకన్న గ్రామాల నుండి విద్యార్థినీ విద్యార్థులు వస్తుంటారు...గతంలో ఈ రూట్ లలో బస్ సౌకర్యం ఉండడం ద్వారా విద్యార్థులకు రవాణా సౌకర్యం సులభతరంగా ఉండేదని.. ఈ అకడమిక్ ఇయర్ లో తాను స్వయంగా రెండు సార్లు మెదక్ డిపో మేనేజర్ గారికి వినతి పత్రం ఇచ్చిన కూడా స్టాఫ్ కొరత ఉంది వారం రోజుల్లో బస్ సౌకర్యం కల్పిస్తామని మరిచారని రాజేందర్ అన్నారు.గతంలో లాభాపేక్ష లేకుండా నడిచే సంస్థ ¬జ అని మంచి పేరు ఉన్న సంస్థ నేడు స్టాఫ్ లేరని చెపుతున్న సంబంధిత ¬జ అధికారులు, దసరా పండుగలకు, సంక్రాంతి పండగలప్పుడు 50% అధికంగా ప్రయాణికుల వద్ద టికెట్ ల రూపంలో వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేసారు.విద్యార్థుల కోసం గత సంవత్సరం రన్నింగ్ లో ఉన్న బస్ ను నడపంలో సిబ్బంది కొరత ఉన్నది అని బుకాయిస్తున్న సంబంధిత అధికారులకు దసరా, సంక్రాంతి పండగలకు అధిక టికెట్ ధరలు పెంచినప్పుడు సిబ్బంది ఎలా దొరుకుతున్నారని అన్నారు.ఈ సోమవారం వరకు నాలుగు రోజుల్లో బస్ సౌకర్యం కలిపించని పక్షంలో నర్సాపూర్ మెదక్ డిపోల దగ్గర విద్యారులతో ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.నర్సాపూర్ మెదక్ రహదారిపైన ధర్నా చేస్తున్న జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాజేందర్ మరియు విద్యార్థులకు స్థానిక ¬× అమరేందర్ రెడ్డి కల్పించుకుని డిపో మేనేజర్ తో మాట్లాడి బస్ సౌకర్యం కల్పిస్తామని మాట ఇవ్వడంతో ధర్నా విరమించారు.

వంగపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

ఆలేరు ఆర్సీ,

అక్టోబరు29/మీడియా టుడే:



రానున్న ఖమ్మం – వరంగల్ – నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఎన్నికలలో బాగంగా యాద గిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఓటు నమోదు ప్రక్రియ విజయవతంగా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు దిశ నిర్దేశం చేసిన మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ బండ నరేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే

శుక్రవారం,అక్టోబర్ 30, 2026

గిరిజన అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

బంజారా భవన్, భవానీమాత, సేవాలాల్ ఆలయాల నిర్మాణానికి రూ.2 కోట్లు



నారాయణఖేడ్: గిరిజన సంక్షేమం, బంజారా సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి భవానీమాత, సేవాలాల్ ఆలయాలు, బంజారా భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరైన నేపథ్యంలో గురువారం ఖేడ్ మండల పరిషత్ కార్యాలయం సమీపంలో నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత డీఈ సంపత్‌కుమార్‌కు శంకుస్థాపనకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా భవన్ నిర్మాణం పూర్తయితే సామాజిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలను భావితరాలకు అందించడం తోపాటు బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించేందుకు ఈ నిర్మాణాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, ఖేడ్ డివిజన్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నెహ్రూ నాయక్, సర్దార్ నాయక్, గిరిజన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు, జహీరాబాద్ నియోజకవర్గ మైనార్టీ నాయకుడు జావిద్ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గానికి చెందిన నాయకులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇండో--శ్రీలంక మైత్రి సేతు సైకిల్ యాత్రకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్: మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 29, 2026



ఇండో--శ్రీలంక మైత్రి సేతు అంతర్జాతీయ సైకిల్ యాత్రలో భాగంగా డిసెంబర్ 22న నిర్మల్ జిల్లాకు చేరుకోనున్న సైక్లింగ్ బృందానికి ఘన స్వాగతం పలికేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాకు చేరుకునే సైక్లింగ్ బృందానికి తగిన వసతి, ఆతిథ్య సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. సైకిల్ యాత్ర ఆదిలాబాద్ జిల్లా వైపు వెళ్లేందుకు అనువైన రూట్ మ్యాప్‌ను రూపొందించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇండో--శ్రీలంక మైత్రి సేతు సైకిల్ యాత్ర వంటి అంతర్జాతీయ కార్యక్రమాలు ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. యాత్ర విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డీఎంహెచ్‌వో రాజేందర్, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, 32వ బెటాలియన్ ఎన్‌సీసీ ప్రతినిధి సంజీవ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

అగ్నిమాపక, నిఘా వ్యవస్థలు పటిష్టంగా ఉండాలి

నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులు, ఔషధ దుకాణాలు, డయాగ్నస్టిక్ కేంద్రాలపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 29, 2026



జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచడంతో పాటు అగ్నిమాపక, నిఘా వ్యవస్థలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి, వైద్య పరికరాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరై సమయపాలన పాటించాలని, ఆసుపత్రుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, ఔషధ దుకాణాలు, రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలకు అనుగుణంగా పనిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోగ నిర్ధారణ పరీక్షల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేసే కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని, ప్రజలకు జన ఔషధి మందులపై అవగాహన కల్పించాలని తెలిపారు. టీబీ వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మెరుగైన వైద్య సలహాలు, నిరంతర పర్యవేక్షణ ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివారు వెంకటాపూర్ లో కొనసాగుతున్న భూ రీ-సర్వే

గ్రామ శివారు హద్దుల గుర్తింపు పూర్తి

మర్కుక్ అక్టోబర్ 29 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో గురువారం భూ రీ-సర్వే ప్రక్రియ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ-భారతి కార్యక్రమంలో భాగంగా గ్రామ శివారు భూముల సరిహద్దులను గుర్తించేందుకు రెండు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాయి. గురువారం శివారు వెంకటాపూర్ గ్రామ సరిహద్దుల సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడుపెదరాలు ఎమ్మె అంజమ్మకు 6లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు29/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధి నివాసి అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నందున ఎమ్మె అంజమ్మకు చికిత్స నిమిత్తం 6,00,000/-ఆరు లక్షల రూపాయల ఖర్చు అయితది అనగానే పేదరికంతో బాధ పడుతున్న కుటుంబసభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకుపోగానే నేనున్నా అండగా అని 6, 00,000/- ఆరు లక్షల రూపాయల (ఎల్ ఓ సీ) లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అందించడం జరిగింది. మా తరుపున ఆ బాధిత కుటుంబం తరుపున ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

సంచలనం సృష్టించిన పాతర్లపాడు హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్టు

అనుభవజ్ఞులైన పోలిస్ అధికారుల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పోరెన్సిక్ ఆధారాలతోదర్యాప్తు.



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :


ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు. వయస్సు 72 సంవత్సరాలు, 31.10.2025 తేదీన తెల్లవారుజామున తన ఇంటి పక్కన ఉన్న కొట్టంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్ మరియు ఫోరెన్సిక్ సైన్స బృందం సహాయంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులకు సంబంధించినవిగా అనుమానిస్తున్న చెప్పులు మరియు కాలి ముద్రలు, ఎరుపు రంగు వస్త్రపు ముక్క, తెలుపు రంగుపై నల్లని గీతలు ఉన్న వస్త్రపు ముక్క, కత్తి కవర్లో పాటు ఇతర భౌతిక ఆధారాలను సేకరించారు. మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, సంఘటనా స్థల పరిస్థితులు మరియు సాక్షుల వాంగ్మూలాలనుకూడాపరిశీలించారు.

సాంకేతిక ఆధారాల విశ్లేషణ

నిందితులను గుర్తించేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో సాంకేతిక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, ఫిర్యాదులో పేర్కొన్న అనుమానితులు, సాక్షులు మరియు ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ఆధారంగా గుర్తించిన మొత్తం 24 మంది వ్యక్తులకు పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు ఖమ్మంలోని గౌరవనీయ 3వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును అనుమతి కోరారు, కోర్టు సమన్లు అందుకున్న వారిలో ఆరుగురు అనుమానితులు స్వచ్ఛందంగా పరీక్షలకు సమ్మతి తెలిపారు. తదనుగుణంగా, 2026 జనవరి నెలలో కర్ణాటక రాష్ట్రం, బెంగళూరులోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల నివేదికలను దర్యాప్తులో సేకరించిన ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించగా, కొన్ని సంబంధితఆధారాలులభించాయి. దర్యాప్తును మరింత బలోపేతం చేసేందుకు గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్ లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ నిపుణుల సహాయం కోరారు. ఆరుగురు సభ్యులతో కూడిన నిపుణుల బృందం ఖమ్మంకు వచ్చి ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా లభించిన సమాచారాన్ని కేసులో అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించారు. దర్యాప్తులో సేకరించిన భౌతిక మరియు సాంకేతిక ఆధారాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నిందితుల వివరాలుఎ - 1) బోడపట్ల శ్రీనివాసరావు అలియాస్ మెంటల్ శ్రీను, తండ్రి: పుల్లయ్య (లేట్), వయస్సు: 34 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: మేస్త్రీ పని, నివాసం: మాలముత్యాలమ్మ సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.ఎ -2) నూకల లింగయ్య, తండ్రి: సైదులు (లేట్), వయస్సు: 43 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: వ్యవసాయం, నివాసం: చావడి సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.ఎ -3) మల్లారపు లక్ష్మయ్య, తండ్రి: రామయ్య (లేట్), వయస్సు: 24 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: పెయింటర్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.ూా-4) కార్లపూడి ఉదయ్ కుమార్ అలియాస్ రుక్మాన్ కుమార్. తండ్రి ఆదినారాయణ, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మాల, వృత్తి: పెయింటింగ్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం. నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు1. నేరానికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న రెండు కత్తులు. 2. నిందితులు రెక్కీ నిర్వహించే సమయంలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న నాలుగు సెల్ ఫోన్లు. దర్యాప్తులో పాల్గొన్న అధికారులు1. పర్యవేక్షణ మరియు దర్యాప్తు బృందంస్. సారంగపాణి, ఏసీపీ , వైరా దర్యాప్తుపై సమగ్ర పర్యవేక్షణ అధికారి. వై. వెంకట ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వైరా దర్యాప్తు అధికారి. వీరేందర్ మరియు జి. నరేష్. సబ్ ఇన్స్పెక్టర్లు ఆఫ్ పోలీస్ సహాయ దర్యాప్తు అధికారులు, దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన వైరా ఏసీపీ ఎస్. సారంగపాణి, వైరా సీఐ వై. వెంకట ప్రసాద్ మరియు బృందంలోని ఇతర అధికారులను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి, వారికి రివార్డులు అందజేశారు.

నా కడుపు నిండితే చాలు మిగతావారి సంగతి తర్వాతే!

గోధుమపిండి కోసం కోతి ఆరాటం.. మనుషుల స్వార్థాన్ని గుర్తుచేస్తున్న దృశ్యం!



జగదేవ్‌పూర్, అక్టోబర్ 29 (మీడియా టుడే):

తన కడుపు నిండితే చాలు.. మిగతావారి సంగతి తర్వాతే అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఓ కోతి తీరు జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఆసక్తికరంగా మారింది. ఓ హోటల్‌లో వ్యర్థంగా డ్రమ్ములో వేసిన గోధుమపిండిని తింటున్న కోతి.. ఇతర కోతులను దగ్గరకు రానివ్వకుండా అడ్డుకుంటోంది. దొరికిన ఆహారాన్ని తాను మాత్రమే తినాలన్నట్లుగా ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. 'నా కడుపు నిండితే చాలు.. ఇతరుల సంగతి తర్వాతే' అన్నట్లుగా ఉన్న ఈ దృశ్యం పలువురిని ఆలోచింపజేస్తోంది. తమ అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ, ఇతరుల పరిస్థితిని పట్టించుకోని మనుషుల స్వార్థపు ధోరణులను ఈ ఘటన గుర్తుచేస్తోంది. మూగజీవి ప్రవర్తనలో కనిపించిన ఈ తీరు.. మనుషులు తమ ఆలోచనా విధానాన్ని ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలనే సందేశాన్ని ఇస్తున్నట్లుగా ఉంది.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించాలి

స్పోర్ట్స్ అరీనాలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ పట్టణం: గ్రామీణం:మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 29, 2026

జిల్లాలోని విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలని, స్పోర్ట్స్ అరీనాలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ నిర్మల్ పట్టణ, గ్రామీణ మండలాల్లో విస్తృతంగా పర్యటించి వివిధ సంస్థలు, అభివృద్ధి పనులను పరిశీలించారు. సోఫీనగర్‌లోని బాలికల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల వసతిగృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెరుగైన భద్రతతోపాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ పరీక్షల సమయానికి సిలబస్ పూర్తిచేయడంతోపాటు, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఎంఈసీ విభాగం విద్యార్థులతో మాట్లాడి విద్య, భోజనం, వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో బోర్డుపై లెక్కలు చేయించి, ప్రతిభ కనబరిచిన వారిని అభినందించి పెన్నులను బహుమతిగా అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారి నుంచి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యనగర్‌లోని స్పోర్ట్స్ అరీనాను పరిశీలించిన కలెక్టర్, క్రీడాకారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, క్రీడలు ఆడేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. షటిల్ బ్యాడ్మింటన్, పికిల్‌బాల్ కోర్టుల పరిసరాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు. మహాలక్ష్మీవాడ సమీపంలోని అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, జంతువుల స్టెరిలైజేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఖానాపూర్, భైంసా ప్రాంతాల్లోనూ అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డంప్ యార్డును పరిశీలించిన కలెక్టర్, తడి, పొడి చెత్త వేర్పాటు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. గండిరామన్న నుంచి కమలానగర్ వరకు చేపడుతున్న అటవీ, రెవెన్యూ భూముల రీ-సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అటవీ, రెవెన్యూ శాఖల భూముల హద్దులను స్పష్టంగా గుర్తించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ భూముల సరిహద్దుల నిర్ధారణకు, భవిష్యత్తులో వివాదాల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ఈ పర్యటనలో డివిఎహెచ్ఓ సురేష్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ డీఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో నివారా హోమ్ ఫైనాన్స్ నూతన శాఖ ప్రారంభం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29

కరీంనగర్, జిల్లాహుజూరాబాద్ పట్టణంలో నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నూతన శాఖను గురువారం ఘనంగా ప్రారంభించారు. సంస్థ స్టేట్ హెడ్ వెంకట్ శర్మ,ఆర్ఎస్ఎం పొదిల గోపీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన శాఖను ప్రారంభించారు. హుజూరాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డులో, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతన శాఖను ఏర్పాటు చేశారు. ఈ శాఖ ద్వారా స్థానిక ప్రజలకు గృహ రుణ సేవలు మరింత చేరువ కానున్నాయి. సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి సంస్థ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. నూతన శాఖ ప్రారంభంతో హుజూరాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలకు గృహ రుణ సేవలు పొందేందుకు మరింత సౌకర్యం కలగనుంది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం బొల్ల మహేష్, ఏసీఎం హరీష్, బ్రాంచ్ మేనేజర్ రాంకీ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

- మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆర్థిక సహకారంతో యువతకు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ
-టాస్క్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ
- శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అవకాశాలు
-- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



మహబూబ్ నగర్, అక్టోబర్ 29(మీడియా టుడే):-

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్హతలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆర్థిక సహకారంతో, నగరంలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందిన 50 మంది విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. యువతలో నైపుణ్యాలను పెంపొందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టాస్క్ సంస్థ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడటంతో పాటు, వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మారుతున్న కాలానికి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రస్తుత శిక్షణతోనే ఆగిపోకుండా, మరింత ఉన్నత స్థాయి కోర్సులు అభ్యసిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు. టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు 45 రోజుల పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాల్లో శిక్షణ అందించినట్లు తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు, శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు. యువతలోని ప్రతిభను గుర్తించి, దానికి తగిన శిక్షణ అందించడం ద్వారా వారిని ఉద్యోగాలకు సిద్ధం చేయవచ్చని తెలిపారు. మహబూబ్‌నగర్ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ, తమ ప్రతిభకు తగిన ఉద్యోగాలను సాధించి కుటుంబాలకు, సమాజానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. నైపుణ్యమే విజయానికి పునాది.. శిక్షణే ఉపాధికి మార్గం అనే లక్ష్యంతో యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్న టాస్క్ సంస్థ, మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, టాస్క్ సంస్థ ఇన్‌ఛార్జి సిరాజ్, కోఆర్డినేటర్ సతీష్, మాజీ కౌన్సిలర్ శరత్ చంద్ర, మహ్మద్ రియాజుద్దీన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 29 (మీడియా టుడే ప్రతినిధి)



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు ఈరోజు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ కంచి మహేందర్ యాదవ్ గారి ఆహ్వానం మేరకు మొయినాబాద్‌లోని జీపీఎల్ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ వేడుకతో పాటు, ఆల్విన్ కాలనీలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను అభినందించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. వారి జీవిత ప్రయాణం ప్రేమానురాగాలతో సాగుతూ నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు ఆకాంక్షించారు.

సగర (ఉప్పర) కులాన్ని బీసీ గ్రూప్ మార్పు అధ్యయనంలో చేర్చినందుకు బీసీ కమిషన్‌కు కృతజ్ఞతలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29



ఖైరతాబాద్,తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్, సగర (ఉప్పర) కులాల గ్రూప్ మార్పు అంశంపై రాష్ట్ర బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేపట్టడం పట్ల సగర (ఉప్పర) కుల సంఘాల నాయకులు, పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. సగర (ఉప్పర) కులాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని సుదీర్ఘకాలంగా చేస్తున్న వినతులను కమిషన్ పరిశీలనలోకి తీసుకోవడంపై ధన్యవాదాలు తెలిపారు. ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అధ్యక్షతన ఇటీవల నిర్వహించిన సమావేశంలో... సగర కుల గ్రూప్ మార్పు అంశాన్ని సమగ్ర నివేదికలు, క్షేత్రస్థాయి అధ్యయనాల ఆధారంగా పరిశీలించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సగర (ఉప్పర) హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో.. సగర కుల పెద్దలు బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, ఇతర సభ్యులను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. సగర (ఉప్పర) కులస్తుల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి తమ కులానికి తగిన న్యాయం చేయాలని కోరారు. అన్ని రకాల ఆధారాలను పరిశీలించి, బీసీ-డీ నుండి బీసీ-ఏ గ్రూప్‌లోకి మారుస్తూ సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కమిషన్ చేపట్టిన ఈ అధ్యయనం సగర కుల ప్రజల ఆశలకు, హక్కుల సాధనకు దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కమిషన్ చైర్మన్‌ను కలిసిన వారిలో సగర కుల నాయకులు అజ్జకోలు హరీష్ సాగర్, నీరడి భూపేష్ సాగర్, బంగారు నరసింహ సాగర్, దిండి రామస్వామి, గోపాల్ సాగర్ తదితరులు ఉన్నారు.

సురక్షిత్ బచ్పన్ అభియాన్ బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం 2012పై దేశవ్యాప్త పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమం

నా బాల్య వివాహం వద్దు నా బాలలపై దోపిడీ వద్దు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (అక్టోబర్ 29)

జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గద్వాల పట్టణంలోని వివిధ పాఠశాలల్లో బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012 (గూజూూ ూూ, 2012), బాల్య వివాహాల నివారణ బాలలపై జరిగే వేధింపులు దోపిడీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించరూ ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం, బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు బాలలపై జరిగే లైంగిక నేరాలను నివారించడం,అలాగే పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా వెల్లడించేలా ప్రోత్సహించడం అని అన్నారు గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి టి. లక్ష్మి అదనపు సీనియర్ సివిల్ జడ్జి-కమ్-అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, గద్వాల హాజరయ్యారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, ప్రతి బాలిక తన విద్యను కొనసాగిస్తూ తన లక్ష్యాలను సాధించే అవకాశం పొందాలని తెలిపారు.బాలలపై లైంగిక వేధింపులు, దోపిడీ ఇతర నేరాలను అరికట్టడానికి పోక్సో చట్టం, 2012 ద్వారా రక్షణ కల్పించబడుతుందని వివరించారు.ఎవరైనా వేధింపులకు గురిచేసినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం సభ్యురాలు శ్రీమతి శిరీష, బాలల సంక్షేమ కమిటీ (జజెజ) సభ్యురాలు శ్రీమతి పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జహరుద్దీన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.అదేవిధంగా గద్వాల లోని అక్షర కాన్సెప్ట్ స్కూల్, ప్రగతి విద్యానికేతన్,లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి జి.నిష్కా పాత్రుడు కార్యదర్శి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల రక్షణ అనేది కుటుంబం, పాఠశాల మరియు సమాజం యొక్క సమిష్టి బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహాలు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకం కలిగించడమే కాకుండా వారి విద్యాపకాశాలను కూడా దెబ్బతీస్తాయని వివరించారు. బాల్య వివాహాల గురించి తెలిసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.అలాగే, బాలలపై లైంగిక వేధింపులు మరియు ఇతర దోపిడీ చర్యలు తీవ్రమైన నేరాలని, పిల్లలు తమకు ఎదురయ్యే అనుచిత ప్రవర్తనను దాచిపెట్టకుండా విశ్వసనీయమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. పోక్సో చట్టం, 2012 మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీఓ శ్రీ నరసింహులు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య న్యాయ సహాయ రక్షణ న్యాయవాది (జష్ణఅవట ూవస్ఫుశ్రీ ూఅఽ ణవటవఅఎవ జశీబఅంవశ్రీ) వి. రాజేందర్ డిప్యూటీ న్యాయ సహాయ రక్షణ న్యాయవాది (ణవజూట్ఎ ూవస్ఫుశ్రీ ూఅఽ ణవటవఅఎవ జశీబఅంవశ్రీ) బి.శ్రీనివాసులు ముఖ్య వక్తలు గా హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీమతి సంధ్యారాణి,శ్రీమతి రాజేశ్వరి,గోనుపాడు సర్పంచ్, ఉపసర్పంచ్, పారా లీగల్ వాలంటీర్ దేవప్రసాద్, ఉపా ధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో 'ఇందిరమ్మ' ఇళ్ల మాయాజాలం:వివాదాస్పద భూమిలోనే మంజూరు

ప్రొసీడింగ్స్‌కోర్టు ఇంజంక్షన్ ఆదేశాలున్నా ఖాతరు చేయని వైనం

భూమిపై హక్కు పత్రాలు లేకున్నా సాంక్షన్ ఎలా అయ్యిందిపక్కవారి రిజిస్ట్రేషన్ స్థలాన్నీ వదలకుండా నిర్మాణాలు

చేతులెత్తేసిన పురపాలక యంత్రాంగం,నోటీసులకే పరిమితంలి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29

హుజూరాబాద్,అర్హులైన నిరుపేదలకు పక్కా గూడు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కొందరు స్వార్థపరులు, కొందరు అధికారుల ఉదాసీనత నీరుగారుస్తున్నాయి. హుజూరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డులో న్యాయస్థానం ఇంజంక్షన్ ఉత్తర్వులు అమల్లో ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం, దాన్ని అడ్డం పెట్టుకుని పక్కవారి స్థలంలోనూ నిర్మాణాలు చేపడుతుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పత్రాలు లేవు.. పరిశీలన శూన్యం!స్థానిక 9వ వార్డులోని వివాదాస్పద సర్వే నంబర్ స్థలంపై గతంలోనే న్యాయస్థానం ఇంజంక్షన్ (యథాతథ స్థితి) ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ లేదా పురపాలక రికార్డులను పరిశీలిస్తే ప్రస్తుతం అక్కడ నిర్మాణం చేపడుతున్న సదరు మహిళ పేరు గానీ, ఆమె కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లు గానీ నమోదు కాలేదు. ఎలాంటి యాజమాన్య హక్కు పత్రాలు లేని పరాయి స్థలంలో ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్స్ ఎలా మంజూరయ్యాయన్నది అంతుచిక్కడం లేదు. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఏ డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేశారు? క్షేత్రస్థాయి విచారణ చేయకుండా ఏ అధికారి ధ్రువీకరించారు? మంజూరు పత్రాలు జారీ చేసిన అధికారులను ఎవరు తప్పుదోవ పట్టించారనే విషయాలు నిగ్గుతేలాల్సి ఉంది.రిజిస్ట్రేషన్ స్థలంలోకి చొరబాటు.. బాధితుల ఆవేదనకోర్టు ఆదేశాలను పక్కనబెట్టడమే కాకుండా, పక్కనే చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లోకి చొచ్చుకెళ్లి పిల్లర్లు వేసి భవన నిర్మాణ పనులు వేగవంతం చేశారు. తమ కష్టార్జితంతో కొనుగోలు చేసుకున్న రిజిస్ట్రేషన్ స్థలం కళ్లెదుటే ఆక్రమణకు గురవుతోందని బాధితులు ఆధారాలతో పురపాలక కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది.కమిషనర్ సమాధానంపై విస్మయం: కూల్చలేం..నోటీసులిచ్చాం'ఈ అక్రమ నిర్మాణంపై పురపాలక కమిషనర్‌ను వివరణ కోరగా నిర్లక్ష్యపు సమాధానం ఎదురైంది. "ప్రస్తుతం అది ఇందిరమ్మ ఇళ్లు పేరుతో నమోదై ఉంది.. దాన్ని మేము తొలగించలేం. మా నిబంధనల ప్రకారం రెండు నోటీసులు జారీ చేశాం" అని దాటవేశారు. అంతేకాకుండా, ఆ మొత్తం స్థలం నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ)లో ఉందని పేర్కొన్నారు. స్థలమే నిషేధిత జాబితాలో ఉన్నప్పుడు సర్కారు ఇంటికి జియో ట్యాగింగ్ ఎలా జరిగింది? ప్రొసీడింగ్స్ ఎలా జారీ చేశారనే ప్రశ్నలకు అధికారుల వద్ద పొంతనలేని సమాధానాలు వస్తున్నాయి. నిర్మాణం పూర్తయ్యేంత వరకు నోటీసుల పేరుతో కాలయాపన చేస్తారా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.సమగ్ర విచారణకు డిమాండ్ఇందిరమ్మ పథకం పేరుతో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి, పక్కవారి రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమిస్తున్న వ్యవహారంపై జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. తప్పుడు పత్రాలతో ఇళ్లు మంజూరు చేయించిన బాధ్యులపై విచారణ జరిపి, తక్షణమే అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గంగాధర సర్పంచ్ భర్త బెదిరింపులపై గ్రామస్తుల ఆగ్రహం

పురుగుల మందు డబ్బాతో యువకుడి ఆత్మ హత్యాయత్నం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 29

కరీంనగర్ జిల్లా గంగాధర గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్, గ్రామస్తుల మధ్య నెలకొన్న వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సర్పంచ్ భర్త తమను కేసుల పేరుతో బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు డబ్బా పట్టుకుని ఆత్మలిహత్యాయత్నానికి ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అప్రమత్తమైన పోలీసులు అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. మరోవైపు సర్పంచ్ రాజీనామా చేయాలంటూ గ్రామస్తులు నినాదాలుచేశారు .గ్రామపంచాయతీ వద్ద వాగ్వాదం.. వివరాల్లోకి వెళ్తే.. గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్, గ్రామస్తుల మధ్య ఓ అంశంపై వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సర్పంచ్ భర్త తమపై పలుమార్లు కేసులు పెడతానంటూ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.పురుగుల మందు డబ్బాతో యువకుడి ఆత్మహత్యాయత్నం... వివాదం నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు డబ్బా పట్టుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. మరికొందరు యువకులు కూడా అదే విధంగా ప్రయత్నించడంతో అక్కడ ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది.ఎ ంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఓ యువకుడు పురుగుల మందు సేవించేందుకు ప్రయత్నించడంతో అక్కడున్నవారు ఆందోళనకు గురయ్యారు. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.సర్పంచ్ రాజీనామా చేయాలని నినాదాలు... ఈ ఘటనతో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు గ్రామపంచాయతీ వద్దకు చేరుకున్నారు. సర్పంచ్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. సర్పంచ్ భర్త తమను కేసుల పేరుతో బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు వేసి గెలిపించింది ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడానికేనా అంటూ ప్రశ్నించారు.రంగంలోకి దిగిన పోలీసులు... గ్రామపంచాయతీ వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు. యువకుడి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులు, గ్రామపంచాయతీ వద్ద జరిగిన వివాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక గ్రామసభలో

మండల వ్యవసాయ శాఖ అధికారిణి : అంజనీదేవి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 29

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనిఅరూర్ గ్రామంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకురాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణం వేడెక్కడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని తద్వారా రైతులందరూ సామూహికంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను పండించాలని సూచించడం జరిగింది. వచ్చే సంవత్సరం వానాకాలం వరకు ఇదే పరిస్థితి ఉన్నందున రైతులందరూ ముందు జాగ్రత్తగా నీటిని పొదుపు చేసి వాడుకోవాలని సూచించడం జరిగిందిఒక ఎకరా వరి పండించే నీటితో 3-4 ఎకరాల వరకు ఆరుతడి పంటలను పండించవచ్చని వారు వివరించారు.ముఖ్యంగా అధిక నీటితో పండే వరి సాగునీ తగ్గించి ప్రత్యామ్నాయ పంటలయిన పెసర, మినుము, నువ్వులు,కుసుమ,రాగి, సజ్జ, కూరగాయలు వంటి తక్కువ కాలంలో చేతికొచ్చే ఆరుతడి పంటలను పండించుకోవచ్చనీ వివరించడం జరిగింది.అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ముసగ మరియు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, ఏఇవో రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలయ్య, వివిధ శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

క్రాస్ కంట్రీ 10కే రన్నింగ్‌లో

ప్రబుదాస్‌కు ద్వితీయ స్థానం

యూనివర్సిటీ గేమ్స్‌లో సత్తా చాటిన ప్రబుదాస్



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29(మీడియా టుడే న్యూస్)

యూనివర్సిటీ గేమ్స్‌లో భాగంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా నిర్వహించిన క్రాస్ కంట్రీ 10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లో కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ విద్యార్థి బొమ్మరబోయిన ప్రబుదాస్ ద్వితీయ స్థానం సాధించాడు.ఈ పోటీల్లో ప్రబుదాస్ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచి కళాశాలకు, తన స్వగ్రామానికి మంచి పేరు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు ప్రబుదాస్‌ను అభినందించారు.ప్రబుదాస్ ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం, దేవానగర్ గ్రామానికి చెందినవాడు. అతని తల్లిదండ్రులు సమ్మయ్య, కోమల. క్రీడలపై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎం ఇలాకాలో బుల్డోజర్ల గర్జన: కోస్గిలో ముందస్తు సమాచారం లేకుండా బాలికల హాస్టల్ ప్రహరీ కూల్చివేత



కోస్గి మీడియా టుడే అక్టోబర్ 29:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి మున్సిపాలిటీలో అధికారులు మరోసారి బుల్డోజర్లతో విరుచుకుపడ్డారు. స్థానిక బాలికల హాస్టల్ భద్రతా ప్రహరీ గోడను మున్సిపల్ అధికారులు జేసీబీలతో అకస్మాత్తుగా కూల్చివేయడం తీవ్ర కలకలం రేపింది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, సరైన ప్రణాళికలు ప్రకటించకుండా ఈ చర్యకు పూనుకోవడంపై స్థానికంగా సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ కూల్చివేతపై హాస్టల్ సిబ్బంది మాట్లాడుతూ.. తమకు కనీసం ఎలాంటి ముందస్తు సమాచారం లేదా నోటీసులు కూడా ఇవ్వకుండానే అధికారులు జేసీబీలతో వచ్చి గోడను పడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో కోస్గి పరిధిలో వరుసగా జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు ఇతర కూల్చివేతల నేపథ్యంలో తాజా ఘటనపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ప్రజా ప్రయోజనాల పేరిట ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై స్థానిక నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే ఉన్నఫళంగా హాస్టల్ గోడను కూల్చివేయడంపై తక్షణమే వివరణ ఇవ్వాలని, విద్యార్థినుల భద్రతకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

రాయికల్-మీడియా టుడే-


అక్టోబర్ 29:



భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంబ అధి కారులకు సూచించారు. రాయికల్ తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్, భూభారతి, ప్రజావాణి, రీసర్వే, భూ సమస్యలు, మీసేవా సమస్యలు మొదలైన వాటి గురించి ఆరా తీశారు. మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని, ధరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాయికల్ మండల పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులు అడిషనల్ కలెక్టర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. మువ్వల సంజీవ చారి, తోగిటి గోపి, దురిశెట్టి రంగయ్య, ఆంజనేయులు, తుమ్మనపల్లి శ్రీనివాస్, తోగిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పంటల పరిశీలన



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 29:

రాయికల్ మండలం ఆలూరు గ్రామంలోని పంట పొలాలు, కూరగాయల తోటలను గురువారం పోలాస శాస్త్రవేత్తలు పరిశీలించారు. పసుపులో ఆకు మచ్చ తెగులు నివారణకు కార్బెండాజిమ్, మంకోజెబ్ 500గ్రా/లి ఎకరానికి పిచికారి చేయాలని....మొక్కజొన్నలో రబ్బరు పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 60 మి.లి ఎకరానికి పిచికారీ చేయాలని...టమాటోలో వైరస్ తెగులు,తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 400 మి.లి ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్రవేత్తలు డాక్టర్ రాజేష్, డాక్టర్ ఎల్లగౌడ్, డాక్టర్ స్వాతి, సర్పంచ్ నల్లాల స్వామి, రైతులు ఆకుల నర్సారెడ్డి, ఆకుల లక్ష్మినారాయణ, మెక్కొండ రాంరెడ్డి, మెక్కొండ రాజకుమార్, నల్లాల తిరుపతి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ మహారాజా ఆదర్శ రైతు అవార్డు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 29:
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రైతు జగడం అనంతస్వామి కిసాన్ మహారాజా ఆదర్శ రైతు అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో మై విలేజ్ యాప్, వైజ్ టివి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జగిత్యాల జిల్లా నుంచి జగడం అనంతస్వామిని కిసాన్ మహారాజా ఆదర్శ రైతు అవార్డుతో సత్కరించారు. మై విలేజ్ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 29:
రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఎలక్ట్రీషియన్ గడ్డం భూమయ్య విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గాయపడ్డారు. జగిత్యాల సివిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భూమయ్యను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని... మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. వీరి వెంట డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య, సర్పంచ్ మోహన్, కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు భూమేష్, విష్ణు తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 29:
ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని హస్త కళల ప్రోత్సాహక అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని కుమ్మర శాలివాహన సంక్షేమ సేవా సంఘంలో గురువారం హస్త కళల సేవా కేంద్రం ఆధ్వర్యంలో హస్తకళాకారులకు వివిధ శాఖాపరమైన పథకాలు వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హస్త కళాకారులకు పెహచాన్ గుర్తింపు కార్డు నమోదు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సహాయం, ప్రదర్శనలు, ముద్రా రుణాలు, బీమా, సంక్షేమ పథకాలు, అవార్డులు, పింఛను ప్రయోజనాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారి ఉప్పలూటి వినయ్ కుమార్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ, జిల్లా యూత్ అధ్యక్షులు చింతకింది నరేష్, ప్రధానకార్యదర్శి గంగాధరి సురేష్, సంఘం పట్టణ అధ్యక్షుడు కొత్తపెల్లి హన్మండ్లు, ఉపాధ్యక్షుడు కొత్తపెల్లి ప్రసాద్, కార్యదర్శి వినోద్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 29:
రాయికల్ మండలం ధర్మాజిపేట గ్రామంలో దళిత యువకులపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మార్వాడి సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల రవీందర్, ఉత్తర తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్, కేపీపీఎస్ నాయకుడు కొంపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి జరిగింది



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 29:
కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తాట్లవాయి గ్రామ అభివృద్ధి జరిగిందని బిజెపి నాయకులు అన్నారు. రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో బుధవారం జరిగిన మహిళా సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్...10సంవత్సరాలలో ఎంపీ అరవింద్ మా ఊరికి ఏమి చేయలేదని అనడం సరికాదన్నారు. గురువారం బిజెపి నాయకులు మాట్లడుతూ మహిళా సంఘం భవనం, రాముని గుడికి వేసిన సిసి రోడ్డు, రేషన్ బియ్యం, ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి నిధులు, గ్రామ గోదం, ఇందిరమ్మ ఇండ్లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు, వివిజి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం... ఇవాన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తున్న విషయం సర్పంచ్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు డాక్టర్ బనావత్ తిరుపతి నాయక్, ఎస్టి మోర్చా మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ హపవత్ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్, సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, ఉపసర్పంచ్ రంజిత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శేఖర్, పల్లికొండ రవి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తొలగించే వరకు నా పోరాటం ఆగదు

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్






మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 29
జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపడుతున్న పాదయాత్రకు ప్రజలు నిరాజనం పడుతున్నారు. ఈ యాత్ర మూడో రోజు కీసరలో ప్రారంభమై చీర్యాల గ్రామానికి చేరుకుని , ప్రధాన కూడలి వద్ద వివేకానంద విగ్రహానికి పూలమాల వేశారు. తనకు గ్రామం లోని బిజెపి నాయకులు,ప్రజలు ఘన స్వాగతం పలికి, డంపింగ్ యార్డ్ వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తో పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, డంపింగ్ యార్డ్ తొలగించేంతవరకు తన పోరాటం ఆగదని తెలిపారు. తను చేస్తున్న పోరాటంలో ప్రజలు అంది స్తున్న ఆదరణ చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమలరెడ్డి, కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కష్టాలు.. కన్నీళ్లు!



న్యూస్ నెట్వర్క్): పెనుగాలుల ఘోష తగ్గింది. వానల హోరు నెమ్మదించింది. అయినా, 'అర్నబ్' సృష్టించిపోయిన బీభత్సం నుంచి మాత్రం రాష్ట్రం ఇంకా కోలుకోలేదు. ఎల్నినో ప్రభావంతో ఈసారి పంట దిగుబడి తగ్గుతుందనే దిగులు తీరుతుందని అన్నదాతలు ఆశించారు. కానీ, వారి ఆశలను తుఫాను నిండా ముంచేసింది. తుఫాను తీరం దాటిందిగానీ, పంట పొలాల్లోకి భారీగా వచ్చి చేరిన నీరు ఇప్పటికీ విడవలేదు. తుఫాను ప్రభావంతో ఉత్తరాంధ్రలో ప్రమాదకరంగా పొంగి పొర్లిన వాగులు, గెడ్డలు గ్రామాల్లోకి, పంట పొలాల్లోకి పారాయి.దీంతో చేనేదో, ఊరేదో తెలియని పరిస్థితి! పై రాష్ట్రాల నుంచి వచ్చిపడుతున్న వరదతో నదులు ఉగ్రరూపం దాల్చుతుండటంతో గురువారం కూడా పలు గ్రామాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. చేతికొచ్చే దశలో వరిపంట లక్షలాది హెక్టార్లలో నీట మునగడంతో అన్నదాతలు కుమిలిపోతున్నారు. 3లక్షల హెక్టార్లకుపైగానే వరి దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఉభయగోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్లు వేల సంఖ్యలో పడిపోయాయి. గాలులు తగ్గడం, వర్షం లేకపోవడంతో శిబిరాల్లోని బాధితులు స్వస్థలాలకు వెళుతున్నారు పశ్చిమ గోదావరి జిల్లా : 261 గ్రామాల్లో 1.83 లక్షల ఎకరాల్లో వరి పంట నేలపాలైంది. ఉద్యాన పంటలకు సంబంధించి 52 గ్రామాల్లో దాదాపు 810 ఎకరాల్లో కొబ్బరి, అరటి, బొప్పాయి, పసుపు, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లింది. 4,720 ఎకరాల్లో ఆక్వా చెరువులు దెబ్బతిన్నాయని అంచనా వేశారు. దీనివల్ల నష్టం 70.46 కోట్లు ఉండవచ్చునని భావిస్తున్నారు.శ్రీకాకుళం: బాహుదా నదితోపాటు భీమ సముద్రం, పద్మాపురం గెడ్డలు పొంగి ప్రవహిం చడంతో 21,590.64 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. అత్యధికంగా 21,538.64 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లగా, మందస, రణస్థలం మండలాల్లో 52 హెక్టార్లలో పత్తి పంట దెబ్బతింది. 383.80 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. 245.765 కిలోమీటర్ల మేర ఆర్అండ్బీ రోడ్లు పాడవ్వగా.. 32 భారీ వృక్షాలు నేలకూలాయి .విజయ నగరం: 211 కిలోమీటర్లకుపైగా రహదారులు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. 298 విద్యుత్ స్తంభాలు నేలకొరగగా, 51 ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయి. తిమ్మరాజు చెరువుకు గండి పడటంతో వరి పొలాలు మునిగి పోయాయి. సారిక-జొన్నవలస మధ్య రాకపోకలు స్తంభించాయి. భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయానికి వెళ్లే బీటీ రహదారి పలుచోట్ల కోతకు గురై పగుళ్ళు ఏర్పడ్డాయి. 3,143 హెక్టార్లలో వరి, ఎనిమిది హెక్టార్లలో జొన్న, 24 హెక్టార్లలో పత్తిపంట దెబ్బతిన్నదని, రహదారుల నష్టం రూ.62 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లా: పాలకొండలో ఓనిగెడ్డ, రావాడగెడ్డ, జంపరకోటగెడ్డలు ఉప్పొంగ డంతో పొలాలు నీటమునిగాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో 365 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్శాఖకు రూ.28 లక్షలు, ఆర్అండ్బీ శాఖకు రూ.80 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా.అనకాపల్లి: 3,139 హెక్టార్లలో వరి, సుమారు 19 హెక్టార్లలో చెరుకు నీట మునిగింది. మొత్తం 9,089 మంది రైతులు నష్టపోయారు. ఈదురుగాలులకు జీడి, మామిడి, కొబ్బరి చెట్లు నేలకొరిగాయి. అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ నష్టాన్ని నమోదుచేస్తున్నారు .ఏలూరు జిల్లా : 40,440 ఎకరాల్లో వరి దెబ్బతింది. ఇప్పటికీ 38,771 ఎకరాల్లో పంట ముంపులోనే ఉంది. 243 గ్రామాలకు చెందిన 19,343 మంది రైతులు పంటలు నష్టపోయారు. గాలులు తీవ్రతకు 440ఎకరాలకు పైగా ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. భారీవర్షాల కారణంగా 259.127 కిలోమీటర్లు మేర ఆర్అండ్బీ రహదారులు దెబ్బతిన్నాయని, దీనినష్టం రూ.168.84 కోట్లు వరకు ఉంటుందని అంచనా వేశారు. జిల్లాలో ఇంకా చాలా మంది పల్లపు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలలోనే ఉన్నారు.చకచకా సహాయక చర్యలు.. 'అర్నబ్' అపారంగా దెబ్బతీసిన పశ్చిమ గోదావరి జిల్లాలో రహదారులపై విరిగిపడిన చెట్లను తొలగిస్తున్నారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరి స్తున్నారు. గడిచిన మూడు రోజులుగా బిక్కుబిక్కుమంటూ గడిపిన తీర ప్రాంతవాసులు గురువారం ఊపిరి పీల్చుకున్నారు. గాలులు తగ్గడం, వర్షం లేకపోవడంతో వాతావరణం సాధారణ స్థితికి వచ్చింది. నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని సముద్ర శాంతించింది. పునరావాస కేంద్రాల నుంచి గ్రామస్థులు ఇళ్లకు తిరిగి వెళ్లారు. రాకపోకలు పునరుద్ధరి ంచడంతో రోడ్లు సందడిగా కనిపించాయి. ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది సహకారంతో చెట్ల తొలగింపు పనులను వేగవంతం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని జమ్ముడుగూడ జంక్షన్, మేకవ, పులిపుట్టి మార్గాల్లో చెట్లు కూలిపోవడంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తొలగింపు చర్యలు చేపట్టాయి. శ్రీకాకుళం జిల్లాలో జాతీయ రహదారిని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకొని ఎక్కడి లారీలు, బస్సులు, ఇతర వాహనాలు అక్కడే నిలుపుదల చేసి ప్రమాదం జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. ఒడిశాలోని సుర్లారోడ్, పలాస వద్ద లక్ష్మిపురం టోల్ప్లాజా నుంచి వాహనాల రాకపోకలు నిలిపేశారు. జిల్లా రెవెన్యూ, పోలీసు యంత్రాంగం బాహుదా నదీ ప్రవాహ ప్రాంతంలో రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లించే చర్యలు చేపడుతున్నారు.

పెరిగిన విద్యుత్ డిమాండ్



, కరీంనగర్ : ఎల్నినో కారణంగా విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. వరి, పత్తి చివరి తడికి రావడంతో బోర్లు, వ్యవసాయబావుల వినియోగం పెరిగి విద్యుత్కు డిమాండ్ ఏర్పడింది. సెప్టెంబరు మాసంలో అత్యధికంగా 1456.48 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు 10 నుంచి 11 మిలియన్ యూనిట్ల వినియోగం ఉంటుంది. సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఈ వినియోగం 377 మిలియన్ యూనిట్లకు పెరగడంతో విద్యుత్శాఖ సరఫరాకు ఆటంకాలు కలుగకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. అత్యధిక విద్యుత్ వినియోగంతో ఇతరత్రా కారణాలతో కాలిపోతున్న ట్రాన్స్ఫార్మర్లను మరమ్మతులు చేయడమే కాకుండా కొత్త ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పే విషయంలో దృష్టిసారించింది. ఎల్నినో కారణంగా విద్యుత్ కొరత ఏర్పడకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.చివరి తడికి నీటి కోసం..జిల్లాలో 2.66 లక్షల ఎకరాల్లో వరి, 50వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగగా ఇప్పుడు వాటికి చివరిసారి నీరందించాల్సిన దశకు చేరుకున్నాయి. సెప్టెంబరు, అక్టోబరులో ఈ పంటలకు నీరు ఎక్కువగా అవసరమై ఆయకట్టు ప్రాంత రైతులు కూడా వ్యవసాయబావులు, బోరుబావులపైనే ఆధారపడ్డారు. దీంతో జిల్లాలో విద్యుత్ వినియోగం పెరిగింది. జిల్లాలో 5.76 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా వీటిలో 3,96,200 గృహవిద్యుత్, 1,03,970 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. రెండు నెలలుగా వ్యవసాయానికి నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీలకు పెరగడంతో వేసవిని తలపించేలా పరిస్థితులు మారాయి. గృహావసరాలకు, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగి సెప్టెంబరు మాసంలో 377 మిలియన్ యూనిట్ల విద్యుత్ను వినియోగించారు. అర్నాబ్ తుఫాన్ కారణంగా ఆరు రోజులుగా వాతావరణ పరిస్థితులు మారి వాతావరణం చల్లబడడంతో ఇళ్లలో ఏసీలు, ఫ్యాన్ల వినియోగం తగ్గిపోయింది. పొలాలు కోతకు రావడంతో వ్యవసాయ అవసరాలు కూడా తగ్గి అక్టోబరు 28 వరకు 305.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ను వినియోగించారు.సిద్ధమవుతున్న విద్యుత్ శాఖవిద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా విద్యుత్శాఖ ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు, కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, సరఫరా వ్యవస్థ నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. జిల్లాలో 27,205 ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయి. ఆగస్టు నెలలో 151 ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు జరుగగా సెప్టెంబరులో 341, అక్టోబరులో 360 ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడగా వాటిని పూర్తి చేశారు. ఆగస్టులో 49 ట్రాన్స్ఫార్మర్లు, సెప్టెంబరులో 88 ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పారు. లైన్ల నిర్వహణ, సబ్స్టేషన్ల నిర్వహణపై కూడా దృష్టిసారించి ఎల్నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రైతు గుండెల్లో తుఫాన్

జగిత్యాల, అక్టోబరు 29
వర్షాభావ పరిస్థితులు, తెగుళ్లు, కరెంట్ కష్టాలతో ఇబ్బంది పడుతున్న అన్నదాతల గుండెల్లో ఆర్నబ్ తుఫాన్ అలజడి రేపుతోంది. పంట చేతి కొచ్చే సమయంలో వాతావరణం మారడం, ఇప్పటికీ కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్ణయించిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటాలు ప్రారంభించాలని కోరుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఎండకాలాన్ని తలపించిన వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో చలి గాలులు వీస్తుండడంతో పాటు అక్కడక్కడా చిరుజల్లులు కురిశాయి. దీంతో వరి రైతు గుండెల్లో రైళ్లను పరుగెత్తిస్తోంది. తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా వాతావరణం పూర్తిగా మేఘావృతమైంది. వర్ష సూచనలు కనిపంచడంతో రైతులు రోడ్లపై, కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కుప్పలు చేసి టార్పాలిన్లు కప్పారు. జిల్లాలో 38,910 ఎకరాలల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఎకరానికి 35 క్వింటాళ్ల దిగుబడి చొప్పున జిల్లాలో ప్రస్తుత సీజన్లో 13.65 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్న అంచనా ఉంది. మొక్కజొన్న కోతలు సైతం దాదాపుగా పూర్తయ్యాయి. రైతులు కల్లాలు, రోడ్లపై మొక్కజొన్న ఆరబెట్టుకుంటున్నారు. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో దళారులకు విక్రయిస్తున్నారు.జిల్లాలో వానాకాలం సీజన్లో 3,02,860 ఎకరాల్లో వరి సాగయ్యింది. ఇందులో దొడ్డు రకాలు 65,300 ఎకరాలు, సన్న రకం 2,37,560 ఎకరాల్లో సాగు చేశారు. ఇందుకు గానూ 6,72,264 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేయగా...ఇందులో సన్నరకం దిగుబడి 4,91,298 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం దిగుబడి 1,80,966 మెట్రిక్ టన్నులు వస్తుందని అంచనా ఉంది. అయితే ఎల్నినో ప్రభావంతో అవసరమైన సమయంలో వర్షాలు కురవకపోవ డంతో భూగర్భ జలమట్టం పడిపోయి చాలాచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. నీరు ఎక్కువ అవసరం ఉన్న వరి పంటకు నీరు సరిగా పారించలేక రైతులు ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా వరి పంట పొట్టదశలో ఉన్నప్పుడు సరిపడా నీరు లేకచాలా చోట్ల పంట దెబ్బతింది. కొందరు రైతులు నీరు పారించలేక పశు వులకు వదిలేశారు. కొందరు పంటను కాపాడుకునేందుకు అప్పులు చేసి బోర్లు తవ్వించారు. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించారు. ఇదే సమయంలో కరెంటు కోతలు ఇబ్బంది పెట్టాయి. దానికితోడు తెగుళ్లు కూడా వరి పంటను దెబ్బతీశాయి. ఇప్పటికే వరి కోసిన రైతులు దిగుబడి తగ్గిందని చెబుతున్నారు. కోతకి వచ్చిన పంటల పరిస్థితి రోజుకోరకంగా ఉంటోంది.
మొన్నటి దాకా తెగుళ్లు, నీరందక దెబ్బతినడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆందోళన చెందిన రైతులు..ఇప్పుడు వాతావరణ మార్పులతో ఇబ్బంది పడుతున్నారు.